పేజీలు :12
వేల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 138 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 19-8-2026 పేజీలు 12 వేల 5/-

# నిషేధిత భూముల జాబితా రద్దు చేయాలి



- 22ఏ జాబితాపై హరీశ్‌రావు ఆగ్రహం
- ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శ
- రెవెన్యూ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్

**మల్కాజ్‌గిరి, ఆగస్టు 18 మీడియా టుడే**

మల్కాజ్‌గిరిలో 22ఏ నిషేధిత భూముల జాబితాను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం కొత్త సమస్యలను సృష్టిస్తోందని విమర్శించారు. రాత్రికి రాత్రే కాలనీలను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల వేలాది కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. 2008లో అప్పటి ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని రద్దు చేసిన తర్వాత ఆ భూములు పట్టా భూములుగా మారాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. రెండు దశాబ్దాలుగా ఎలాంటి వివాదాలు లేని భూములను ఇప్పుడు నిషేధిత జాబితాలో చేర్చడం వెనుక ఉద్దేశం ఏమిటో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో వేలాది భూములు, అలాగే హెచ్‌ఎండీఏ, హుడా పరిధిలోని స్థలాలు కూడా ఈ జాబితాలోకి చేరాయని ఆరోపించారు. ప్రజల ఆస్తి హక్కులను ప్రభుత్వం దెబ్బతీస్తోందని అన్నారు. నిషేధిత జాబితాలో భూములు ఉన్న విషయం ప్రజలకు ఆస్తి విక్రయానికి వెళ్లినప్పుడు మాత్రమే తెలుస్తోందని హరీశ్‌రావు చెప్పారు. తిలక్‌నగర్‌కు చెందిన ఒక వ్యక్తి తన ఇంటిని విక్రయించేందుకు వెళ్లినప్పుడు నిషేధిత జాబితాలో ఉందని తెలిసి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటనను ఉదాహరణగా ప్రస్తావించారు. ఇలాంటి సమస్యలు ఒకరికి కాదు, లక్షలాది మంది స్థల యజమానులకు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రజల భవిష్యత్తును అనిశ్చితి లోకి నెట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. నిషేధిత జాబితా నుంచి భూములను తొలగించేందుకు భూయజమానుల నుంచి భూమి లేదా అభివృద్ధి హక్కులు కోరుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో తప్పు జరిగినట్లయితే దానికి రాజకీయ బాధ్యత వహించాల్సింది ప్రభుత్వమేనని, అధికారులపై నెపం మోపడం సరికాదన్నారు. జాబితాలో భూములను చేర్చిన వారు ఎవరో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. నిషేధిత భూముల వివాదంపై నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పదవికి రాజీనామా చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అలాగే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రజలకు సమయానికి అందాల్సిన సాయం ఆలస్యంగా అందుతోందని, దీనివల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలకు అధికారులను బాధ్యులుగా చూపడం సరైన విధానం కాదన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవడం, కార్యాలయాల చుట్టూ తిప్పడం కాకుండా ప్రభుత్వం స్వయంగా తప్పులను సరిదిద్దాలని హరీశ్‌రావు సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిషేధిత జాబితా నుంచి అర్హమైన భూములను తొలగించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, తెలం గాణ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## కేసీఆర్ చేసిన అప్పు తెలంగాణకు ముప్పుగా మారింది

### సీఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్టు18: మీడియా టుడే**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన రూ. 8 లక్షల కోట్ల అప్పు తెలంగాణ పాలిట ముప్పుగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వడ్డీలు కట్టగా మిగిలిన నగదుతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 2029లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. డీలిమిటేషన్ జరిగితే 117 సీట్లతో అధికారంలోకి వస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్ సీఎం అయితే.. ఆయన కుమారుడు వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యారని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్ అయ్యారని.. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని సోదాహరణంగా ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఉద్యమకారులకు కీలక పదవులు ఇచ్చామని వివరించారు. శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనవరాలికి పదవులిచ్చామని పేర్కొన్నారు. అయితే కేసీఆర్ మాత్రం ఎర్రబెల్లి, వినోద్‌రావుకు పదవులిచ్చారని వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. వారి కుటుంబ సభ్యులకు ఫామ్‌హౌజ్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయని వివరించారు. దిశ బాగుంటుందని కేసీఆర్ కొత్త సచివాలయం కట్టుకున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ దిశ, దశ బాగా లేదు.. అందుకే తాను, భట్టి విక్రమార్క సచివాలయంలో ఉన్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బీసీల లెక్కలు తేల్చిన తొలి ప్రభుత్వం తమదేనని ఆయన పేర్కొన్నారు.

**పాపన్న పోరాటం అద్భుతం: సీఎం రేవంత్**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం అద్భుతమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న విగ్రహానికి ఉండాలని స్పష్టం చేశారు. చరిత్రను చెప్పుకోవడంలో మనం వెనుకబడ్డామని ఆయన పేర్కొన్నారు.

## పిల్లలకు అబద్ధాలు చెప్పొద్దు,

### వాళ్లు అంతా చూశారు: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 18 మీడియా టుడే**



జంతర్‌మంతర్ నిరసనల సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరును కేంద్రం మంత్రి కిరణ్ రిజిజు ప్రశంసించడాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తప్పుబట్టారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారితో పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. పిల్లలకు కేంద్ర ప్రభుత్వం అబద్ధాలు చెప్పకూడదని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఢిల్లీ పోలీసులను ప్రశంసించాలని మోదీ ప్రభుత్వంలోని మంత్రులు అంటున్నారు. పార్లమెంటుకు అర కిలోమీటరు దూరంలో విద్యార్థులపై పెల్లెట్ గన్స్‌ను ప్రయోగించారు. మేకులు గుచ్చిన లాఠీలను వినియోగించారు. ఒక పిల్లాడి కన్ను పోయింది. మరో యువతి చెవి తెగి పడింది. ఇలాంటి కర్కశత్వాన్ని ప్రశంసించాలా? గాయపడ్డ పిల్లల్ని నేను వ్యక్తిగతంగా కలిశాను. నిరసనల నాటి వేల కొద్దీ వీడియోలను దేశం చూసింది' అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అసత్యాలు, హింసపై ఆధారపడుతోందని ఆరోపించారు. మొదట హింసను ప్రయోగించి ఆపై అలాంటిదేమీ లేదని చెప్పుకుంటోందని ఆరోపించారు.

## హోర్ముజ్ మాదే..

### కొత్త మ్యాప్ షేర్ చేసిన ట్రంప్

**న్యూఢిల్లీ, ఆగస్టు 18 మీడియా టుడే**

అమెరికా, ఇరాన్‌ల మధ్య వివాదం అంతకంతకూ ముదురుతోంది. హోర్ముజ్ మూసివేత కొనసాగుతుందని ఇప్పటికే ఇరాన్ ప్రకటించిన నేపథ్యంలో యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలనానికి తెరతీశారు. హోర్ముజ్ యూఎస్‌కు చెందిన ప్రాంతమని చెప్పే మ్యాప్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. హోర్ముజ్‌ను యూఎస్‌కు చెందిన ప్రాంతంగా ప్రకటిస్తామని గత కొద్ది రోజులుగా చెబుతూ వస్తున్న ట్రంప్ చివరకు కొత్త మ్యాపుతో వివాదాన్ని మరో మలుపు తిప్పారు. హోర్ముజ్ పూర్తిగా తమ అధీనంలో ఉందని చాలా కాలంగా ట్రంప్ చెబుతున్నారు. ఈ విషయమై సోమవారం విలేకరులతో మాట్లాడుతూ హోర్ముజ్‌ను యూఎస్‌కు చెందిన ప్రాంతంగా ప్రకటించాలన్న ఆలోచన మంచిదేనని అన్నారు. 'అది గొప్ప ఐడియానే. ఇప్పటికే హోర్ముజ్ చుట్టూ నిర్బంధాన్ని అమలు చేస్తున్నాము. పూర్తిగా అది మా అధీనంలో ఉంది. కాబట్టి యూఎస్‌కు చెందిన ప్రాంతంగా కూడా ప్రకటించవచ్చు' అని ట్రంప్ అన్నారు. అంతకుముందు మరో సందర్భంలో ట్రంప్ మాట్లాడుతూ తాను త్వరలో హోర్ముజ్‌ను యూఎస్‌కు చెందిన ప్రాంతంగా ప్రకటిస్తానని చెప్పారు. ఈ నేపథ్యంలో తాజాగా ట్రంప్ షేర్ చేసిన మ్యాప్ కలకలం రేపుతోంది. అమెరికాతో చర్చల్లో



పాల్గొంటున్న టాప్ ఇరాన్ నేత మొహమ్మద్ ఘాలిబాఫ్ మాత్రం హోర్ముజ్‌ను మూసే ఉంచామని స్పష్టం చేశారు. అమెరికా తన హామీలకు కట్టుబడి ఉండే వరకూ పరిస్థితి ఇలాగే ఉంటుందని స్పష్టం చేశారు. 'గతంలో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం అమెరికా తన హామీలకు కట్టుబడే వరకూ హోర్ముజ్‌ను తెరిచే ప్రసక్తే లేదు' అని ఇరాన్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. యూఎస్ తన నిర్బంధాన్ని ఎత్తివేయాలని, చమురు వాణిజ్యంపై ఆంక్షలు తొలగించి విదేశాల్లోని ఇరాన్ ఆస్తులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే, మంగళవారం హోర్ముజ్‌లోని ఓ సరకు రవాణా నౌకపై దాడి జరిగినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

## 24 గంటల్లో 34 రిజిస్ట్రేషన్లు పూర్తి

**15 రోజుల ప్రత్యేక పరిశీలనకు కమిటీ**

**పేదల ఆస్తులకు పూర్తి రక్షణ హామీ**

**ప్రతిపక్షాల విమర్శలకు మంత్రి సమాధానం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 18 మీడియా టుడే**

22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తప్పును గుర్తించి సరిదిద్దే చర్యలు ప్రారంభించిందని రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సమస్య పరిష్కార ప్రక్రియ ఇప్పటికే వేగంగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో 4 కలిపి గత 24 గంటల్లో మొత్తం 34 రిజిస్ట్రేషన్లు విజయవంతంగా పూర్తయ్యాయని మంత్రి వెల్లడించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 22ఏ నిషేధిత భూముల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో కొన్ని సాంకేతిక పొరపాట్లు చోటుచేసుకున్నాయని, వాటిని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సరిదిద్దుతోందన్నారు. గత ప్రభుత్వాల కాలంలో వివిధ జీవోలు, మెమోల ద్వారా క్రమబద్ధీకరించబడిన ప్రైవేట్ భూములు, హైకోర్టు తీర్పులు పొందిన స్థలాలు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులు ఉన్న భూములు కూడా పొరపాటున 22ఏ జాబితాలో చేరాయని చెప్పారు. ఈ సమస్యను గుర్తించిన వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పునరుద్ధరించి బాధితులకు ఉపశమనం కల్పించామని తెలిపారు. సమస్యల త్వరిత పరిష్కారం కోసం రెవెన్యూ ప్రధాన కార్యదర్శి, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీతో పాటు ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు



చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాబోయే 15 రోజుల పాటు రోజువారీగా దరఖాస్తులను పరిశీలించి, నిజమైన ప్రైవేట్ ఆస్తులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పేదవారి హక్కులు, ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు. పేదవాడి న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళం కూడా అన్యాయం జరగనివ్వబోమన్నారు. సమస్యను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని ప్రతిపక్షాలకు సూచిస్తూ, ప్రభుత్వం తన తప్పును అంగీకరించి దిద్దుకుంటోందని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఫలించవని వ్యాఖ్యానించారు.

## అభివృద్ధి భారత్‌కు వ్యవసాయమే పునాది

**ఐసీఏఆర్ 97వ వార్షిక సర్వసభ్య సమావేశం**

**రైతు అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు**

**ఉత్పత్తి పెంపు దాటి ప్రపంచ మార్కెట్లపై దృష్టి**

**వ్యవసాయ రంగానికి కొత్త కార్యాచరణ దిశ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 18 మీడియా టుడే**

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) సొసైటీ 97వ వార్షిక సర్వసభ్య సమావేశం మంగళవారం న్యూఢిల్లీలోని జాతీయ వ్యవసాయ శాస్త్ర సముదాయం (ఎన్ఏఎస్సీ)లో నిర్వహించారు. దేశ వ్యవసాయ రంగ భవిష్యత్ అభివృద్ధి, పరిశోధనల దిశ, రైతు సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశానికి హాజరైన కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్యాన్ని సాధించాలంటే వ్యవసాయం అభివృద్ధి చెందడం అత్యవసరమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం బలోపేతం కాకుండా దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. భారత్ కేవలం వ్యవసాయ ఉత్పత్తి పెంపుకే పరిమితం కాకుండా ప్రపంచ మార్కెట్లలో ప్రత్యేక గుర్తింపు సాధించే దిశగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు. "పొలం నుంచి ప్రపంచ మార్కెట్ వరకు" అనే లక్ష్యంతో వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత, విలువ ఆధారిత ఉత్పత్తులు, ఎగుమతుల పెంపుపై దృష్టి సారించాలని అన్నారు. రైతుల అవసరాలు, మార్కెట్ డిమాండ్, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా పరిశోధన వ్యవస్థ ఉండాలని మంత్రి పేర్కొన్నారు. పరిశోధనల ఫలితాలు నేరుగా రైతులకు చేరి, వారి ఆదాయం పెరగడానికి, ఉత్పాదకత మెరుగుపడ డానికి ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. రైతులకు స్పష్టమైన ప్రయోజనం చేకూర్చే పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత, వాతావరణ




మార్పులకు అనుగుణమైన పంట విధానాలు, నీటి వినియోగ సామర్థ్య పెంపు, నాణ్యమైన విత్తనాల అభివృద్ధి వంటి అంశాలపై పరిశోధనలు మరింత విస్తరించాలని సమావేశంలో అభిప్రాయపడినట్లు సమాచారం. వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చేందుకు శాస్త్రవేత్తలు, పరిశోధనా సంస్థలు, రైతులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. దేశ వ్యవసాయ రంగాన్ని ప్రపంచ స్థాయిలో పోటీతత్వం కలిగిన రంగంగా తీర్చిదిద్దేందుకు ఐసీఏఆర్ కీలక పాత్ర పోషించాలని కేంద్ర మంత్రి సూచించారు. రైతుల ఆదాయ వృద్ధి, ఆహార భద్రత, ఎగుమతుల పెంపు, సుస్థిర వ్యవసాయాభివృద్ధి లక్ష్యాల సాధనకు పరిశోధన ఆధారిత విధానాలను మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

మీడియా టుడే

బుధవారం, ఆగస్టు 19, 2026

# వ్యాయామ ఉపాధ్యాయుడికి వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డు

## వ్యాయామ పిడి,ప్రముఖ రంగస్థలనటులు నరాల సాంబశివరెడ్డి



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
వృత్తిని ప్రవృత్తిని సమపాళ్లలో సమన్వయం చేసుకుంటూ తన నైపుణ్యాన్ని కళా వైభవాన్ని ప్రదర్శించి గౌరవ అవార్డుకి ఎంపికైనందుకు నరాల సాంబశివరెడ్డికి గ్రామ ప్రజలు మండల స్థాయి ప్రజానీకం అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం బనిగండ్ల పాడుగ్రామానికి చెందిన వ్యాయామదర్శికులు రంగస్థలనటులు నరాల సాంబశివరెడ్డికి వందే భారత్ జాతీయ సమైక్యత అవార్డుకు ఎంపికైనందుకు మండల కళాకారులు వర్షం వ్యక్తం చేశారు. ఈనెల 15వ తేదీన 80వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి తెలంగాణ భాషా సాంస్కృత శాఖ సౌజన్యంతో అవార్డుల ప్రధానం జరిగింది. ఈ మేరకు ప్రతిభను ఆధారంగా చేసుకొని క్రీడారంతో పాటు కళా రంగంలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ అవార్డు ప్రధానం చేయుటకు ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ ,వంశీ ఇంటర్నేషనల్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ వంశీ రామరాజు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కా వెంకటరమణ, సినీ నటులు ఏసిపి పింగళి నరేష్ రెడ్డి, వందే భారత్ సినీ దర్శకులు మల్లం రమేష్ చేతుల మీదుగా మంగళవారం అవార్డు ప్రధానం చేయడం జరిగింది. అవార్డు గ్రహీత ఆనందం వ్యక్తం చేస్తూ నా కళా ప్రతిభను నా వృత్తిని గుర్తించి ఈ అవార్డుకి ఎంపిక చేసిన ప్రముఖుల అందరికీ కళాభివందనాలు తెలియజేశారు

# చీర్యాలలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు!

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్టు 18**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కీసర సర్కిల్ పరిధిలోని చీర్యాలలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. చేర్యాల గౌడ సంఘం ఆధ్వర్యంలోలి జరిగిన ఈ కార్యక్రమానికి గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ కులస్తులు. భారీగా తరలివచ్చారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తి.. నేటి తరానికి ఆదర్శం అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కొనియాడారు. ఆయన ధైర్యం, తెగువ, పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.పాపన్నగౌడ్ ఆశయాలు చిరస్మరణీయం.. ఆయన పోరాట స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకం అని అన్నారు. గ్రామంలో పండుగ వాతావరణంలో జరిగిన జయంతి వేడుకలు యువతలో ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో చీర్యాల గౌడ సంఘ అధ్యక్షులు శివలింగాల వెంకటేశ్ గౌడ్, దాసాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, జాతీయ సర్దార్ సర్వాయి పాపన్న సంఘ సభ్యులు వనందాస్ లక్ష్మీనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లాల తిరుమలరెడ్డి, బోడ శ్రీనివాస్, కోల బాలరాజు




యాదవ్, రామిడి వెంకటరెడ్డి, కోల కృష్ణ యాదవ్, హనుమంత్ రెడ్డి, బర్లపాటి రమేష్, వేణు చీర్యాల గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భిన్న దృక్కోణాల ద్వారా మానసిక సవాళ్లను పరిష్కరించాలి

## గీతం సదస్సులో అభిప్రాయపడ్డ సైకాలజీ నిపుణులు



**పటాన్ చెరు ప్రతినిధి,. మీడియా టుడే, ఆగస్ట్ 18 :**
మానసిక పరిశోధన యొక్క విస్తరిస్తున్న పరిధిని, సంక్లిష్టమైన మానవ, సామాజిక సవాళ్లను అంతర్-విభాగ దృక్కోణాల ద్వారా పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందని మానసిక శాస్త్ర నిపుణులు అభిప్రాయపడ్డారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో 'అనిశ్చితి కాలంలో మనస్తత్వ శాస్త్రం: అంతర్-విషయ దృక్పథం, ఆవిష్కరణ, ప్రభావం' అనే అంశంపై రెండు రోజుల సదస్సును 17-18 తేదీలలో నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు హైబ్రిడ్ పద్ధతిలో జరిగింది. ఇందులో మనస్తత్వశాస్త్రం, దాని అనుబంధ విభాగాలకు చెందిన పరిశోధకులు, విద్యావేత్తలు, నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనిశ్చితి అనేది వ్యక్తిగత జీవితాలు, కార్యాలయాలు, విద్య, ఆరోగ్యం, సాంకేతికత, సమాజాన్ని అంతకంతకూ ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో, వేగంగా మారుతున్న ఈ వాస్తవాలను మనస్తత్వ శాస్త్రం ఎలా స్పందించగలదో పరిశీలించడానికి సైకాన్ '26 ప్రయత్నించింది. ఈ సదస్సు సమకాలీన మనస్తత్వ శాస్త్ర పరిశోధన, బోధన, ఆచరణపై విభిన్న దృక్కోణాలను ఒకచోట చేర్చి, అంతర్-విభాగ సంభాషణకు ఒక వేదికను కల్పించింది. ఈ సదస్సులో క్లినికల్ సైకాలజీ, సైకోఅనాలిసిస్, సైకోఅనలిటిక్ సైకోథెరపీ, ఆర్గనైజేషనల్ సైకాలజీ, ఎడ్యుకేషనల్ సైకాలజీ, సోషల్ సైకాలజీ, లీగల్-ఫోరెన్సిక్ సైకాలజీ, కాగ్నిటివ్-ఎక్స్ పెరిమెంటల్ సైకాలజీ, ఎన్విరాన్ మెంటల్ సైకాలజీ, హెల్త్ సైకాలజీ, టెక్నాలజీ-ఏఐ వంటి అనేక రంగాలకు సంబంధించిన పరిశోధన పత్రాలను సమర్పించారు. బెర్లిన్ లోని మాక్స్ ప్లాంక్ ఇన్ స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్ మెంటుకు చెందిన సెంటర్ ఫర్ అడాప్టివ్ బిహేవియర్ అండ్ కాగ్నిషన్ (ఏబీసీ) డైరెక్టర్ డాక్టర్ గెర్డ్ గిగెరెంజర్ కీలకోపన్యాసం చేశారు. ఆయన భాగస్వామ్యం ఈ సదస్సుకు ఒక అంతర్జాతీయ దృక్కోణాన్ని తీసుకొచ్చింది. అనిశ్చిత వాతావరణంలో మనస్తత్వ శాస్త్రం, నిర్ణయాలు తీసుకోవడం, మానవ ప్రవర్తనపై చర్చలకు నాంది పలికింది. ఈ సదస్సులో మనస్తత్వ శాస్త్రం, దాని అనుబంధ రంగాలలోని విభిన్న విభాగాలకు చెందిన ప్రముఖ వక్తలు కూడా పాల్గొన్నారు. వారిలో కోల్ కతాలోని ప్రదీప్ సెంటర్ ఫర్ ఆటిజం మేనేజ్ మెంట్ డైరెక్టర్, సైకాలజిస్ట్ డాక్టర్ మల్లికా బెనర్జీ; కలకత్త విశ్వవిద్యాలయం, సైకాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ అనిందితా చౌధురి; ముంబై విశ్వవిద్యాలయం, అనువర్తిత మనస్తత్వశాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వివేక్ బెల్హేకర్; క్లినికల్ సైకాలజిస్ట్, ఇన్నర్ హొరైజన్స్ వ్యవస్థాపకురాలు సుజాత అమేయ తదితరులు మనస్తత్వ శాస్త్రంలోని సమకాలీన ప్రశ్నలతో మమేకమయ్యేలా పండితోప న్యాసాలు, చర్చల ద్వారా ఇందులో పాల్గొన్న వారికి తోడ్పడ్డారు. సైకాన్ '26 విద్యార్థులకు, పరిశోధకులకు వారి పరిశోధనలను ప్రదర్శించడానికి, సుప్రసిద్ధ పండితులు, నిపుణులతో సంభాషించడానికి, సాంప్రదాయ విజ్ఞాన శాస్త్ర పరిధులను దాటిన దృక్కోణాలతో మమేకమవ్వడానికి అవకాశాలను కల్పించింది. విద్యా, వృత్తి, సాంకేతిక, సామాజిక సందర్భాలలో తలెత్తుతున్న సవాళ్లు, ఆవిష్కరణలో మానసిక శాస్త్ర పరిజ్ఞానాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను ఈ సదస్సు ప్రత్యేకంగా ప్రస్తావించింది. అప్లైడ్ సైకాలజీ విభాగ అధ్యాపకుల సహకారంతో డాక్టర్ రానితా బసు, డాక్టర్ శ్రీస్నిగ్ధ దిట్టకవి ఈ సదస్సును నిర్వహించారు. వారి సమిష్టి కృషి సైకాన్ '26 విజయవంతమైన నిర్వహణకు, ఈ విజ్ఞాన శాస్త్రంలో అర్థవంతమైన, విద్యాపరమైన చర్చలకు ఒక వేదికను అందించింది.

# అత్యవసర సాగు ప్రణాళికపై రైతులకు అవగాహన

**మీడియా టుడే, ఆగస్టు18/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో మంగళవారం రోజు ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు అత్యవసర సాగు ప్రణాళిక రూపొందించుకొని, తక్కువ నీటి అవసరం కలిగిన, కరువును తట్టుకునే స్వల్పకాలిక పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. అశోక్ కుమార్ సూచించారు.పల్లెర్ల గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వర్షపాతం అనిశ్చితంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అందుబాటులో ఉన్న నేలతేమను సద్వినియోగం చేసుకొని కంది, అలసంద, పెసర, ఉలవలు వంటి ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఆయా పంటల్లో కరువును తట్టుకోగల స్వల్పకాలిక రకాలను ఎంపిక చేసుకోవడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని తెలిపారు. అలాగే, అందుబాటులో ఉన్న నేలతేమను సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా పంటను బట్టి సిఫార్సు చేసిన తక్కువ విత్తన దూరం/సరైన మొక్కల సాంద్రతతో విత్తుకోవడం ద్వారా వర్షాధార పంటల్లో మెరుగైన దిగుబడి సాధించే అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. విత్తన ఎంపిక, విత్తే సమయం, నేలతేమకు అనుగుణంగా పంట ఎంపిక వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.అలాగే ఈ కార్యక్రమంలో డీలర్ షాపుల ద్వారా ఎరువుల బుకింగ్ కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్-ఫెర్టిలైజర్) యాప్పై రైతులకు ప్రాథమిక అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని 315 మంది రైతుల జాబితాను గ్రామపంచాయతీ వద్ద ప్రదర్శించినట్లు



తెలిపారు. సంబంధిత రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీలు మంజుల, నవనితతో పాటు రైతులు ఎ. కృష్ణ, వి. అంజయ్య, ఎ. నాగేశ్వర్ రెడ్డి, జక్కుల సంధ్య, డి. మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పెండింగ్ పనులపై రివ్యూ మీటింగ్ పాల్గొన్న ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ నాయకులు



**మీడియా టుడే, ఆగస్టు18/ఆలేరు ఆర్సీ:**
మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం వద్ద పెండింగ్లో ఉన్న మిషన్ భగీరథ పనులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరియు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ నాయకులు రివ్యూ చేసి పరిశీలించడం జరిగింది. సుమారు 210 కోట్లతో పెండింగ్లో ఉన్న పనులను మంజూరు చేయించడం జరిగిందని దసరా లోపు ఆలేరు మరియు భువనగిరి నియోజకవర్గలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందించడానికి కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఐలయ్య తెలిపారు .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, రాయపల్లి సర్పంచ్ ఇందిరాల అంజయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ



**మీడియా టుడే, ఆగస్టు18/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డీఐఈఓ బి. సురేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు, నోట్‌బుక్స్‌ను సద్వినియోగం చేసుకుని వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. సెల్‌ఫోన్, సోషల్ మీడియాతో సమయం వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని కోరారు. ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ కళాశాలకు హాజరై పాఠాలను శ్రద్ధగా విని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ బి. శివకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 210 కోట్లతో తాగునీరు అందించే మిషన్ భగీరథ పనులను సందర్శించిన ఆలేరు భువనగిరి ఎమ్మెల్యేలు



**మీడియా టుడే, ఆగస్టు18/ఆలేరు ఆర్సీ:**
మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేట్ మండలం ఘంపూర్ గుట్ట వెంకటశ్వర స్వామి ఆలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 210కోట్లతో తాగునీరు అందించే మిషన్ భగీరథ పనులను సందర్శించారు.వీరివెంటా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉగ్గె సత్తెమ్మ మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళులు



**మీడియా టుడే, ఆగస్టు18/ఆలేరు ఆర్సీ:**
యదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఉగ్గె నరేష్ నానమ్మ ఉగ్గె మల్లయ్య తల్లి సత్తెమ్మ మృతిచెందడం జరిగింది జరిగింది. వారి మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహ చారి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్, మత్స్య పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షులు ఎద్దు వెంకన్న, కిసాన్ సెల్ అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు కూరెళ్ల అనిల్, రాగటి మత్స్యగిరి,బిఎల్ఎ ఎండీ మజీద్, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ డైరెక్టర్ తవిటి వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నోముల యాదగిరి, ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడపూరి స్వామి, తవిటి మల్లయ్య, దిగోజు నరసింహ చారి, ఎండీ జహంగీర్, పంగ కుమార్, దిగోజు రమేష్ చారి, మామిడి అనిల్, శిగ శ్రీను,కొంగరి విద్యాసాగర్, సూరారం శ్రీకాంత్, బద్దుల లక్ష్మణ్, నెమలి నవీన్, ఎనుగు అరుణ్ కుమార్ రెడ్డి, గట్టు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

### నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 18**
సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహించగా ,ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, గౌడ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్

**మీడియా టుడే, ఆగస్టు18/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో తెలంగాణ వీరుడు, బహుజన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్నమోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భైరి విశ్వనాథం గౌడ్, ఆలేరు మండల అధ్యక్షులు పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్, సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భైరి విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఆయన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు. తెలంగాణ శివాజీగా పేరుగాంచిన సర్వాయి పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న చరిత్రను యువతకు తెలియజేసి, ఆయన చూపిన పోరాట స్ఫూర్తిని సమాజంలో కొనసాగించాలని అన్నారు. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ఆయనే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మాసాపేట రాజు గౌడ్, పాప రాజు గౌడ్, సోమలింగం గౌడ్, మిట్టపల్లి పాండు గౌడ్ , రమేష్ గౌడ్, బాగయ్య గౌడ్, రాజయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్, గ్రామస్థులు, నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో యు-విన్ పోర్టల్‌పై ఆరోగ్య సిబ్బందికి అవగాహనపై శిక్షణ.




**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 18):**
గర్భిణులు, చిన్నారులకు అందించే వ్యాక్సినేషన్ సేవలను డిజిటల్ రూపంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు (యు-విన్) పోర్టల్‌పై ఆరోగ్య శాఖ సిబ్బందికి మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో ప్రత్యేక అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అచ్చంపేట డివిజన్ పరిధిలోని ఏఎన్ఎంలు (ఏఎన్ఎం) డేటా ఎంట్రీ ఆపరేటర్లు (డీఈవో) తమకు కేటాయించిన డిజిటల్ ట్యాబ్‌లతో ఈ శిక్షణలో పాల్గొన్నారు. లబ్ధిదారుల నూతన నమోదు, టీకా డోసుల వివరాల అప్‌డేషన్, ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ప్రాసెస్ మరియు పోర్టల్‌లోని సాంకేతిక అంశాలపై సిబ్బందికి ప్రత్యక్షంగా (ప్రాక్టికల్‌గా) అవగాహన కల్పించారు. 100 శాతం లక్ష్యంతో పనిచేయాలని (డి ఐ ఓ) డాక్టర్ సురేష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సురేష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ ఇండియాలో భాగంగా వ్యాక్సినేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా మార్చేందుకు (యు విన్) పోర్టల్ ఎంతో కీలకమైందన్నారు. "జిల్లా వ్యాప్తంగా ప్రతీ చిన్నారికి, గర్భిణికి అందించే టీకా వివరాలు ఒక్కటి కూడా మిస్ కాకుండా 100 శాతం పక్కాగా పోర్టల్‌లో నమోదు చేయాలని. క్షేత్రస్థాయిలో సేవలు అందించిన వెంటనే వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వల్ల లబ్ధిదారులకు టీకా సర్టిఫికెట్లతో పాటు తదుపరి డోసుల అలర్టు సకాలంలో అందుతాయని. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సిబ్బంది పూర్తి నిర్దుష్టతతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్నపాటి సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు ఇలాంటి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఏపీవో రాజేశ్వర్, వీసీ సీఎం దివ్య, ఎం పి హెచ్ ఈ ఓ బీకూలాల్, హనుమంతు, పర్యవేక్షకులు (సూపర్‌వైజర్లు) మరియు డివిజన్ వ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎంలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## అటవీ క్షేత్ర శాఖ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 18):**




నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలోని క్షేత్ర అటవీ శాఖ కార్యాలయంలో మంగళవారం మహబూబ్నగర్ ఏసిబి డిఎస్పి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అడవి నుంచి అక్రమంగా కలప తరలిస్తున్నారు. అన్న సమాచారం మేరకు సెక్షన్ ఆఫీసర్ రాంబాబు బీట్ ఆఫీసర్ మురళీకృష్ణ కడప తరలిస్తున్న వారి నుంచి డబ్బులు డిమాండ్ చేసి తీసుకుంటూ అడ్డంగా దొరికినట్లు ఏసీబీ డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా లంచం తీసుకుంటున్న రాంబాబు (ఎఫ్ ఎస్ ఓ) మురళీకృష్ణ (ఎఫ్బి ఓ )లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రోషన్‌దవ్లాలో ఘనంగా యూనివర్సల్ బాప్టిస్ట్ చర్చి 32వ వార్షికోత్సవం

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 18 న్యూస్ :**



రోషన్‌దవ్లాలోని యూనివర్సల్ బాప్టిస్ట్ చర్చి 32వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఏసు ప్రభువు దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. చర్చి పాస్టర్ రాంబాబు గారి నేతృత్వంలో అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు, చర్చి సభ్యులకు తమ వంతుగా ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైనా అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ చైర్‌పర్సన్ సీహెచ్ అరుణ జ్యోతితో పాటు యూనివర్సల్ బాప్టిస్ట్ చర్చి అసోసియేషన్ కమిటీ సభ్యులు, సంఘస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలమూరు యూనివర్సిటీ ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేయాలి

### -విద్యార్థులు కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.




**మహబూబ్‌నగర్. ఆగస్టు18(.మీడియా టుడే):-**
పాలమూరు యూనివర్సిటీ ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేసేలా విద్యార్థులు ప్రతిభ కనబరచాలని ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. సూచించారు. పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ రెండో బ్యాచ్ విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలమూరు యూనివర్సిటీ స్థాపన వెనుక ఎంతోమంది కృషి, శ్రమ దాగి ఉందని, వారి కృషికి విద్యార్థులు కృతజ్ఞతగా ఉన్నత స్థాయికి ఎదిగి యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభ ఆధారంగా పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే అవకాశం పొందుతున్నారని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, మెరుగైన సౌకర్యాలను యూనివర్సిటీలో అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల గత ఏడాది ప్రారంభమైనప్పటికీ, విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. సుమారు రూ.30 కోట్లతో నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. అత్యుత్తమ మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు ఏ లక్ష్యంతో యూనివర్సిటీలో చేరారో ఆ లక్ష్యాన్ని సాధించేందుకు కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. మార్కులు మాత్రమే ప్రతిభకు కొలమానం కాదని, ప్రపంచస్థాయిలో విజయాలు సాధించిన బిల్ గేట్స్ వంటి వారిని ఆదర్శంగా తీసుకొని సృజనాత్మక ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం కాకుండా, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నూతన ఆలోచనలు, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలని సూచించారు. పాలమూరు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి మంచి వేదికగా నిలుస్తుందని ఆయన అన్నారు. విద్యార్థుల విజయానికి కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు, అధ్యాపకులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి పాలమూరు యూనివర్సిటీకి, మహబూబ్‌నగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదు

**పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి**

**సెప్టెంబర్‌లో పోచారం, లకడారం సబ్‌స్టేషన్ల ప్రారంభం**

**రూ.75 కోట్ల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష**

**పారిశుధ్యం, మంచినీరు, విద్యుత్, వీధిదీపాలకు అత్యంత ప్రాధాన్యత**

**క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించాలి**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 18 :**
అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావు లేదని.. నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించబోమని.. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిర్ణీత సమయంలో పూర్తి చేయవలసిన గురుతర బాధ్యత తమపై ఉందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు, కాంట్రాక్టర్లు పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, విద్యుత్, విద్య, నీటిపారుదల, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల అధికారులతో విస్తృతంగా సమీక్షించారు. ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీల పరిధిలో సుమారు రూ.75 కోట్లతో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రతి పనికి నిర్దేశిత గడువు నిర్ణయించుకొని, ఆ గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై కొరడాటెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్లపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజల కోసం మంజూరైన నిధులు కార్యాలయాల ఫైళ్లలో ఉండటానికి కాదు.. ప్రజలకు ఉపయోగపడే పనులుగా మారాలి" అని అన్నారు. పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు వారిని బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే వారి స్థానంలో కొత్త కాంట్రాక్టర్లను ఎంపిక చేసి పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. క్షేత్రస్థాయిలోనే అసలైన సమస్యలు తెలుస్తాయిఅధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలను స్వయంగా గుర్తించినప్పుడే వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించగలమని అన్నారు.

**పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి**
అమీన్ పూర్ , పటాన్ చెరు సర్కిళ్ల పరిధిలో పారిశుధ్య పరిస్థితులపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చెత్త సేకరణ, తరలింపులో సంబంధిత రాంకీ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. వర్షాకాలంలో చెత్త పేరుకుపోవడం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చెత్త సేకరణలో ఒక్క కాలనీ కూడా నిర్లక్ష్యానికి గురికాకూడదని, రాంకీ సంస్థ పనితీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది, డిప్యూటీ కమిషనర్లు ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి కాలనీలో పచ్చదనం, పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని స్పష్టం చేశారు.

**ప్రతి వీధిలో వెలగాల్సిందే వీధిదీపం**
నూతన కాలనీలు, బస్తీల్లో వీధిదీపాల సమస్యపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వీధిలో వీధిదీపాలు వెలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేయడంతో పాటు పనిచేయని లైట్లను వెంటనే మరమ్మతు చేయాలని సూచించారు.

**కొత్త కాలనీలకు మౌలిక వసతులు**
ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీల్లో వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మంచినీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ, యూజీడీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో చెరువుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని కమిషనర్ వెంకట కిషన్‌ను ఆదేశించారు. జాతీయ రహదారుల సంస్థ అధికారులు మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంపూర్ణ సహకారంపటాన్ చెరు మండలంలోని మూడు గ్రామాలు, గుమ్మడిదల మండలంలోని ఎనిమిది గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్లు, యూజీడీ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత క్రమం రూపొందించాలని, నిధుల కొరత ఏర్పడితే సీఎస్ఆర్ ద్వారా అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సెప్టెంబర్‌లో సబ్‌స్టేషన్ల ప్రారంభంపటాన్ చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం, లకడారం ప్రాంతాల్లో నిర్మించిన నూతన సబ్‌స్టేషన్లను సెప్టెంబర్‌లో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో లో-వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావును ఆదేశించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, అదనపు సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలకు నిధులుపటాన్ చెరు , అమీన్ పూర్ సర్కిళ్ల పరిధిలో క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు ఆధునిక వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. పింఛన్లపై ప్రజలకు అవగాహన కల్పించాలిచేయూత పింఛన్లకు సంబంధించిన అంశాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్.. మంచినీరు.. పరిశుభ్రత.. ప్రజలకు అత్యవసరమైన ఈ మూడు అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించినప్పుడే నిజమైన ప్రజాపాలన అందించినట్లు అవుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

## మోటకొండూర్‌లో ఏఐవైఎఫ్ మూడవ మహాసభ గోడ పోస్టర్లు విడుదల




**మీడియా టుడే, ఆగస్టు18/ఆలేరు ఆర్సీ:**
అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభ సెప్టెంబర్ 8 9 10 తేదీల్లో యాదగిరిగుట్టలో జరిగే మహాసభ గోడ పోస్టర్లను మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల సునీల్ కుమార్ పాల్గొని వాళ్లు పోస్టర్లు విడుదల చేయడం మరియు వారు సంయుక్తంగా మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తు తీర్చి దిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనది యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తి లౌకిక ప్రజాసామిక ఆలోచనలను నైతిక విలువలను మానతత్వాన్ని పాదు కోల్పడడానికి అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ నిరంతరం కృషి చేస్తుంది. దేశం కోసం ప్రాణాలు అర్పన చేసిన భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ సుభాష్ చంద్రబోస్ లాంటి అమరవీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని స్వతంత్ర ఉద్యమంలో యువకులను సమీకరించి విరోచితమైన పోరాటాలు చేసింది దేశాన్ని పట్టిపీడిస్తున్న తెల్లదొరలను తరిమింది దేశ స్వతంత్ర్యం అనంతరం నల్లదొరల దోపిడిని అడ్డుకునేందుకు 1959 మే 23వ తేదీన ఏఐవైఎఫ్ ఆవిర్భవించింది పొత్తిల్లలోనే ఎన్నో ఉద్యమాలు అటుపోటులు ఎదుర్కొని యువజన హక్కుల సాధనకు సామాజిక అభివృద్ధికి పాటుపడుతూ యువజన ఉద్యమాన్ని వేదికగా ముందుకు సాగిపోతుంది ఏఐవైఎఫ్ పని హక్కులను ప్రాథమిక హక్కులను గుర్తించాలని సమగ్రమ యువజన విధానం కోసం నిత్య వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని అవినీతికి వ్యతిరేకంగా ఉద్యోగం ఉపాధి అవకాశాల కోసం ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్షన్(దీచీజు+ూా) రూపొందించి అమలు చేయాలని పూరించడానికి సెప్టెంబర్ 8 9 10 తేదీల్లో 2026 యాదగిరిగుట్ట యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే మూడవ రాష్ట్ర మహాసభలను వేదిక కాబోతుంది ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏ ఐ వై ఎఫ్ మోటకొండూర్ మండల గౌరవ అధ్యక్షులు ఆలేటి బాలరాజు సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు బీరకాయల మల్లేష్ ఎ ఐ వై ఎఫ్ మండల ఉపాధ్యక్షులు వస్పరి శ్రీకాంత్ నాయకులు బోల్లగాని అశోక్, రేగు పాండు, ఎండి ఆజ్మమస్తాన్, విలికపల్లి ప్రవీణ్, ఎతరి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ.



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 18):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలోని విశ్వ ప్రగామి ట్రస్టు ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం టి పి సి సి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కంప్యూటర్ ఉచిత శిక్షణ కేంద్రం నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉచిత కంప్యూటర్ శిక్షణను అందించడం ముందుగా వారిని అభినందించడం జరుగుతుందని,ఈ నల్లమల్ల ప్రాంతంలో వెనుకబడిన యువత ఈ కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని,తెలంగాణలోని నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ వివిధ మార్గాల ద్వారా ఉపాధి కల్పించడమే ఈ ప్రభుత్వ దేయం అని అన్నారు.ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాల బేసిక్ కంప్యూటర్స్ టాలీ విత్ జిఎస్టి, డిజిటల్ డిజిటల్ మార్కెటింగ్, ఆఫీసు ఆటోమేషన్, వంటి కార్యక్రమాలు నేర్పించడం జరుగుతుందని,ప్రభుత్వ ప్రైవేటు, కార్యాలలో ఉద్యోగులు మరియు చిన్న, అకౌంట్స్ మధ్యతరగతి వ్యాపార సమస్యలు టాలీ ఆపరేటర్లుగా పనిచేయడానికి వీలుంటుందని,కస్టమర్ కాల్ సెంటర్లలో ఈ ఉచిత కంప్యూటర్ నేర్చుకొని పని చేయడానికి యువతకు ఉపాధి పొందడానికి వీలుంటుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,ఉచిత కంప్యూటర్ శిక్షణ సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

# వరి నుంచి ఆయిల్ పామ్ సాగులోకి

**ఇల్లంతకుంట మండలం దాచారంలో 19 ఎకరాల్లో వేసిన ఇద్దరు రైతులు**

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఈ సీజన్లో జిల్లావ్యాప్తంగా మొత్తం 386 ఎకరాల్లో వరి నుంచి ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు**

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు18 :**
సంప్రదాయ వరిసాగు నుంచి దీర్ఘకాలిక ఆదాయం సమకూరే ఆయిల్ పామ్ సాగులోకి పలువురు రైతులు మారారు. ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామానికి చెందిన సురభి రవీందర్ రావు 10 ఎకరాలు, సురభి సంతోష్ రావు 9 ఎకరాల్లో వరి సాగు చేసేవారు. ఆయిల్ పామ్ సాగుతో లాభాలు తెలుసుకొని సంప్రదాయ వరిసాగుకు స్వస్తి పలికారు. దీర్ఘకాలిక ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. సురభి రవీందర్ రావు, సురభి సంతోష్ రావు ఆయిల్ పామ్ మొక్కలు నాటారు.

**క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రణాళిక ప్రకారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో, క్షేత్రస్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు తో లాభాలను వివరిస్తూ జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు, యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ.. కరపత్రాలు రైతులకు పంచి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఉద్యానవన, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో నిర్వహించారు. దీంతో ఈ ఖరీఫ్ సీజన్ లో జిల్లావ్యాప్తంగా 386 ఎకరాల్లో రైతులు వరి సాగు నుంచి ఆయిల్ పామ్ సాగులోకి మారారు.

**రైతులు ముందుకు రావాలి**

ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామానికి చెందిన సురభి రవీందర్ రావు 10 ఎకరాలు, సురభి సంతోష్ రావు 9 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. సాగు చేస్తున్న రైతులను అభినందించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. మూడు ఏండ్ల పాటు అంతర పంటలు వేసుకోవచ్చని తెలిపారు. దీంతో ఆదాయం సమకూరుతుందని వివరించారు.



సబ్సిడీలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఉద్యానవన శాఖ అధికారుల సూచనల మేరకు ఆయిల్ పామ్ సాగుతో ఏ ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. పరిశీలనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ తదితరులు పాల్గొన్నారు.

# రూ.210 కోట్ల మిషన్ భగీరథ పనులను పరిశీలించిన

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**మీడియా టుడే, ఆగస్టు18/ఆలేరు ఆర్సీ:**
మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం ఘన్‌పూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో జరుగుతున్న రూ.210 కోట్ల మిషన్ భగీరథ ప్రాజెక్టు పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఘన్‌పూర్ ట్యాపింగ్ ప్రాంతంలో జరుగుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌కు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, ఆలేరు, భువనగిరి, మేడ్చల్ నియోజకవర్గాల పరిధిలోని 574 గ్రామాలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.210 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు.యాదగిరిగుటలో ఈ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని, ప్రస్తుతం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.పైప్‌లైన్ పనుల్లో కొంత భాగం అటవీ ప్రాంతంలో ఉన్నందున అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులను ఫేజ్--1, ఫేజ్--2లో పొందుతూ పనులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. మిగిలిన గ్యాప్ పనులను కూడా త్వరగా పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.అక్టోబర్ 2026 నాటికి గ్యాప్ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఘన్‌పూర్ ట్యాపింగ్ వద్ద హెచ్‌ఎండబ్ల్యుఎస్ఎస్బీ నుంచి రోజుకు 80 ఎంఎల్డీ నీటి సరఫరాను అనుసంధానం చేయడంతో పాటు, సుమారు 100 ఎంఎల్డీ శుద్ధి చేసిన నీటిని అదనంగా సరఫరా చేసేలా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.గత పాలనలో తాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యంప్రజా ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని బీర్ల అయిలయ్య అన్నారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణలో సాగునీరు, తాగునీటి ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని భారీగా దుర్వినియోగం చేశారని ఆయన విమర్శించారు. కమీషన్లకు కక్కుర్తిపడి ప్రాజెక్టుల పేరుతో, మిషన్ భగీరథ పేరుతో కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. అప్పటి పాలకులు ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడేలా పనులను పూర్తి చేయడంపై దృష్టి పెట్టలేదని, భారీగా నిధులు ఖర్చు చేసినప్పటికీ అనేక ప్రాంతాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందని పరిస్థితి నెలకొందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని బీర్ల అయిలయ్య తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు మిషన్ భగీరథ పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రి సీతక్క,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో నిధులు మంజూరు చేయించుకుని,అటవీ ప్రాంతాల్లో అవసరమైన అనుమతులు సాధిస్తూ పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో అనుమతుల సమస్యల కారణంగా నిలిచిపోయిన పనులకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ అనుమతులు పొందుతున్నామని చెప్పారు. పైప్‌లైన్ పనులు పూర్తయిన వెంటనే ఆయా గ్రామాలు, ఆవాసాలు, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేకుండా అవసరమైన ప్రాంతాల్లో మిషన్ భగీరథ పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలకు భిన్నంగా ప్రజా ప్రభుత్వంలో ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించేలా పారదర్శక పాలన సాగిస్తున్నామని తెలిపారు.సాగునీరు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. తెలంగాణలో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ ప్రాజెక్టు పూర్తయితే మూడు నియోజకవర్గాల పరిధిలోని వందలాది గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని బీర్ల అయిలయ్య అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఇంజనీర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**నడిగూడెం, ఆగస్టు 18(మీడియా టుడే)–:**



తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గ్రామపంచాయతీ కార్మికుల పర్మనెంట్ వేతనాల పెంపు రెండో పిఆర్సి లో గుర్తింపు తదితర సమస్యల పరిష్కారానికి తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయి సెంటర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల వ్యాప్తంగా ఉన్న జీపీ కార్మికులు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ముందు రెండు రోజుల దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల జిపి వర్కర్స్ అధ్యక్షుడు సుభాని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలో సుమారు 53,000 మంది గ్రామపంచాయతీ ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారు గ్రామాలను శుభ్రంగా చక్క దిద్దుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అంటువ్యాధులు అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు సేవలు అందిస్తున్నారు కార్మికులు పనిచేసిన పనికి భద్రత పర్మినెంట్ కనీస వేతనాలు పిఆర్సి ఈఎస్ఐ ప్రమాద బీమా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేస్తానని ఎన్నికల్లో మేనిఫెస్టో ప్రకటించినప్పటికీ అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడిచిన గ్రామపంచాయతీ కార్మికుల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదు కింద తెలియాలి పరిచిన పరిష్కారానికి ఆగస్టు 18 19 జరిగే దీక్షల ద్వారా మా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లడానికి అనుమతి కోరుతున్నాము డిమాండ్స్1 రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల్లో మేనిఫెస్టోలో గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి2 కనీస వేతనం 26000 ప్రకటించాలి3 జీవో నెంబర్ 51 సవరణ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి బిల్ కలెక్టర్ స్పెషల్ స్పెషల్ స్టేటస్ ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, బి ఆర్ ఎస్ నాయకులు ఎస్కే జలీల్, జిపి వర్కర్స్ చీమట నాగరాజు, వీరస్వామి, చాపల వెంకన్న, రావుల రామయ్య, శీను, సూర్యనారాయణ, వెంకన్న, రాములు అశోక్ వెంకటమ్మ, గురవమ్మ, తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ లో గణేష్ మండపాలన్నింటికీ ఉచిత కరెంట్

## -కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 18 :**



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాలన్నింటికీ ఉచితంగా కరెంట్ ను అందించాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. అందుకు అయ్యే కరెంట్ బిల్లులన్నీ కరీంనగర్ కార్పొరేషన్ చెల్లిస్తుందని ప్రకటించారు. భక్తియుత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఏటా దాదాపు 2 వేల గణేశ్ మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. గత మూడేళ్లుగా ఈ మండపాలకు వినియోగిస్తున్న కరెంట్ ఛార్జీలను మొత్తం బండి సంజయ్ కుమార్ తన సొంత డబ్బులు వెచ్చించి చెల్లిస్తున్నారు. ప్రస్తుతం కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించిన నేపథ్యంలో గణేశ్ మండపాల కరెంట్ బిల్లులన్నీ కార్పొరేషన్ చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం విశేషం.కరీంనగర్ పర్యటనలో భాగంగా 21వ డివిజన్ విద్యానగర్ లోని శ్రీరాంనగర్ కాలనీలో కోటి రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులకు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, స్థానిక కార్పొరేటర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ. తనను గెలిపించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ.22 వేల కోట్ల నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అందులో 5 వేల కోట్లతో జాతీయ రహదారులను నిర్మించినట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి రూ.5 లక్షల చొప్పు నిధులు ఇచ్చానని, రాబోయే రోజుల్లో పెద్ద మొత్తంలో నిధులిచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తానని చెప్పారు.మరోవైపు తనను నమ్మి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను బీజేపీకి అప్పగించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు 100 రోజుల్లోనే రూ.840 కోట్ల యూసీఎఫ్ నిధులను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే స్మార్ట్ సిటీ పేరుతో రూ.940 కోట్ల నిధులు తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేసినట్లు వివరించారు. వరంగల్ కు సైతం స్మార్ట్ సిటీ నిధులొచ్చినప్పటికీ అక్కడ అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తనపై నమ్మకం ఉంచిన కరీంనగర్ ను అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణలో తెలుగు రాష్ట్రాల్లోనే అగ్రభాగాన ఉంచేందుకు శాయాశక్తుల క్రుషి చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ప్రస్తుతం అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా కార్పొరేటర్లంతా కలిసికట్టుగా ఉంటూ కరీంనగర్ ను అభివృద్ధి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం అనంతరం 16వ డివిజన్ లక్ష్మీపూర్, మల్కాపూర్ కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి రూ.15 లక్షల వ్యయంతో చేపట్టిన వాటర్ పైప్ లైన్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు.

# బోనాల వేడుకల్లో పాల్గొన్న నల్లెంకి ధన్ రాజ్ గౌడ్

**డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు**

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 18 న్యూస్,**



బోనాల పండుగ సందర్భంగా డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ఫలహారం బండి, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాల్లో డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భగత్ సింగ్ నగర్‌లో బీజేపీ నాయకులు ప్రేమ్ యాదవ్, అశోక్ ఆధ్వర్యంలో, ఫంక్షన్ హాల్ వద్ద సాయి, వెంకటేశ్వర కాలనీ రోడ్ నంబర్ 4లో రవి, గాంధీ బొమ్మ వద్ద మధు గౌడ్, శివ గౌడ్, చెరుకు తోట కాలనీలో బంటి, రంజిత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫలహారం బండి, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాల్లో నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భువనగిరి ఆలేరు ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం ఎమ్మెల్యే కుంభం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 18:**



రూ.210 కోట్లతో మల్లన్నసాగర్ నుంచి తాగునీటి పైప్‌లైన్ నిర్మాణంపైప్‌లైన్ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి,ఆలేరు నియోజకవర్గాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ.210 కోట్ల వ్యయంతో మల్లన్నసాగర్ నుంచి భువనగిరి,ఆలేరు నియోజకవర్గాలకు తాగునీటిని తరలించే పైప్‌లైన్ నిర్మాణ పనులను మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనపూర్ గుట్ట వద్ద పైప్ లైన్ పనులని పరిశీలించారు.ఈ సందర్భంగా ఘనపూర్ గుట్ట వద్ద జరిగిన సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పైప్‌లైన్ నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. ప్రాజెక్టుకు అవసరమైన 4.5 కిలోమీటర్ల అటవీ ప్రాంతానికి సంబంధించిన అనుమతులను ప్రభుత్వం ఇప్పటికే పొందిందని ఎమ్మెల్యేలు తెలిపారు.మిగిలిన పనులను వేగవంతం చేసి,ప్రజలకు త్వరితగతిన తాగునీరు అందేలా చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు .బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ భువనగిరి,ఆలేరు నియోజకవర్గాల ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఎమ్మెల్యేలు విమర్శించారు. ప్రజల దాహార్తిని తీర్చాల్సిన అంశాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ రూ.210 కోట్లతో ఈ ప్రతిష్టాత్మక పైప్‌లైన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.మల్లన్నసాగర్ నీటిని భువనగిరి,ఆలేరు నియోజకవర్గాలకు తీసుకురావడం ద్వారా వేలాది కుటుంబాలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ చైర్మర్పన్ శిరీషా–కృష్ణారెడ్డి,కౌన్సిలర్లు భువనగిరి, ఆలేరు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మిషన్ భగిరద సి ఇ రాంచంద్రనాయక్, ఎస్ ఇ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా

## ప్రజల గుండెల్లో సర్వాయి పాపన్న జ్ఞాపకాలు పదిలం: చల్లా నరసింహారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 18, న్యూస్ :**
మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెలగూడ డివిజన్ చందన చెరువు కట్టపై మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ుఖఖీ×ణజ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ, "ప్రజల గుండెల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జ్ఞాపకాలు ఎప్పటికీ పదిలంగా ఉంటాయి" అని అన్నారు. అణగారిన ప్రజలను ఏకం చేసి, సామాజిక ఆధిపత్యాలకు సవాల్ విసిరిన గొప్ప వీరయోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.మొఘల్ పాలకులు, బ్రిటిష్ పాలకులు ఆయనను తమకు అనుకూలంగా చిత్రీకరించినప్పటికీ, ప్రజల జ్ఞాపకాల్లో మాత్రం వీరుడిగా, రాజుగా, విప్లవ యోధుడిగా సర్వాయి పాపన్న గౌడ్ చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరథ్, మీర్‌పేట్ డివిజన్ అధ్యక్షులు చల్లా బాల్‌రెడ్డి, జిల్లెలగూడ డివిజన్ అధ్యక్షులు సిద్దాల శ్రీశైలం, ప్రశాంతి డివిజన్ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, మహిళా నాయకులు గంగమ్మ, పద్మ, ఎరుకల వెంకటేష్ గౌడ్, కుంటల భిక్షపతి గౌడ్, సురవి మల్లేష్ గౌడ్, బొబ్బిలి కిరణ్ గౌడ్, ఎరుకల మురళేష్ గౌడ్, కుంటల శేఖర్ గౌడ్, కుంటల అనిల్ గౌడ్, కుంటల బాలకృష్ణ గౌడ్, సుర్వి శేఖర్ గౌడ్, చేగురి ప్రసాద్ గౌడ్, ఎరుకల మల్లేష్ గౌడ్, ఎరుకల రవితేజ గౌడ్, కుంటల రాహుల్ గౌడ్, జిల్లా సెక్రటరీ శేఖర్‌రెడ్డి, సైదులు, పరశు రాం, సోషల్ మీడియా సిద్దేశ్వర చారి, సీనియర్ నాయకులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ పోలీసింగ్‌లో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలి

## జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే, ఆగస్టు 18**
డిజిటల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ శాఖ వినియోగిస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు జజుచీూ వినియోగం, సైబర్ నేరాల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం,కేసుల దర్యాప్తులో ూూ్రా వినియోగంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈశిక్షణలో భాగంగా కేసుల దర్యాప్తును మరింత వేగవంతంగా, నాణ్యతతో చేపట్టేందుకు అవసరమైన సాంకేతిక విధానాలు, ప్రామాణిక కార్యాచరణ పద్ధతులపై అధికారులకు అవగాహన కల్పించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. .జజుచీూ లో అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోలీస్ స్టేషన్లలో కేసులు, నేర సమాచారం మరియు ఇతర వివరాల డేటా నమోదును సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, వేగం పెంపొందిం చేందుకు జజుచీూ కీలకంగా పనిచేస్తుందని తెలిపారు. నేరాల నియంత్రణ, నేరస్థుల కదలి కలపై పర్యవేక్షణ, కేసుల దర్యాప్తు పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షిం చేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలోవినియోగించుకోని ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. సైబర్ నేరాల దర్యాప్తులో SOP ((Standard Operating Procedure) తప్పనిసరిగా పాటిస్తూ జజుచీూ, చీజ్రా, ఖుఝుఅఖుఎ, ఖుష్టఎశీ్ర వంటి జాతీయ స్థాయి పోర్టల్స్‌ను సమర్థవంతంగా వినియోగిస్తు సైబర్ నేరాల దర్యాప్తును మరింత వేగవంతంగా, పారదర్శకంగా, ఫలితాల సాధనకు అనుకూలంగా నిర్వహించవచ్చని తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తూ, సైబర్ మోసాల పట్ల గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈశిక్షణ కార్యక్రమంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణం రాజీ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ కథన బేరి

# ఆడబిడ్డల ఆర్థిక భరోసా,ఆత్మగౌరవాన్ని నిలిపింది




**కె.సి.ఆర్ . వనపర్తి జిల్లా మీడియా టుడే సి రమేష్ రెడ్డి ఆగస్టు 18**
కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ ఆపే కుట్రచేస్తే అంతు తెలుస్తాం.తులం బంగారం ఎగ్గొటెందుకు కళ్యాణ లక్ష్మి షాధిముబారక్ పథకాలకు ఎసరు.కాంగ్రెస్ కుట్రలపై బి.ఆర్.ఎస్ కదనభేరికి మహిళల నీరాజనం.బి.ఆర్.ఎస్ నిరసనలకు అనుమతి నిరాకరించడం సహించ. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి. మాజీ మంత్రి ఆడబిడ్డల ఆర్థిక భరోసా, ఆత్మగౌరవాన్ని నిలిపే కళ్యాణ లక్ష్మి షాధిముబారక్ పథకాలు ఆపే కుట్ర చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వ అంతు తెలుస్తాం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ కుట్రలపై బి.ఆర్.ఎస్ కదనభేరి పేరిట రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమములో మాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తమ హక్కులు కాపాడుకోవడానికి, కె.సి.ఆర్ లి ఇచ్చిన సంక్షేమ పథకాలను రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఉప్పెనల తరలివచ్చిన మహిళలను లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందిస్తూ.. కె.సి.ఆర్ తన మానస పథకాలు కళ్యాణ లక్ష్మి షాధిముబారక్ పథకాలు రద్దుకు కాంగ్రెస్ కుట్ర చేస్తే అంతు తెలుస్తాం అని హెచ్చరించారు. అనాడు ఆడపిల్లల ఆత్మగౌరాన్ని,ఆర్థిక భరోసా నిలబెట్టడానికి కె.సి.ఆర్ గారు కళ్యాణ లక్ష్మి షాధిముబారక్ పథకాలు ప్రారంభించారని కానీ నేటి రేవంత్ రెడ్డి తను ఇచ్చిన హామీ తులం బంగారంపైమహిళల నుండి వస్తున్న నిరసనను తట్టుకోలేక హైకోర్టులో వేసిన పిటిషన్ లకు కౌంటర్ దాఖలు చేయకుండా నిర్లక్ష్యం చేసి కళ్యాణ లక్ష్మి షాధిముబారక్ పథకాల రద్దుకు కుట్ర చేస్తుందని అన్నారు. బాల్య వివాహాలు నిరోధించడానికి పేదప్రజల పేగుబంధాన్ని కాపాడడానికి 2014అక్టోబర్ 14 న 50116రూపాయలతోప్రారంభించి100116రూపాయలక ు పెంచి కళ్యాణ లక్ష్మి పథకాలు కొనసాగించారని అన్నారు.2014 నుండి 2023వరకు 13లక్షల 50వేల మందికి 14వేల కోట్లు కె.సి.ఆర్ ఇచ్చారని గుర్తు చేశారు. కరోనా కాలములో కూడా కె.సి.ఆర్ గారు కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ పథకాలతో పాటు లక్షలాది మంది మహిళలకు కె. సి.ఆర్ కిట్టు అందించారని కొనియాడారు. 30రోజులలో స్టే పై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం ఉన్నా ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుతం నిర్లక్ష్యం చేసిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. దశల వారీగా పథకాన్ని రద్దు చేయడానికి కాంగ్రెస్ పార్టీ 2024నుండి 2025 వరకు 1లక్షా 58వేల మందికి 2025నుండి2026 వరకూ కేవలం 86 వేల మందికి మాత్రమే కళ్యాణ లక్ష్మి షాధిముబారక్ పథకాలు అందించిందని దుయ్యబట్టారు. కళ్యాణ లక్ష్మి షాధిముబారక్ పథకాలు కొనసాగిస్తూ ె.సి.ఆర్ కిట్టు,రైతు బీమా పథకాలు పునరుద్ధరించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. పెంచు తామన్న ఆసరా పింఛన్ల జాడ ఏది? అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసరా పింఛన్లు 4000,దివ్యాంగులకు60000,ప్రతిమహిళకు 00ఇస్తామని రేవంత్ మోసం చేశారని మోసం చేసిన రేవంత్ రెడ్డినీ మహిళలు గల్లా పట్టి నిలదీయాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఒకవేళ ఎన్నికల ముందు ఇస్తామని ముందుకు వస్తే బకాయి పడ్డ మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి కామెంట్స్‌రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమ పథకాలలో విఫలం. కె.సి.ఆర్ పాలనలో సంక్షేమం రేవంత్ పాలనలో విధ్వంసం.అన్ని రంగాలను అగ్రభాగములో నిలిపిన కె.సి.ఆర్ చంద్రబాబు హయాంలో 7రూపాయల పింఛన్.ఒకరు చనిపోతే ఒకరికి పింఛన్లు.వై.ఎస్.ఆంహయాములో200పింఛన్లు.తెలంగాణ తోనే అభివృద్ధి సాధ్యమని కె.సి.ఆర్ నమ్మి రాష్ట్రాన్ని సాధించారు.అధికారంలోకి వచ్చిన కె.సి.ఆర్ 200నుండి 2000 పింఛన్లు చేశారువృద్ధులకు,దివ్యాంగులు అందరికి 44లక్షల మందికి పింఛన్లు అందించారు.దివ్యాంగులకు 4000, వంటరి మహిళలకు 2000 కె.సి.ఆర్ ఇచ్చారు.అలవికాని అబద్ధాలతో రేవంత్ అధికారంలోకి వచ్చి ప్రజలను ముంచారు.ప్రతి మహిళకు 2500 ఇస్తానని రేవంత్ మోసం చేశారు.కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ రేవంత్ ఇచ్చి మోసం చేశారు.2014 అక్టోబర్2నాడు సాధిముబారక్,కళ్యాణ లక్ష్మి కోసం 50116ర ూపాయలతో ప్రారంభించి 10116రూపాయలకు పెంచారు. తులం బంగారం ఎగ్గొట్టడానికి కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్ రద్దుకు రేవంత్ కుట్ర. ప్రజల నుండి వస్తున్ననిరసనను. తట్టుకోలేక హైకోర్టులో కౌంటర్ దాఖలు ప్రభుత్వం చేయలేదు. మాట ఇచ్చి తప్పిన రేవంత్ రెడ్డినీ గల్లపట్టి నిలదీయాలి. ప్రభుత్వంను ప్రశ్నించే హక్కు మనకు ఉంది. ఏలినో పేరిట సాగు నీళ్లు అందించకుండా రైతులను మోసం చేస్తుంది.శ్రీశైలం ప్రాజెక్టులో నీటి లభ్యతతో యాసంగి ,వర్షాకాలం పంటలకు నీళ్లు సరిపోతాయి. ఆంధ్రా ప్రయోజనాలు కాపాడడం కోసం రేవంత్ మన రైతులకు ద్రోహం చేస్తున్నాడు.శ్రీశైలం ప్రాజెక్టులో చివరి నీటి బొట్టు కూడా వాడుకునే సౌకర్యం ఉన్నా రేవంత్ నిర్లక్ష్యంతో 5టి.ఏం. సి లు ఆంధ్రా దోచుకెళుతుంది.200రోజులు మోటర్లు నడిపితే మన భూములు సస్యశ్యామలం అవుతుంది.మంత్రులు,ఎం.ఎల్. ఎలకు బి.ఆర్.ఎస్ పార్టీనీ తిట్టడం తప్పితే ప్రజల ప్రయోజనాలు పట్టవు. పోతిరెడ్డి పాడు సందర్శనను ఆంధ్రా పోలీసులు అడ్డుకున్నారు. తెలంగాణ హక్కులు కాపాడడానికి వెళితే అక్రమంగా అడ్డుకున్నారు.సగం వర్షాకాలం ముగిసిన వ్యవసాయానికి నీళ్లు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం. ఆదిత్యా దాసు అనే ఆంధ్రా అధికారిని రేవంత్ తన దగ్గర పెట్టుకొని తెలంగాణ హక్కులకు భంగం కలిగిస్తున్నారు. అధికారులు ప్రజల పక్షాన పని చేయాలి.ప్రభుత్వానికి వంతపాడే అధికారుల అంతు తెలుస్తాం. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు మాకుంది. స్థానికి పోలీసులు నిరసనకు అనుమతి ఇవ్వకపోవడం విడ్డూరం. ప్రభుత్వ ఉద్యోగులు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న వారిని గుర్తు పెట్టుకుంటాం .పోలీసులు నిష్పక్షితంగా వ్యవహరించాలి. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పడావ్ పెట్టడం సహించం పోరాడుతాం.ప్రజలు మన హక్కుల కోసం రోడ్లు ఎక్కాలి. కాంగ్రెస్ కుట్రలపై బి.ఆర్.ఎస్ పార్టీ కదనభేరికి తరలివచ్చిన మహిళలకు మాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ ,వాకిటి.శ్రీధర్, నందిమల్ల . ్యం వెంకట్ సాగర్, లతో పాటు మహిళా సర్పంచులు శోభా,పద్మ, రాజమ్మ, నందిమల్ల.శారద,నాగమ్మ, షెమీం,కౌన్సిలర్స్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి,మురళీ సాగర్,శ్రీకర్ గౌడ్, స్వాతి హరిబాబు,శిరీష రమేష్ గౌడ్,ఏర్వ.అరుణ శ్రీనివాసుల ు,శంకరమ్మ బాబు నాయక్, విజయ్ కుమార్, రఘువర్ధన్ రెడ్డి, దేవర్ల.నరసింహ,మాధవ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ, ఉంగ్లం. తిరుమల్, నాగన్న యాదవ్, గులాం ఖాదర్ ఖాన్,జోహెబ్ హుస్సేన్,ఇమ్రాన్,స్టార్. రహీమ్, సమద్, ఆరీఫ్, ఫజల్,వెంకట్‌సాగర్,సూర్యవంశం.గిరి,హేమంత్ ఖదిరాజ్,, సర్పంచులు తిరుపతయ్య శాంతయ్య మాజీ సర్పంచిశారద ్,కుమ్మరి. యాదమ్మసత్యం, బాల్ చంద్రయ్య, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహణ



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 18 న్యూస్**
తెలంగాణ వీరత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 376వ జయంతి సందర్భంగా డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ గారు ఈ కార్యక్రమంలో పాల్గొని పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, పోరాటం, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. సమాజంలోని బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ అన్నారు.

# సీనియర్ న్యాయవాది గోపాల కిషన్ మృతి

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 18 :**



కరీంనగర్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది పల్లెర్ల గోపాల కిషన్ (87) సోమవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతికి సంతాపంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కోర్టు హాల్ లో న్యాయమూర్తులు, న్యాయవాదుల తో సంతాప సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ తోపాటు పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదిగా గోపాల కిషన్ తో పరిచయం ను గూర్చి,అయన అందించిన సేవల గూర్చి కొనియాడారు. అనంతరం జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది గోపాల కిషన్ మృతి బాధాకరమని, ఆయనను చాలా మంది న్యాయవాదులు అభిమానించి ఆదర్శంగా తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. న్యాయమూర్తుల పక్షాన వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసారు.గోపాల కిషన్ మృతికి ఈ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపటంతో పాటు న్యాయవాదులు విధులకు హాజరు కాలేదు.ఈ సమావేశంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# పాలచెట్టు వద్ద నెంబర్ ప్లేట్ లేని వాహనాల కలకలం

## స్కూల్, కాలేజీ టైంలో యువకుల ర్యాష్ డ్రైవింగ్

## ప్రజలు, తల్లిదండ్రులు ఆందోళన

**మందమర్రి, ఆగస్టు 17, మీడియాటుడే.**
మందమర్రి పట్టణంలోని పాలచెట్టు సెంటర్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలతో యువకులు రోజూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ కలకలం సృష్టిస్తున్నారు.స్కూల్, కాలేజీ టైంలో హంగామా: ఉదయం 8.30 నుండి 9.30 వరకు, సాయంత్రం 3.30 నుండి 4.30 వరకు స్కూల్, కాలేజీలు వదిలే సమయంలో ఈ పోకిరీల ఆగడాలు ఎక్కువగా ఉంటున్నాయి. అధిక వేగంతో దూసుకుపోవడం, మోడిఫైడ్ సైలెన్సర్లతో బిగ్గరగా శబ్దాలు చేయడం, ట్రిపుల్ రైడింగ్ తో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.పాలచెట్టు జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఎక్కువగా ఉండటంతో ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చర్యలు కోరిన ప్రజలు: నెంబర్ ప్లేట్ లేకపోవడంతో ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసినా గుర్తించడం కష్టంగా మారుతుందని, వెంటనే పోలీస్ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. పాలచెట్టు వద్ద ఉదయం, సాయంత్రం పోలీసులను విధుల్లో పెట్టాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ 00

# జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సీఐటీయూ

## గరిడేపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ వర్కర్స్ ధర్నా

**గరిడేపల్లి మీడియా టుడే ఆగస్టు 18:**
గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం గరిడేపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ వర్కర్స్ యూనియన్ నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు.?ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్.కే. యాకూబ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీల్లో సుమారు 53,000 మంది కార్మికులు రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సాంక్రమిక వ్యాధులు వ్యాపించకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం సేవలు అందిస్తున్నారని కొనియాడారు. అయితే, దశాబ్దాలుగా పనిచేస్తున్నప్పటికీ వారికి ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పీఎఫ్ , ఈఎస్ఐ , ప్రమాద బీమా వంటి ప్రాథమిక సంక్షేమ ఫలాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి, కనీస వేతనాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. కానీ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లవుతున్నా (రెండున్నర సంవత్సరాలు దాటుతున్నా) కార్మికుల శ్రమను గుర్తించకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పిఆర్సి అమలుతో పాటు కనీస వేతనం అందించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో జీపీ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండ సైదులు (అధ్యక్షులు), మచ్చ వీరస్వామి (ఉపాధ్యక్షులు), గోపగాని సత్యం (గౌరవ అధ్యక్షులు), రావుల వెంకన్న (సహ కార్యదర్శి), రామారావు, కే. శ్రీనివాసరావు, జానయ్య, గోపాలకృష్ణ రాజు, ఉట్టికూటి వెంకన్న, సిద్దయ్య, మహేష్, సీతమ్మ, మరియమ్మ, నందిపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## స్కేటింగ్ లో జాతీయ స్థాయి రికార్డ్ సాధించిన 32 మంది చిన్నారులను అభినందించిన జిల్లా ఎస్పీ జిల్లా సునిత రెడ్డి, ఐపీఎస్.,



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 18**

80 నిమిషాల నాన్‌స్టాప్ స్కేటింగ్‌తో వనపర్తి విద్యార్థుల అరుదైన రికార్డ్ స్కేటింగ్ విన్యాసాలతో ఆకట్టుకున్న చిన్నారులు క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదలకు ప్రతీకగా నిలిచిన 32 మంది విద్యార్థులు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బౌరంపేట్‌లో మిషన్ స్కేటింగ్ అకాడమీ పూణే వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక 80 నిమిషాల నాన్‌స్టాప్ స్కేటింగ్ ఈవెంట్‌లో వనపర్తి జిల్లాకు చెందిన 32 మంది విద్యార్థులు పాల్గొని అరుదైన జాతీయ స్థాయి రికార్డ్ సాధించారు. ఎటువంటి విరామం లేకుండా 80 నిమిషాల పాటు నిరంతరంగా స్కేటింగ్ చేస్తూ విద్యార్థులు తమ అద్భుత ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణను చాటుకున్నారు. ఈ ఘనతకు గుర్తింపుగా విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. జాతీయ రికార్డు సాధించిన విద్యార్థులు, కోచ్ రాథోడ్ కిషన్, నిర్వాహకులు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి తమ విజయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో స్కేటింగ్ ద్వారా చేసిన అద్భుత విన్యాసాలను ప్రదర్శించగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., ఆసక్తిగా తిలకించి చిన్నారుల ప్రతిభకు ముగ్ధులయ్యారు. 80 నిమిషాల పాటు నిరంతరంగా స్కేటింగ్ చేసి రికార్డ్ సాధించడమే కాకుండా, స్కేటింగ్‌లో విద్యార్థులు ప్రదర్శించిన వేగం, సమన్వయం, సమతుల్యత, క్రమశిక్షణను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. చిన్న వయసులోనే మంచి ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి రికార్డు సాధించడం వనపర్తి జిల్లాకు గర్వకారణం. మీలో కనిపిస్తున్న క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల ఎంతో అభినందనీయం" అని ప్రశంసించారు. క్రీడలు కేవలం గెలుపు కోసం మాత్రమే కాదు.. క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందించే గొప్ప సాధనం. 80 నిమిషాల పాటు నిరంతరంగా స్కేటింగ్ చేసి జాతీయ స్థాయి రికార్డ్ సాధించడం సాధారణ విషయం కాదు. ఇది మీ కృషి, మీ తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వానికి నిదర్శనం. ఈ విజయంతో సంతృప్తి చెందకుండా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి వనపర్తి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ విద్యార్థులను ప్రోత్సహించారు. వనపర్తి జిల్లా నుంచి ఒకేసారి 32 మంది విద్యార్థులు జాతీయ స్థాయి రికార్డ్ సాధించడం జిల్లా క్రీడా చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచిందని కోచ్ రాథోడ్ కిషన్ తెలిపారు. ఈ విజయం విద్యార్థుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపడంతో పాటు ఇతర చిన్నారులకు కూడా క్రీడల పట్ల ఆసక్తిని పెంచుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు విద్యార్థుల తల్లిదండ్రులు, కోచ్ రాథోడ్ కిషన్, నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులు ఇదే క్రీడాస్ఫూర్తి, పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగి భవిష్యత్‌లో మరిన్ని ప్రపంచస్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. వనపర్తి చిన్నారుల స్కేటింగ్ ప్రతిభకు జిల్లా పోలీసు కార్యాలయం వేదికగా ఎస్పీ స్వయంగా ప్రశంసలు అందించడం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ, బాలాజీ నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, మంజునాథ్ రెడ్డి, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, ఎస్సై జగన్ మోహన్, స్కేటింగ్ కోచ్, కిషన్ స్కేటింగ్ చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు పోలీస్ సిబ్బంది తదితరులు

## రోబోటిక్ సర్జరీ ద్వారా మోకాళ్ళ మార్పిడి

**సోమాజిగూడ యశోద ఆసుపత్రి రోబోటిక్ సర్జన్ దాచేపల్లి సునీల్**

**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 18 ..**




ఆధునిక విధానాల్లో రోబోటిక్ సర్జరీ అనేది విజయవంతమైన ఆపరేషన్ అని దీని ద్వారా మోకాళ్ళ మార్పిడి చేయించుకోవచ్చునని హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రికి చెందిన ప్రముఖ రోబోటిక్ సర్జన్ డాచేపల్లి సునీల్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం సోమాజిగూడ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగులకు మోకాళ్ళ మార్పిడి.. రోబోటిక్ సర్జరీ ప్రయోజనాలపై ప్రముఖ రోబోటిక్ సర్జన్ దాచేపల్లి సునీల్ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మోకాళ్ళ మార్పిడి ఆపరేషన్ తర్వాత చాలా మందికి నొప్పి నుంచి ఉపశమనం లభించి సాధారణ జీవితానికి తిరిగి వచ్చి తమ పనులు తామే చేసుకోవచ్చునన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 30 లక్షలకు పైగా మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని వివరించారు. సరైన సమయంలో మోకాళ్ళ మార్పిడి చేయించుకోవడం ద్వారా 20 నుంచి 25 సంవత్సరాలు మంచి ఫలితాలు వుండే అవకాశం ఉందన్నారు. అనవసరమైన ఖర్చులు కంటే ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆధునిక టెక్నాలజీపై ఖర్చు చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో మోకాళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలను ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిజం చెప్పాలంటే మోకాళ్ళ మార్పిడి అనేది ఒక విజయవంతమైన రోబోటిక్ సర్జరీ అని కిడ్నీలపై దుష్ప్రభావాల ప్రమాదాన్ని కూడా తగ్గించుకునేందుకు ఇది చక్కని అవకాశమన్నారు. మోకాళ్ళ మార్పిడి చికిత్స చేయకుండా వదిలేస్తే కొంతమంది ఒక దశలో మంచానికే పరిమితమైన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఉదహరించారు. ఈ అవగాహన సదస్సులో సీనియర్ మేనేజర్ సుధీర్ కుమార్, మేనేజర్ హరీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వనపర్తి పట్టణంలోని పోచమ్మ తల్లి తొలి బోనం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 18**



వనపర్తి పట్టణంలోని పోచమ్మ దేవాలయానికి సబిరెడ్డి వారి కుటుంబం నుండి పోచమ్మ తొలి బోనం సమర్పిస్తున్న సందర్భంగా మాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటుంబానికి వెళ్లిఅమ్మవారి బోనాన్ని దర్శించుకుని నమస్కరించి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పోచమ్మ తల్లి వనపర్తి పట్టణ ప్రజలందరినీ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా జీవించే విధంగా ఆశీర్వదించాలని ఆకాంక్షిస్తూ బోనానికి నమస్కరించారు వల్లబ్ నగర్ లోని బిఆర్ఎస్ నాయకుడు సబ్బి రెడ్డి యుగంధర్ రెడ్డి స్వగృహం నుండి పోచమ్మ తొలి బోనాన్ని తీసుకెళ్తున్న సందర్భంగా సబ్బిరెడ్డి యుగేందర్ రెడ్డి కుటుంబ సభ్యులనకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, కాగితాల లక్ష్మీనారాయణ, నాగన్న యాదవ్, సూర్యవంశం గిరి, గౌడ నాయక్, చిట్యాల రాము, నాయకులు, సబ్బి రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రైతు, కార్మిక యువజన విద్యార్థి మహిళా సమస్యలపై

# సమరశీల పోరాటాలను ఉధృతం చేద్దాం



**సూర్యాపేట మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: 18.**

యంసిపిఐ (యు) సూర్యాపేట జిల్లా జనరల్ బాడీ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య) యంసిపిఐ(యు) సూర్య పేట జిల్లా జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ ఈరి వీరన్న అధ్యక్షతన సూర్యాపేట బాబు జగ్జీజీవన్ రాం భవన్ లో జరిగింది. తొలుత ఈ సమావేశం ఇటీవల అనారోగ్యంతో మరణించిన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ యం వై కుమార్ కి వరంగల్ జిల్లా వరంగల్ డివిజన్ కమిటీ సభ్యులు కామ్రేడ్ మంద బాబు కి అరుణోదయ నాగన్న కి యుద్ధ దాడుల్లో మరణించిన వారికి, ప్రకృతి వైపరీత్యాల వలన మరణించిన వారికి ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలతో ఆత్మహత్యలు చేసుకొన్న రైతాంగం కు సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి మాట్లాడుతూ చాలా మంది కమ్యూనిస్టులు లేరు వాళ్ళ పని ఐపోయింది అని విషం చిమ్ముతూ తమ దోపిడీని యదేచ్ఛగా కొనసాగించేందుకు వెంపర్లాడటం జరుగుతున్నది అని కానీ నేడు అంతర్జాతీయం గా, జాతీయంగా, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు గమనిస్తే ప్రజలకు న్యాయం జరుగాలంటే కమ్యూనిస్టు లే ప్రత్యామ్నాయం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు. చరిత్ర ఋజువులు చూపుతున్నాయి అని ఈ పరిణామాల్లో వివిధ కారణాల తో చీలి ఉన్న వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు, సామాజిక శక్తులు ఐక్య ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తే ప్రజలు ఆదరిస్తారని ఇందుకు కమ్యూనిస్టు పార్టీలు అన్ని చొరవ తీసుకుని బూర్జువా భూస్వామ్య దోపిడీ కార్పొరేట్ మతతత్వ, నియంతృత్వ శక్తులకు వ్యతిరేకంగా నికరమైనఏజెండా తో నిలబడాలని యంసిపిఐ(యు) చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది అని అన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ దోపిడీ సంపన్న అనుకూల ఆర్థిక విధానాలు ప్రజలు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టకుండా మతోన్మాద ఏజెండా ను, లేదా పాకిస్తాన్, జమ్మూ కాశ్మీర్, బంగ్లాదేశ్, చైనా దేశాల సరిహద్దు సమస్యలను ఎజెండా చేసి దేశభక్తి ముసుగు రాజకీయాలు చేస్తున్నారని అని ఇవి అన్ని గమనించిన నిరుద్యోగ యువత, విద్యార్థి లోకం కేంద్ర పాలకులపై ఉద్యమం ప్రారంభించింది. ఈ పోరాట స్ఫూర్తిని ప్రజలంతా స్వీకరించి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వరకుప్పల వెంకన్న మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలను ఉధృతం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలని ఆగష్టు 31 వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా చేసి మెమొరాండం రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఇవ్వాలని పిలుపు నిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ యస్ కే నజీర్ మాట్లాడుతూ ఈ మధ్య పార్టీ నిర్మాణం లో లేకుండా ఉన్న కామ్రేడ్సుతో సమన్వయం చేస్తూ సూర్యాపేట జిల్లా లో ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు అభివృద్ధి చేయాలని కామ్రేడ్సు అంతా కలిసి పని చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశం లో పార్టీ జిల్లా కమిటీ పునః నిర్మాణం చేయడం జరిగింది అని 19 మంది తో జిల్లా కమిటీ 8 మందితో జిల్లా కార్యదర్శి వర్గం ఎంపిక జరిగింది అని ఈ కమిటీ కార్యదర్శిగా కామ్రేడ్ యస్ కే నజీర్ ను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఎన్నికైన ఈ జిల్లా కమిటీ సభ్యుల రాజకీయ ఒక రోజు నిర్మాణం క్లాసు సెప్టెంబర్ 8 వ తేదీన అర్వపల్లి లో జరుగుతున్నది అని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఈదురి వీర పాపయ్య, చందుపట్ల పవన్ కళ్యాణ్, నలుగురి రమేష్, శ్రీరామోజు ఉమేష్, వేముల పెద్ద నరసయ్య, మీసాల సైదులు,నూక పొంగు వైభవ్, నసీరుద్దీన్ బాబా, బొల్లె ఎల్లమ్మతదితరులు పాల్గొన్నారు

# గరిడేపల్లి మండల జానపద కళాకారుల నూతన కమిటీ ఎన్నిక

**గరిడేపల్లి మీడియా టుడేఆగస్టు 18:**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని పగిడిమర్రి రంగనాథ్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల జానపద కళాకారుల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా హుజూర్నగర్ జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ గౌడ్ , హుజూర్నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని నియమించడం జరిగినది నూతన కమిటీ వివరాలు:- గౌరవ సలహాదారులు: వెంకటరమణ – గౌరవ అధ్యక్షులు : బాదే నర్సయ్య– మండల అధ్యక్షులు: అమరవరపు సతీష్ – ప్రధాన కార్యదర్శి: గంగుల సైదులు – ఉపాధ్యక్షులు: గోధుమల ఈశ్వరమ్మ – ప్రచార కార్యదర్శి: చామకూరి వీరస్వామి – మహిళా కార్యదర్శి : జలగం భువనేశ్వరి – సహాయ కార్యదర్శి: తాళ్లూరి సైదాచారి – కోశాధికారి: చామకూరి రామకృష్ణ – సభ్యులు: కుసుమ సాయి కిరణ్ రెడ్డి , అమరారపు సుధాకర్, పల్లె నిర్మల,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా సంఘం మహిళా అధ్యక్షురాలు ఆకారపు జయ, జిల్లా మహిళా సంఘం సభ్యురాలు ఏసిరెడ్డి కామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జానపద కళలను, కళాకారుల హక్కులను పరిరక్షిస్తూ కళాకారుల సంక్షేమం కోసం నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని ముఖ్య అతిథులు ఆకాంక్షించారు. గరిడేపల్లి మండలంలోని జానపద కళాకారులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, జానపద కళలకు మరింత గుర్తింపు తీసుకురావడంతో పాటు కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.



# 'వీరాభిమాని' సినిమా పోస్టర్ ఆవిష్కరణ

**దరిపల్లి అనంతరాములు ఆశీస్సులతో రక్తదాన నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రం**

**ప్రొడ్యూసర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ -- డైరెక్టర్ దోమకొండ రాంబాబు**



**మీడియా టుడే, ఆగస్టు18/ఆలేరు ఆర్సీ:**

సామాజిక, రాజకీయ నేపథ్యంతో పాటు యువతకు స్ఫూర్తినిచ్చే కథాంశంతో రూపొందుతున్న 'వీరాభిమాని' సినిమా పోస్టర్‌ను పలువురు ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ చిత్రానికి ప్రొడ్యూసర్‌గా దరిపల్లి ప్రవీణ్ కుమార్, డైరెక్టర్‌గా దోమకొండ రాంబాబు వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు సివిల్ సప్లయ్స్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ బాలునాయక్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితర ప్రముఖుల చేతుల మీదుగా 'వీరాభిమాని' సినిమా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రేక్షకులను అలరించడంతో పాటు సమాజానికి మంచి సందేశాన్ని అందించే విధంగా'వీరాభిమాని' చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. కథ, కథనం, పాత్రల రూపకల్పనలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే విధంగా సినిమాను తెరకెక్కిస్తున్నామని చెప్పారు. చిత్ర దర్శకుడు దోమకొండ రాంబాబు మాట్లాడుతూ, 'వీరాభిమాని' కథాంశం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించే విధంగా ఉంటుందని తెలిపారు. కథకు అనుగుణంగా నటీనటుల ఎంపిక, సాంకేతిక నిపుణుల సహకారంతో సినిమాను నాణ్యతతో తెరకెక్కిస్తున్నామని చెప్పారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా ప్రముఖులు చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 'వీరాభిమాని' సినిమా మంచి విజయం సాధించి నిర్మాత దరిపల్లి ప్రవీణ్ కుమార్, దర్శకుడు దోమకొండ రాంబాబుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సినీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. దరిపల్లి అనంతరాములు ఆశీస్సులతో, రక్తదానం యొక్క గొప్పతనాన్ని, మానవత్వాన్ని, సేవాభావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే సామాజిక సందేశంతో రూపొందుతున్న 'వీరాభిమాని' సినిమా పోస్టర్‌ను పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ చిత్రానికి నిర్మాతలుగా దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఎస్.కె. రెహమాన్, దర్శకుడిగా దోమకొండ రాంబాబు వ్యవహరిస్తున్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటం, యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించడం, సమాజంలో మానవతా విలువలను బలపరచడం వంటి అంశాలను ప్రధానంగా తీసుకుని ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. 'వీరాభిమాని' సినిమా పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు సివిల్ సప్లయ్స్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ బాలు నాయక్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పోతశెట్టి మంజుల వెంకటేశ్వర్లు,తదితరుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "రక్తదానం అంటే ఒక ప్రాణదానం" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరిలోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 'వీరాభిమాని' చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక అనేకమంది ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, ప్రతి ఆరోగ్యవంతమైన యువకుడు రక్తదానానికి ముందుకు రావాలనే స్ఫూర్తిని ఈ చిత్రం కలిగిస్తుందని అన్నారు. మరో నిర్మాత ఎస్.కె. రెహమాన్ మాట్లాడుతూ, వినోదంతో పాటు సమాజానికి ఉపయోగపడే మంచి సందేశాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. రక్తదానం, మానవత్వం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం వంటి అంశాలను ప్రేక్షకుల హృదయాలకు హత్తుకునేలా చిత్రంలో చూపించనున్నట్లు పేర్కొన్నారు. చిత్ర దర్శకుడు దోమకొండ రాంబాబు మాట్లాడుతూ, 'వీరాభిమాని' కథలో రక్తదానం ప్రధాన ఇతివృత్తంగా ఉన్నప్పటికీ, మానవ సంబంధాలు, సేవాభావం, సమాజం పట్ల బాధ్యత వంటి అనేక అంశాలను కలగలిపి ఆసక్తికరమైన కథనంతో సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలిపారు. ప్రేక్షకులను అలరించడంతో పాటు ఒక మంచి సామాజిక సందేశాన్ని అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,డిప్యూటీ స్పీకర్ బాలు నాయక్, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు,చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. 'వీరాభిమాని' చిత్రం ఘన విజయం సాధించడంతో పాటు రక్తదానంపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని ఆకాంక్షించారు. రక్తదానం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడవచ్చనే సందేశాన్ని సమాజంలో మరింత బలంగా తీసుకెళ్లేందుకు 'వీరాభిమాని' చిత్రం ఒక మంచి ప్రయత్నంగా నిలుస్తుందని చిత్ర బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, కార్యకర్తలు,అభిమానులు, బీసీ నాయకులు దేవరకొండ నరసింహ చారి,సినీ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# సిపి ని కలిసిన అయ్యప్ప శ్రీనివాస్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 18 :** ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యప్ప శ్రీనివాస్, నగరంలోని సిపి కార్యాలయంలో టాప్ 100 పోలీస్ చీఫ్స్ జాబితాలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య కి జాతీయ గుర్తింపు దక్కడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలో శాంతిభద్రతలు, ప్రజల భద్రత, పోలీసు శాఖ అందిస్తున్న సేవలు తదితర అంశాలపై మర్యాదపూర్వకంగా చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్ సేవలు అందించేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా కమిషనర్ వివరించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ చేస్తున్న కృషిని అయ్యప్ప శ్రీనివాస్ అభినందనలు తెలియజేశారు.



# ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దలింగాపూర్ లో పీ హెచ్ సీ . ఆకస్మిక తనిఖీ**



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 18**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో పసుల రవళి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో అని లబ్ధిదారును అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు.

**సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి**

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా ఫార్మసీ, మేల్, ఫిమేల్ వార్డులు పరిశీలించారు. ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ.. రోగులకు సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. పరిశీలనలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు



**సూర్యాపేట / హుజూర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 18.**

పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద బహుజన విప్లవ వీరుడు, గౌడ జాతి ముద్దుబిడ్డ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా మరియు ఘనంగా నిర్వహించారు.?పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పండ్ల హుస్సేన్ గౌడ్, పట్టణ గౌడ యువజన సంఘం అధ్యక్షులు బెల్లంకొండ అమర్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. చారిత్రక నేపథ్యం ఉన్న గొప్ప బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఎలుగెత్తి చాటిన ధీశాలి ఆయన కుల, మతాలకు అతీతంగా ప్రజల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం పాపన్న చేసిన పోరాటాలు నేటి తరానికి శిరోధార్యం. ఆయన చూపిన ధైర్యసాహసాలను, అంకితభావాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి. గౌడ జాతి కీర్తి ప్రతిష్టలను నలుదిశలా చాటిన పాపన్న జయంతి వేడుకలను హుజూర్ నగర్ పట్టణంలో ఇంత ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరం అని కొనియాడారు.పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పండ్ల హుస్సేన్ గౌడ్, పట్టణ గౌడ యువజన సంఘం అధ్యక్షులు బెల్లంకొండ అమర్ గౌడ్ లు మాట్లాడుతూ.. బహుజనుల హక్కుల సాధన కోసం, సమ సమాజ స్థాపన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన చారిత్రక పురుషుడు సర్వాయి పాపన్న, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. గౌడ కుల బంధువు లంతా అన్ని రంగాలలో ఐక్యతతో ముందుకు సాగి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. పాపన్న గొప్పతనాన్ని, ఆయన చేసిన సాహసోపేత పోరాటాలను భావితరాలకు అందించేలా ప్రతి ఏటా ఈ వేడుకలను మరింత ఘనంగా నిర్వహిస్తాము అని తెలిపారు.?ఇతర ప్రముఖ గౌడ వక్తలు నర్సింగ్ వెంకటేశ్వర్లు గౌడ్, బత్తిని ధర్మయ్య, పాలకూరి బాబు గౌడ్, వట్టికూటి జంగమయ్య, కేశగాని నాగేశ్వరరావు గౌడ్ లు మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ కోటల నిర్మాణంలో, వ్యూహాత్మక పోరాటాల్లో చూపిన ప్రతిభ అసాధారణమని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి ప్రభుత్వాలు తగిన గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు.? ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పండ్ల హుస్సేన్ గౌడ్, పట్టణ గౌడ యువజన సంఘం అధ్యక్షులు బెల్లంకొండ అమర్ గౌడ్, మాజీ ఎంపిపి నర్సింగ్ వెంకటేశ్వర్లు, పాలకూరి బాబు గౌడ్, వట్టికూటి జంగమయ్య గౌడ్, కౌన్సిలర్లు వల్లపు దాసు కృష్ణ గౌడ్, బెల్లంకొండ లలిత శ్రీనివాస్ గౌడ్, చెన్నగాని సైదులు గౌడ్, తండు సాయిరాం గౌడ్, దొంతగాని రాజా రమేష్ గౌడ్, పులి గోవింద్ గౌడ్, ప్రముఖ రంగస్థల కళాకారులు బత్తిని దర్మయ్య గౌడ్, నారగోని శంకర్ గౌడ్, కేశగాని నాగేశ్వరావు గౌడ్, గండు అర్జున్ గౌడ్, గండు సతీష్ గౌడ్, తండు వీరయ్య గౌడ్, ఎలక వెంకటేశ్వర్లు గౌడ్, బెల్లంకొండ ఉపేందర్ గౌడ్, నర్సింగ్ సైదులు గౌడ్, పాలకూరి లాలు గౌడ్,అయిల బ్రహ్మం, మేకపోతుల శ్రీనివాస్ గౌడ్, ముంజల రాజేష్ గౌడ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

# దాసిరెడ్డిగూడెం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 381 వ జయంతి వేడుకలు

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 18**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం గ్రామంలో మంగళవారం రోజు బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 381 వ జన్మదిన వేడుకలను దాసిరెడ్డిగూడెం గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను సాధిస్తామని నినాదాలు చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గోల్కొండ ను స్వాధీనం చేసుకుని రైతుల కోసం పోరాడిన తెలంగాణ తొలి స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బొడిగే ఐలయ్య, పెద్ద గౌడు బాలగోని బిక్షపతి, దంతూరి దుర్గయ్య, బంధారపు లింగస్వామి, దంతూరి యాదయ్య, బందారపు రాములు, దంతూరి రాములు, దంతూరి పెద్ద శంకరయ్య, బాలగోని మల్లయ్య, దంతూరి చిన్న శంకరయ్య, బాలగోని సత్తయ్య, దంతూరి మల్లయ్య, గోద అచ్చయ్య, దంతూరి రాములు, దంతూరి పరమేష్, బాలగొని నరసింహ, బొడిగే కృష్ణ స్వామి, బొడిగే బిక్షపతి, దంతూరి యాదగిరి, బాలగోని మధు తదితర గౌడ కులస్తులు సర్దార్ సర్వాయి పాపన్న కు ఘనంగా నివాళులర్పించారు.

# అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 18**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల హక్కులు, స్వేచ్ఛ కోసం పోరాడిన గొప్ప యోధుడిగా చరిత్రలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ ప్రజల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. తన ధైర్యం, నాయకత్వ లక్షణాలు, ప్రజా సంక్షేమం పట్ల అంకితభావంతో నాటి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. అన్యాయాన్ని ఎదిరించి, ఆత్మగౌరవం కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. ఆయన చూపిన ధైర్యం, సమానత్వం, ఆత్మగౌరవం వంటి విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అదనపు కలెక్టర్ అన్నారు. ఆయన జీవిత చరిత్ర, సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న జీవితంపై సామాజిక చైతన్య కళాకారుడు రాజారాం ప్రకాష్ పాడిన పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జి బీసీ సంక్షేమ శాఖ అధికారి మధు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మహనీయుల ఉత్సవ కమిటీ నాయకులు గంధం నాగరాజు, వెంకటేష్, గౌడ సంఘం నాయకులు, ఇతర ప్రజాసంఘాల, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 18:**

తెలంగాణ వీరుడు, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు. బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఔరంగజేబు పాలనకు, మొగలాయిల దౌర్జన్యాలకు ఎదురొడ్డి తెలంగాణ ప్రాంత ప్రజల కోసం పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. బహుజన రాజ్యాధికారం కోసం, సామాజిక సమానత్వం కోసం ఆయన సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.దొరల అరాచకాలను, మొగలాయిల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదురించి అణగారిన వర్గాల హక్కుల కోసం పాపన్న గౌడ్ పోరాడారని పేర్కొన్నారు. ధైర్యం, ఆత్మగౌరవం, ప్రజా సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి



ఆదర్శప్రాయమని అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను, స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా పదాధికారులు, జిల్లా నాయకులు, మండల మరియు పట్టణ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా మామిడి రాజు

**సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి హామీ**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు**

ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిశారు.ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం ఏర్పాటు అంశంతో పాటు వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచులు ప్రస్తావించిన సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైన కొన్ని అభివృద్ధి పనులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం సర్పంచుల ఫోరం అధ్యక్షుడి ఎంపికపై చర్చ జరగగా, ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు పేరును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. సమావేశంలో పాల్గొన్న సర్పంచులంతా చప్పట్లతో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీంతో మామిడి రాజును మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మామిడి రాజును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల ఇల్లంతకుంట ప్యాక్స్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఊట్కూరి వెంకట రమణారెడ్డిని కూడా ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా మామిడి రాజు మాట్లాడుతూ సర్పంచుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. కట్టబెట్టిన పదవిని బాధ్యతతో నిర్వహిస్తానని, తనపైపెట్టుకున్న నమ్మకాన్ని నిలుపుకుంటానని, ఫోరం చైర్మన్ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేకు, సర్పంచులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కాత మల్లేశం, నేరెళ్ల విజయ్‌గౌడ్, బొల్లవేణి మంజుల-రమేశ్, అరుకాల నవీన్, ఒల్లాల రజిత-వెంకటేశం, చింతమడక కళ్యాణ, పందుగ సునిత-తిరుపతి, కాంపెల్లి నాగరాజు, పోతరాజు చంటి, జుట్టు శేఖర్, మేడిపెల్లి భాస్కర్‌రెడ్డి, గొడుగు విఠల్, మీసాల కనకరాజు, సింగిరెడ్డి రచన-వెంకటరెడ్డి, వంచ చంద్రారెడ్డి, ఎం.లావణ్య-రవి, నాయిని నవీన్‌కుమార్, చల్లా నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం స్ఫూర్తిదాయకం

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , ఆగస్టు 18 :**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకమని ఆయన ఆశయాలను అందరం కొనసాగిద్దామని కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సర్వాయి పాపన్న 376 వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అధికారులు, బీసీ, గౌడ సంక్షే సంఘం నాయకులు సర్వాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్మికులకు ఎక్స్ గ్రేషియా, కాటమయ్య రక్షణ కిట్లు అందిస్తున్నట్లు వివరించారు. సంఘం నాయకులతో మాట్లాడుతూ ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.ఐక్యం గా పని చేస్తూ నియోజక వర్గాల వారీగా నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.చదువు, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. తమ సంఘంలో బాలికల చదువుకు పెద్దపీట వేసి వారు ఉన్నత స్థానాల్లో నిలిచేలా కృషి చేయాలన్నారు.ఎక్సైజ్ శాఖ సమన్వయంతో జిల్లాలోని 3412 మంది కల్లుగీత కార్మికులకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కరీంనగర్ 463, మానకొండూర్ 933, చొప్పదండి 975, హుజురాబాద్ 1041 కాటమయ్య సేఫ్టీ కిట్లు అందించినట్లు పేర్కొన్నారు. నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ. జనగాం జిల్లాలో ఆయన నిర్మించిన కోట ఇప్పటికీ బ్రహ్మాండంగా ఉందన్నారు. ఆ మహనీయుడు ఆశయాలను, జీవన విధానం, దూరదృష్టి నేటి తరానికి తెలియజేయాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాపన్నలాంటి వీరులు అన్ని వర్గాలకు స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో డీఆర్ఓ స్వామి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్



ప్రకాష్, వివిధ శాఖల అధికారులు, తెలంగాణ గౌడ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పడాల స్వామి, గౌడ్ పులి ఆంజనేయులు గౌడ్ , పడాల అజయ్ గౌడ్, దూలం అంజన్న గౌడ్, తాళ్లపల్లి ఎల్లగౌడ్, మాచర్ల ఆంజనేయులు గౌడ్ , బుర్ర ముత్తయ్య గౌడ్, సాగర్ గౌడ్ నరసయ్య గౌడ్, రాజు గౌడ్, రమేష్ గౌడ్,మహిళా నాయకులు సుజాత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మొగిలి గ్రామంలో ఘనంగా అన్నాభావు సాఠే జయంతి



తానూర్ మండలం మొగలి గ్రామంలో లోక్‌షాహీర్ అన్నాభావు సాఠే 106వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి,ముఖ్య అతిథిగా మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావు పాల్గొని జెండా ఆవిష్కరించారు, స్థానిక నాయకులతో కలిసి సాఠే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, సభలో నేతలు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన సాహిత్యం ద్వారా అన్నాభావు సాఠె తెచ్చిన సామాజిక చైతన్యం, అణగారిన వర్గాలకు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉషా-దర్శన్, ఉపసర్పంచ్ నితిన్ జాదవ్,మాజి ఎంపీటీసీ లక్ష్మణ్,మాజి సర్పంచ్ పుండలిక్, నాయకులు శాదుల్, సాయినాథ్,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

మీడియా టుడే
బుధవారం, ఆగస్టు 19, 2026

## గన్నేరువరం పీహెచ్‌సీ పనులు వేగవంతం చేయాలి

### -ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 18 :**
కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) భవన నిర్మాణ పనులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భవనంలోని అన్ని గదులను పరిశీలించి, నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వైద్య మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గన్నేరువరం మండల ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్మిస్తున్న నూతన పీహెచ్‌సీ భవనాన్ని అన్ని సౌకర్యాలతో పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీ అందుబాటులోకి వస్తే మండల ప్రజలకు స్థానికంగానే మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. వైద్యులు, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భవన నిర్మాణం చేపట్టాలని అన్నారు.
ఎమ్మెల్యే వెంట జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రాజగోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి కృష్ణ, కొమ్మెర రవీందర్ రెడ్డి, పరిపూర్ణచారి, తిరుపతి తదితరులు ఉన్నారు.

## సిద్దాపూర్ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన (డిటిడిఓ):



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 18):**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోగల సిద్దాపూర్ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను మంగళవారం డిటిడిఓ ఆకస్మికంగా తనకే చేశారు. ఈ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రత ఆహార నాణ్యత పరిశీలించారు. ఈ సందర్భంగా డి టి డి ఓ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ఉపాధ్యాయుల సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించి, పాఠశాలలో సమస్యలను విద్యార్థులకు అందుతున్న భోజనం మెనూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్ ను పరిశీలించారు. పాఠశాల మరమ్మత్తులను గురించి ఉపాధ్యాయులు డిటిడిఓ తెలుపగా ఈ విషయమై డీఈఓ గారికి తెలిపి పనులు ప్రారంభించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## భువనగిరి నల్లగొండ ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతలను , పూడ్చి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్

### బిజెపి వలిగొండ మండల శాఖ డిమాండ్ చేస్తూ రోడ్డు పై ధర్నా





మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 18
భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో గుంతల మాయమైన రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలని మండల కేంద్రంలో ధర్నా నిర్వహించడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి వెంట లోతైన గుంటలు ఏర్పడి, ప్రజలు, ప్రయాణికులు ప్రమాదాలకి గురవుతున్నారని. అందుకు తక్షణమే స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులతో మాట్లాడి రోడ్డు మీద పడిన గుంటలను వెంటనే పనులు చేపట్టాలని, లేనియెడల సంబంధిత శాఖ అధికారుల కార్యాలయాల వద్ద భారతీయ జనతా పార్టీ ముట్టడి చేపడుతుందని, అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూడా ముట్టడిస్తామని వారు ఎమ్మెల్యేకి, స్థానిక అధికారులను హెచ్చరించారు. తక్షణమే ఈ రోడ్డుపై ఏర్పడిన గుంటలను పూడ్చని యెడల భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ తరఫున పెద్ద కార్యక్రమాన్ని తీసుకొని అడుగడుగునా ఎమ్మెల్యేని అడ్డుకుంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, సీనియర్ నాయకులు నాయకులు బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, ముందు నరసింహ రాస వెంకట్, బచ్చు శ్రీనివాస్, పాక పుల్లయ్య, బొడిగే ఆనంద్, కందుల తానేషా, రావుల పద్మారెడ్డి, మండల పదాధికారులు మందుల నాగరాజు, రంజిత్ రెడ్డి, దయాకర్, వెంకటేష్, శ్రీనివాస్, మహేష్, మండల నాయకులు వెంకటేష్, ఎర్రబోలు జంగయ్య, దంతూరి అరుణ్ కుమార్, మత్స్యగిరి, అశోక్, లింగస్వామి వివిధ గ్రామాల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ఎంఆర్ కార్మికుల వేతనాల్లో కోత విధించొద్దు

### ఏఐసీటీయూ జిల్లా కోశాధికారి ఎండీ మాషుక్ డిమాండ్

### హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయం ఎదుట ఎన్ఎంఆర్ కార్మికుల ఆందోళన --

### కమిషనర్‌కు వినతిపత్రం



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 18(మీడియా టుడే న్యూస్ )**
నర్సంపేట మున్సిపాలిటీలో 1989 నుంచి వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికులను యథావిధిగా కొనసాగించాలని, వారి వేతనాల్లో ఎలాంటి కోత విధించవద్దని ఏఐసీటీయూ జిల్లా కోశాధికారి ఎండీ మాషుక్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) కార్యాలయం ఎదుట ఎన్ఎంఆర్ కార్మికులు ఆందోళన చేపట్టారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండీ మాషుక్ మాట్లాడుతూ.. జీవో నంబర్ 1181ను తీసుకొచ్చి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వర్తించే విధంగా ఎన్ఎంఆర్ కార్మికుల వేతనాల్లో కోత విధించేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు. అలా చేస్తే 1989 నుంచి పనిచేస్తున్న కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ఎంఆర్ కార్మికులను అదే హోదాలో కొనసాగిస్తూ ప్రస్తుతం అందుతున్న వేతనాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దీర్ఘకాలంగా సేవలందిస్తున్న ఎన్ఎంఆర్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్, గోనెల శ్రీను, ఎం. చంద్రమోహన్, రామ్‌రెడ్డి, సరిత, శ్రీధర్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కల్తీ నెయ్యిని తయారుచేసే విక్రయించే కేంద్రాలపై

# 'హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్' H-FAST భారీ దాడులు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 18:**
హైదరాబాద్ నగరవ్యాప్తంగా అక్రమంగా నెయ్యిని తయారుచేసే మరియు విక్రయించే కేంద్రాలపై, ఫుడ్ సేఫ్టీ (ఆహార భద్రత) శాఖతో సమన్వయం చేసుకుంటూ కమిషనర్ టాస్క్ ఫోర్స్‌కు చెందిన 'హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్' (ఎ-ఖీూూ) ప్రత్యేక తనిఖీలను నిర్వహించింది. ఈ తనిఖీల్లో భాగంగా 39 తయారీ కేంద్రాలు మరియు 91 విక్రయ కేంద్రాలతో సహా మొత్తం 130 సంస్థలను అధికారులు పరిశీలించారు. పామాయిల్, వనస్పతి, స్కిమ్డ్ మిల్క్ పౌడర్, స్టార్చ్ మరియు కృత్రిమ నెయ్యి ఫ్లేవర్లను ఉపయోగించి పెద్ద ఎత్తున కల్తీ జరుగుతున్నట్లు గుర్తించారు అధికారులు. ఈ కల్తీ ఉత్పత్తులను "100% స్వచ్ఛమైన నెయ్యి," "ప్రీమియం నెయ్యి," "ఫార్మ్ ఫ్రెష్ నెయ్యి" మరియు "సహజమైన నెయ్యి"గా తప్పుదోవ పట్టించేలా విక్రయిస్తున్నారు అని అధికారులు తెలిపారు. అధికారులు సుమారు 36 టన్నుల కల్తీ నెయ్యి మరియు ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 25.5 టన్నుల కల్తీ నెయ్యి, 8.7 టన్నుల క్రీమ్, 1,200 లీటర్ల పామాయిల్, 600 లీటర్ల వనస్పతి, కృత్రిమ నెయ్యి ఫ్లేవర్లు మరియు 30 కిలోల స్టార్చ్ ఉన్నాయి. ప్రయోగశాల పరీక్షల కోసం నమూనాలను సేకరించారు, అలాగే తదుపరి చట్టపరమైన చర్యల కోసం స్వాధీనం చేసుకున్న సరుకును ఆహార భద్రతా అధికారులకు అప్పగించారు. 10% నుండి 40% వరకు కల్తీ స్థాయిలు కలిగిన ఈ నెయ్యిని రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, స్వీట్ తయారీదారులు, బేకరీలు, క్యాటరర్లు, డైరీ షాపులు మరియు ఆయుర్వేద దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు, అలాగే పూజలు/దీపారాధన కోసం కూడా ఉపయోగిస్తున్నట్లు విచారణలో తేలింది. తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయ పదార్థాలను ఉపయోగించి ఈ ఉత్పత్తులను తయారు చేసి, అధిక లాభాల కోసం అసలైన నెయ్యిగా విక్రయిస్తున్నారు అన్నారు. కల్తీ నెయ్యిలో అనధికృత నూనెలు మరియు రసాయన సంకలితాలను (ఎష్ట్రవఎఱఝుశ్రీ ఖఎఎఱఅజవం) వాడటం వల్ల గుండె సంబంధిత, జీర్ణకోశ, కాలేయ మరియు మూత్రపిండాల సమస్యలు వంటి తీవ్రమైన ఆరోగ్య ముప్పులు తలెత్తవచ్చు. వినియోగదారులు పేరున్న మరియు లైసెన్స్ కలిగిన విక్రేతల వద్ద మాత్రమే పాల ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, అలాగే ఖీూూ× లైసెన్స్ వివరాలు, తయారీదారు సమాచారం, బ్యాచ్ నంబర్ మరియు తయారీ/గడువు తేదీలను సరిచూసుకోవాలని సూచించడమైనది. ఆహార కల్తీ లేదా అపరిశుభ్రమైన ఆహార తయారీపై అనుమానం ఉంటే, 'డయల్ 112' లేదా ఎ-ఖీూూ హెల్ప్‌లైన్ నంబర్ 8712661212 ద్వారా సమాచారం అందించాలని ప్రజలను కోరుతున్నాము. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని అన్నారు. హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్ ఐజ్రూ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ (ఖూూ) ఆధ్వర్యంలో, ఎ-ఖీూూ ఇన్‌స్పెక్టర్లు ఎన్. రంజిత్ కుమార్ గౌడ్ మరియు ఎం. అంజయ్య, అలాగే ఎస్.ఐ.లు రమ్య, అభిలాష్, శంకర్, కృష్ణ మరియు అఖిల్ ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో బీజేపీ వైఖరికి నిరసనగా భారీ ర్యాలీ

### కుల వివక్షకు వ్యతిరేకంగా నినాదాలు



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, ఆగస్టు 18.**
ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన వేదికను 'శుద్ధీకరణ' పేరుతో గంగాజలంతో శుభ్రం చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉత్తరాఖండ్‌లో చోటుచేసుకున్న ఈ ఘటనను నిరసిస్తూ సంగారెడ్డిలో కాంగ్రెస్ నాయకులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కుల, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. ఈ ఘటనపై కాంగ్రెస్ నిరసనకు సంబంధించిన వార్త స్థానికంగా ఇప్పటికే విస్తృతంగా ప్రచురితమైంది. కాంగ్రెస్ ఎస్సీ సెల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గంగేరి శ్రీహరి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన ర్యాలీ ఐబీ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు కొనసాగింది. ఏఐసీసీ అబ్జర్వర్ దీపక్ రాథోర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, నేరెళ్ల శారద, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, దుద్దిళ్ల శ్రీనివాస్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు బీజేపీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలోని మహాత్మా జ్యోతిబా పూలే, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దేశ ఐక్యత, సమగ్రత, సామాజిక సౌహార్దం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు ప్రకటించారు. నిరసనలో మాట్లాడిన ఏఐసీసీ అబ్జర్వర్ దీపక్ రాథోర్ బీజేపీ నేతలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చంద్రుడిపైకి మనిషి వెళ్తున్న ఆధునిక కాలంలో కూడా దళితుల పట్ల వివక్ష చూపడం సిగ్గుచేటని అన్నారు. ఖర్గే దళితుడు కావడం వల్లే ఆయన ప్రసంగించిన వేదికను శుద్ధి చేశారంటూ ఆరోపించారు. కులం, మతం పేరుతో సమాజంలో విభజనలు సృష్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సామరస్యం కొనసాగించడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అయితే వేదిక శుద్ధీకరణ కార్యక్రమంతో బీజేపీకి సంబంధం లేదని కేంద్ర మంత్రి జేపీ నడ్డా రాజ్యసభలో పేర్కొన్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. ఈ ఘటన దురదృష్టకరమని, దీనిపై విచారణ జరుపుతామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విద్యార్థులు, యువత, వివిధ వర్గాల ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారని దీపక్ రాథోర్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు సమాజంలో ఐక్యత, సౌహార్దం, సామరస్యం నెలకొనేలా ఆయన కృషి చేస్తున్నారని అన్నారు. దేశంలో సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపికపై ఉత్కంఠ,**
ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న 'సంఘటన్ సృజన్' కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియపై కూడా దీపక్ రాథోర్ కీలక ప్రకటన చేశారు. జిల్లా అధ్యక్షుడి ఎంపిక కోసం నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఇంకా ఐదు నుంచి ఏడు రోజుల పాటు జిల్లాలో పర్యటించి పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకుంటామని, అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖర్గే వేదిక శుద్ధీకరణ అంశంపై నిరసనతో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియపై ఏఐసీసీ పరిశీలకుడి ప్రకటన చేయడంతో సంగారెడ్డి కాంగ్రెస్‌లో రాజకీయ చర్చ మరింత వేడెక్కింది.

# సైబర్‌సిటీ సర్కిల్ విద్యుత్ మౌలిక వసతుల బలోపేతంలో మరో ముందడుగు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 18:**
విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో టీజీఎస్‌పీడీసీఎల్ చేపడుతున్న మౌలిక వసతుల బలోపేత కార్యక్రమంలో భాగంగా సైబర్‌సిటీ సర్కిల్ పరిధిలోని 33/11 కేవీ ఖైత్లాపూర్ సబ్‌స్టేషన్‌లో 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 12.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను విజయవంతంగా ఛార్జ్ చేశారు. విద్యుత్ లోడ్ పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ సామర్థ్య పెంపు కార్యక్రమాన్ని చేపట్టారు. ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెరగడంతో సబ్‌స్టేషన్‌పై ఉన్న లోడ్ సమర్థవంతంగా నిర్వహించబడటంతో పాటు భవిష్యత్ విద్యుత్ అవసరాలను కూడా తీర్చేందుకు వీలు కలుగుతుంది. ఈ సామర్థ్య పెంపు ద్వారా న్యూ 4వ ఫేజ్, అంబేద్కర్ నగర్, ఆంజనేయనగర్, మూసాపేట్, కూకట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్, ఖైత్లాపూర్, సఫ్దర్ నగర్ ప్రాంతాల వినియోగదారులు ప్రత్యక్షంగా లబ్ధి పొందనున్నారు. ముఖ్యంగా పీక్ లోడ్ సమయాల్లో వోల్టేజ్ మెరుగుదల ,విద్యుత్ అంతరాయాల తగ్గింపు, విశ్వసనీయ విద్యుత్ సరఫరా వంటి ప్రయోజనాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమాన్ని సీఈ (ఆర్ఆర్ జోన్) ఎల్. పాండ్యా పర్యవేక్షించగా, ఎస్ఈ (ఆపరేషన్) సైబర్‌సిటీ టి. చంద్రశేఖర్, డీఈ (ఆపరేషన్) కొండాపూర్ ఆర్. శ్యామ్ కుమార్, డీఈ (లైన్స్) సైబర్‌సిటీ రవి కుమార్, డీఈ (ట్రాన్స్‌ఫార్మర్స్) ఆర్ఆర్ జోన్ హైమనంద తదితర అధికారులు పాల్గొన్నారు. సంబంధిత ఏడీఈలు, ఏఈలు మరియు సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీజీఎస్‌పీడీసీఎల్ సంస్థ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత ఆధునీకరించేందుకు, సబ్‌స్టేషన్లు మరియు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని దశలవారీగా పెంచుతూ రాష్ట్రవ్యాప్తంగా మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు.

మీడియా టుడే
బుధవారం, ఆగస్టు 19, 2026

## ఓపెన్ స్కూల్ ద్వారా విద్య కొనసాగించే అవకాశం సద్వినియోగం చేసుకోవాలి



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 18**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ ప్రవేశాలపై రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి ఎస్. రాజు మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కోఆర్డినేటర్ ఎ. వరప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ కరుణాకర్, డీఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఈఓ ఎస్. రాజు మాట్లాడుతూ, వివిధ కారణాల వల్ల సాధారణ పాఠశాలలు, కళాశాలల్లో విద్యను కొనసాగించలేకపోయిన వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ చక్కటి ప్రత్యామ్నాయ విద్యా అవకాశాన్ని కల్పిస్తోందని తెలిపారు. విద్యాభ్యాసాన్ని మధ్యలో నిలిపివేసిన వారు, ఉద్యోగులు, గృహిణులు, ఇతర కారణాలతో రెగ్యులర్ విద్యను కొనసాగించలేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.టాస్ ద్వారా టెన్త్, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశం పొందే అవకాశం ఉందని, అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఓపెన్ స్కూల్ విద్యపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.విద్యను మధ్యలో నిలిపివేసిన వారికి తిరిగి చదువుకునే అవకాశం కల్పించడమే కాకుండా, తమ విద్యార్హతలను పెంచుకునేందుకు టాస్ ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

## సాంకేతిక విద్యాశాఖను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

**యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలని ఆలోచనను ఉపసంహరించుకోవాలి....**

**పాలిటెక్నిక్ విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను రద్దు చేయాలి...**

**శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి..ఏఐఎస్ఎఫ్...**



**నిజామాబాదు ఆగస్టు 18 (మీడియా టుడే ప్రతినిధి):**

నిజామాబాద్ జిల్లాలోనిపాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో వీలినం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని, పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య అనేది పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించే ఒక ప్రత్యేక వ్యవస్థ అనే ఆయన పేర్కొన్నారు దీనిని శక్తి శాఖలో కలపటం వలన విద్య వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు ప్రభుత్వ కళాశాలలు ప్రైవేట్ పరం అయితే పేద మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో కూడిన డిప్లమా విద్య అందకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పేద విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య ప్రభుత్వాలు అందుబాటులో ఉంచాలి గాని పేద విద్యార్థులను మరింత విద్యకు దూరం చేసే కుట్రలకు పూనుకుంటుందనీ ఆయన అన్నారు.పాలిటెక్నిక్ కళాశాలను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 97 ను ఉప సవరించుకోవాలన్నారు రాష్ట్రంలో సాంకేతిక విద్యా మండలిని విశ్వవిద్యాలయంగా అప్గ్రేడ్ చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించడంతో అందుకు మంత్రివర్గం ఉప సంఘం పచ్చ జెండా ఊపింది కొత్తగా కానీ ఆ తర్వాత కొత్తగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు ఐటీ పరిశ్రమలు శాఖ పరిధిలో నడుస్తున్న ఈ యూనివర్సిటీని సాంకేతిక విద్యా శాఖ పరిధిలోకి తెస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆ దిశగా ముందడుగు పడలేదు తాజాగా ఐటిఐలు ఏటీసీలు పాలిటెక్నిక్ కళాశాల ను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చేర్చాలని సర్కార్ నిర్వహించింది దీంతో ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖతో ఆటలాడుతుందని, ఇలాంటి నిర్ణయాలను వెనుక తీసుకోవాలని ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీ ద్వారా విద్యార్థులు కార్మికులుగా మారే అవకాశం ఉందని, వేలాదిమంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసి పాలిటెక్నిక్ కళాశాలలో జాయిన్ అవుతే నేడు ప్రభుత్వం తీసుకువచ్చిన నిర్ణయాన్ని చూసి విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని, లక్షలాదిమంది విద్యార్థులు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో చదువుతున్నారని ప్రభుత్వం వారికి అధిక సదుపాయాలు కల్పించి అధ్యాపకులు భర్తీ, ల్యాబ్ల ఆధునికరణ వర్క్ షాపులు నిర్వహణ హాస్టల్ అభివృద్ధి చేయాలి కానీ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్ ఆలోచన చేయడం సరికాదని,తక్షణమే ఈ ఆలోచనను ఉపసంహరించుకోవాలని లేని ఎడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యుడు కిషార్, జిల్లా నాయకులు అజేష్,రామ్ చరణ్,నీరజ్, నాగేష్,శివ పవన్, కిషోర్,భాను,విష్ణు మహేందర్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## మేట్‌గావ్ టోల్ ప్లాజా సమీపంలో రోడ్డు ప్రమాదం

**భైంసా ఆగస్టు 18 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



మాటేగాం టోల్ ప్లాజా సమీపంలో మంగళవారం రోడ్డు ప్రమాదంచోటుచేసుకుంది. భైంసా నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న టా01ఖా6750 నంబర్ గల ఆర్టీసీ బస్సు.ు+18 8137 నంబర్ గల ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది.ఎస్సై సుప్రియ వివరాలు ప్రకారం. ఆర్టీసీ బస్సు డ్రైవర్ పోతన్న, వయసు 39 సంవత్సరాలు భైంసా నుంచి నిర్మల్ వైపు వెళ్తుండగా.అదే మార్గంలో మాటేగాం గ్రామానికి చెందిన చెందిన పాత తుకారాం ద్విచక్ర వాహనంపై నడుపుతున్న ఈ క్రమంలో బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో తుకారాంకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం అనంతరం గాయపడిన తుకారాంకు అవసరమైన వైద్య సహాయం అందించామని అన్నారు. ఘటనపై సంబంధిత వివరాలు సేకరించి, చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కొండపల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్376వ, జయంతి



**నేలకొండపల్లి ఆగస్టు 18 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి మండల కేంద్రంలో"జై గౌడ"మండల కమిటీ అధ్యక్షులు:కాసాని సతీష్ గౌడ్,కార్యదర్శు బొమ్మగాని పుల్లయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్376వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమకారుడు కాసాని నాగేశ్వరావు గౌడ్.పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం మొగలాలు నిర్బంధ పరిపాలనలో ఉన్న కాలంలో మొగలల ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతంలోని భూస్వాములు,జమీందారులు, జాగీదారులు ప్రజలపై వివిధ పేర్లతో పన్నులు వేస్తూ వారిని అనేక రకాల ఇబ్బందులకు, కష్టాలకు,అనిసివేతలకు గురి చేస్తున్న పాలకులను చూసి పాలకులు ప్రజలను వేధిస్తున్న వేధింపులకు వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్వయంగా గ్రామీణ ప్రాంతాలలోని బహుజన,నిమ్న కులాల వారిని చేరదీసి వారితో ఒక సైన్యమును నిర్మించి, వారికి యుద్ధం నైపుణ్యాలతో పాటు గేరెల్లా యుద్ద విద్యలను కూడా నేర్పి వారిలో ఆత్మ ధైర్యాన్ని నింపి వారిచేత ఆనాటి పాలకులైన మొగలల పైన, గ్రామీణ ప్రాంతంలో ప్రజలను పన్నుల పేరుతో వివిధ రకాలుగా వేధిస్తున్న భూస్వాముల, జమీందారుల, జాగేదారుల పైన కూడా తిరుగుబాటు చేయించి, ఖిల్లాసపూర్ కోట తో పాటు 12 కోటాలను నిర్మించడమే కాకుండా12వేల సైన్యమును తయారుచేసి అంతిమంగా గోల్కొండ నవాబుపై యుద్ధమును ప్రకటించి గోల్కొండ కోటను జయించినాడని తెలిపినారు, ఈ విషయమును చూసిన మొఘలలు భూపాములతో, జమీందారులతో కుమ్మక్కై వారితో అనేక కుట్రాలు చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను అంతం అందించిన తెలిపినారు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యొక్క స్ఫూర్తితో ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీలు స్వతంత్రతనుఅలవర్చుకోవాలనితెలిపినారు.ఈకార్యక్రమం లో జర్రిపోతుల సత్యనారాయణ గౌడ్ బండి పుష్పలతపగిడికత్తుల ఈదయ్యపుట్ట సత్యనారాయణ గౌడ్, పగటికత్తుల నాగేశ్వరావు తాత హనుమంతరావు గౌడ్ కాసాని లింగయ్య గౌడ్ మల్లారపు నరసింహారావు గౌడ్ ఎడవల్లి హుస్సేన్ గౌడ్ బొమ్మగాని మధు గౌడ్ పొన్నగాని రాం భాస్కర్ గౌడ్ మేకపోతుల సురేష్ గౌడ్ మేకపత్ర రోషయ్య గౌడగుణగంటి రామ్మూర్తి గౌడ్ రాములన్న యాదవ్ కుమ్మరి కుంట్ల సైదులు నయా బ్రాహ్మణ్ గుండెపొంగు శ్రీకాంత్
తదితరులు పాల్గొన్నారు

## దేవాలయాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**బీజేపీ ఎండోమెంట్ సెల్ నూతన నియామకాలు**

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 18:**

భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో ఎండోమెంట్ సెల్ నూతన నియామక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎండోమెంట్ సెల్ కన్వీనర్ సూర్య ప్రకాష్, కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లాలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలు, డివిజన్లు, వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, సభ్యులను ఎండోమెంట్ సెల్‌లో నూతనంగా నియమించారు. నూతనంగా నియమితులైన సభ్యులకు నాయకులు నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులు తమ తమ ప్రాంతాల్లోని దేవాలయాల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఆలయాల అభివృద్ధి, దేవాదాయ ఆస్తుల పరిరక్షణ, భక్తుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు.తెలంగాణలోని దేవాలయాల పరిరక్షణ, అభివృద్ధికి కృషి చేయడంతో పాటు సనాతన ధర్మం, హిందూ ఆధ్యాత్మిక సంప్రదాయాలు, ఆలయ సంస్కృతిని కాపాడేందుకు బీజేపీ ఎండోమెంట్ సెల్ మరింత విస్తృతంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రతి ఆలయానికి సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, రాష్ట్ర ఎండోమెంట్ సెల్ జాయింట్ కన్వీనర్ కవిత రెడ్డి, మెదక్



కంటెస్టెంట్ పంజా విజయ్, మెదక్ జిల్లా ఎండోమెంట్ సెల్ కో-కన్వీనర్లు ప్రసాద్, నవీన్, జాయింట్ కన్వీనర్లు నరేంద్ర, నవీన్, కృష్ణ, రాజేశ్వరి తదితరులు పాల్గొని నూతనంగా నియమితులైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలకు తెలియజేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 18:**

బహుజన నాయకుడు, పోరాట యోధుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలకు తెలిసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు.మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకుని మెదక్ పట్టణంలోని పసుపులేరు ఒడ్డున రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ అధికారులు, బీసీ కుల సంఘాలు, ఇతర కుల సంఘాల నాయకుల సమక్షంలో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లా కవులు, కళాకారులకు నిలయంగా ఉందని పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను సమగ్రంగా రచించి పుస్తక రూపంలో భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.అణగారిన వర్గాలు, శ్రమజీవుల కష్టాన్ని దోచుకునే వారిని ఎదిరించి పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కలెక్టర్ కొనియాడారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజల్లో చైతన్యాన్ని నింపిన ఈ పోరాట యోధుని గాథలు ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఉపేందర్, బీసీ వెల్ఫేర్ సహాయ అధికారి గంగా కిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్, బీసీ కుల సంఘాల ప్రతినిధులు దామోదర్ గౌడ్, జనార్దన్ గౌడ్, కృష్ణ గౌడ్, చింతకింది కృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, ఇతర కుల సంఘాల ప్రతినిధులు, బీసీ సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, కార్మిక పోరాటాల ద్వారా సోషలిజం సాధిస్తాం

**కరీంనగర్ పట్టణంలో జరిగే ఏఐటీయుసి తెలంగాణ రాష్ట్ర 4వ,మహాసభలను**

**సెప్టెంబర్ 6, 7, 8 తేదీలలో జరిగే మహాసభలను విజయవంతం చేయండి**

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. బాల నరసింహ**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 18):**

ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గ సమావేశం,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బిజ్జా శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు, ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 సెప్టెంబర్ 6 నుండి 8 వరకు కరీంనగర్లో రాష్ట్ర మహాసభలు జరుగు కార్మికులు, కార్మిక శ్రేయోభిలాషులు అభిమానులు సానుభూతిపరులు నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుండి కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, 1886 సంవత్సరం అమెరికాలోని చికగో నగరంలో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి,8 గంటల వినోదానికై సాగిన పోరాటాలు ఉద్యమాల ద్వారా చరిత్రాత్మకమైన సమ్మె 18 గంటల పనిని రద్దుచేసి, 8 గంటల పని దినాన్ని మే 1న సమ్మెపై దాడులు దౌర్జన్యాలు చేసి ఎన్ని మంది కార్మిక నాయకుల పోరాటాలలో అమరులు కాగా, వేలాదిమంది కార్మికులు రక్త తర్పణ చేశారు, వారి ఫలితంగా 8 గంటల పని దినం అమలు అయ్యి, ప్రపంచ కార్మికులకు పోరాట తత్వాన్ని రగిలిచ్చి నేటికీ కార్మికుల పోరాటాల ఉద్యమాల ద్వారా కార్మికుల రక్తంతో తడిచిన ఎర్రజెండా యావత్తు ప్రపంచంలో రెపరెపలాడుతూ పోరాడ తత్వాన్ని గుండెల నిండా నింపుకున్న ఎర్రజెండా నీడలో కార్మిక రాజ్యాలు ఏర్పాటు లోకానికి మార్గదర్శకత్వం వహిస్తున్నాయి భవిష్యత్తులో కార్మిక రాజ్యం వస్తుంది,1952 వరకు కార్మికులు ఐక్యంగా రాజకీయాలకు అతీతంగా పోరాటాలు, ఉద్యమాల చేస్తూ బ్రిటిష్ ప్రభుత్వం మెడల్వంచి 1923లో ప్రమాద నష్టపరిహార చట్టం, 1926లో ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసుకొని చట్టం, వేతనాల చెల్లింపు చట్టం 1936, పారిశ్రామిక వివాదాల చట్టం 1947, కనీస వేతనాల చట్టం 1948, ఫ్యాక్టరీల చట్టం 1948, ఈఎస్ఐ చట్టం 1948, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం 1996, హక్కు చట్టం 2005, ఉపాధి హామీ చట్టం 2005, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక చట్టాలను దేశంలోనే మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ పోరాటాల ద్వారా అనేక చట్టాలను సాధించిన ఘనత దక్కిందని ఏఐటీయూసీకి దక్కిందన్నారు,మారేడు శివశంకర్ ఏఐటియుసి నాగర్కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలలో భాగంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్పొరేట్లకు మేలు చేస్తుంది, ఇప్పటికే భారత దేశ కార్మిక రంగం బి ఎం ఎస్ మినహా ఇతర అన్ని కార్మిక సంఘాల ఐక్యంగా పోరాటాలు చేస్తుందని, 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను పునరుద్దావించాలని 28 సార్లు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు చేసిన కేంద్ర ప్రభుత్వం దున్నపోతుపై వర్షం పడ్డట్లు వ్యవహరిస్తుందని అన్నారు,కార్మికుల హక్కుల సాధనకై కరీంనగర్ పట్టణంలో జరిగే మహాసభలను జయప్రదం చేయండి అని నాగర్కర్నూల్ జిల్లా కార్మికులందరికీ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాగర్కర్నూల్ జిల్లా సహాయ కార్యదర్శి మాడుగుల నరసింహ, బండి లక్ష్మీపతి, ఉప ప్రధాన కార్యదర్శి తుమ్మల శివుడు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, చిన్నపాగ శ్రీనివాసులు, శేఖర్, మధు, ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో, ఆటో యూనియన్ నాయకులు దేశమోని సైదులు, హమాలి యూనియన్ జిల్లా నాయకులు ఆరు యాదయ్య, తిరుపతమ్మ జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు,

## పదోన్నతిపై వెళుతున్న దీపకు ఘన సన్మానం



**మీడియా టుడే ఆగస్టు 18 త్రిపురారం ( నల్లగొండ జిల్లా బ్యూరో)**
త్రిపురారం మండల ఏఎస్ఓగా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొందిన దీపకు మంగళవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఎస్ఓగా విధులు నిర్వహించేందుకు వెళుతున్న సందర్భంగా తహసీల్దార్ గాజుల ప్రమీలతో పాటు కార్యాలయ సిబ్బంది ఆమెను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సిబ్బంది దీపకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త బాధ్యతల్లోనూ మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రేణుక, అనిల్, జూనియర్ అసిస్టెంట్లు అనిత, ముత్యమమ్మ, రేణుక, లక్ష్మి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో 'ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' జాతీయ సదస్సు

**ఈ సదస్సు కు తెలంగాణ గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్**

**శుక్లా ను ఆహ్వానించిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 18:**
హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో ఆగస్టు 21 సాయంత్రం జరగనున్న 'ప్రెస్ క్లబ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' జాతీయ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని తెలంగాణ గౌరవనీయులైన గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లాను హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆహ్వానించింది.మంగళవారం నాడు, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల నేతృత్వంలోని ప్రతినిధి బృందం లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసింది. జాతీయ స్థాయిలో మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లు, అలాగే పాత్రికేయుల పాత్ర మరియు బాధ్యతలపై స్ఫూర్తిదాయకమైన మరియు దిశానిర్దేశం చేసే సందేశాన్ని ఇవ్వాలని ఈ బృందం గవర్నర్‌ను కోరింది.రెండు రోజుల పాటు జరిగే ఈ జాతీయ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ పాత్రికేయులు పాల్గొంటారని భావిస్తున్నారు.

## ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్స్ బహుకరణ



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 18:**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం,వెల్లంకి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి ప్రాథమిక పాఠశాలకు రెండు కంప్యూటర్లను ఒక ప్రింటరును బహుకరించారు.ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ సర్పంచ్ ఇడెం రాధ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులందరూ కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు శిథిలావస్థలో ఉన్న గదుల స్థానంలో కొత్త గదులను ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేయించాలని కోరారు.మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుంటామని, అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గదుల స్థానంలో రెండు అదనపు గదులను ఎమ్మెల్యే సహకారంతో తీసుకువస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎ ఎ పి సి చైర్ పర్సన్ పులగం సులోచన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి,ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి ఉయ్యాల బిక్షమయ్య, మందుగుల వెంకటయ్యఇడెం స్వరూప సేవా ట్రస్ట్ చైర్మన్ ఇడెం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దులు,నాయకులు గంజినర్సింహ,భాస్కర్,చక్రపాణి,గోషిక కొండల్ రెడ్డి,కనుత్తాల భాస్కర్ రెడ్డి,ఎడ్ల సంజీవ రెడ్డి,రుద్ర వెంకటేష్,మిరియాల నరేశ్,మిరియాల వెంకటేష్,గోధుమల సోమప్ప మరియు తదితరులు పాల్గొన్నారు.

## బానిస సంకెళ్లను తెంచిన బహుజన వీరుడు.. పొనుగోడులో మిన్నంటిన సర్వాయి పాపన్న జయంతి సంబరాలు

**మీడియా టుడే గ్రదేపల్లి ఆగస్టు 18:**



ఈరోజు గరీడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారం వైపు నడిపించిన మహనీయుడు పాపన్న గౌడ్ అన్నారు. తాడిత పీడిత కులాల ప్రజలను చైతన్యం చేస్తూ బానిస బ్రతుకులు నుంచి విముక్తి కోసం పోరాటం చేసిన గొప్ప ఘనుడన్నారు. అలనాటి కాలంలోనే మొఘలాయి అరాచకాన్ని ఎదిరించి పోరాడిన యోధుడని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే గొంతుకగా ఉండాలని నేటి యువతకు ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నేలపట్ల వెంకటేశ్వర్లు గౌడ్ , బత్తిని సైదులు గౌడ్, బత్తిని మహేష్ గౌడ్, చామకూరి అంజి గౌడ్, పొలంపల్లి సైదులు గౌడ్, పొలంపల్లి అంజి గౌడ్, అనంతు కర్ణాకర్ గౌడ్, చామకూరి మహేష్ గౌడ్, కానుగు గురుస్వామి గౌడ్, నేలపట్ల సుదర్శన్ గౌడ్, అనంతు వెంకన్న గౌడ్,నేలపట్ల సైదులు గౌడ్, కానుగు శివ గౌడ్, చిత్తలూరి శ్రీను గౌడ్, అనంతు మల్లయ్య గౌడ్,విరమళ్ళ వెంకటేష్ గౌడ్, అనంతు సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి

**రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లపై నిరంతర నిఘా కొనసాగించాలి**

**సీసీ కెమెరాల ఏర్పాటు, బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలి**

**మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

**మెదక్, ఆగస్టు 18:** వార్షిక తనిఖీల్లో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మంగళవారం హవెలిఘనాపూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది కిట్‌ను పరిశీలించడంతో పాటు స్టేషన్ నిర్వహణ, నేరాల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు.ఫ్ఐఆర్‌ల నమోదు, స్టేషన్ డైరీలు, రౌడీ, సస్పెక్ట్ షీట్లు, బీట్ బుక్స్, సీజ్‌డ్ ప్రాపర్టీ రికార్డులు, వారెంట్ల అమలు, సీసీటీఎన్ఎస్, ఈ–సాక్ష్య నమోదు తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో కేసుల పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా నాణ్యమైన, పారదర్శకమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలతో పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన సహాయం అందించాలని ఎస్పీ సూచించారు. వ్యాపార సంస్థలు, దుకాణాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి అంశాలపై ప్రతి గ్రామంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా యువత డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు .రౌడీషీటర్లు, సస్పెక్ట్‌ల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగించాలని, నేరాల నియంత్రణకు బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఎస్పీ ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ.. బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విధుల నిర్వహణతో పాటు సిబ్బంది వ్యక్తిగత సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ తనిఖీలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐలు





కృష్ణమూర్తి, సందీప్‌రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్ఫూర్తి-సేవ స్ఫూర్తి అవార్డు తో ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ





**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 18.**
నిజామాబాద్ నగరంలోని ఖలీల్ వాడి రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో మంగళవారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాస్ఫూర్తి అవార్డ్స్--2026 కార్యక్రమం సేవాభావానికి, మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. సమాజం కోసం ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా నిరంతరం సేవలందిస్తున్న సేవామూర్తులను గుర్తించి గౌరవించాలనే మహోన్నత సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన వివిధ రంగాల్లో నిస్వార్థంగా సేవలందిస్తున్న దాదాపు 30 మంది సేవామూర్తులను గుర్తించి సేవాస్ఫూర్తి అవార్డులతో సత్కరించారు. వారి సేవలను సమాజం ముందు పరిచయం చేయడంతో పాటు, మరెందరో యవత సేవా మార్గంలో అడుగులు వేయడానికి ఈ కార్యక్రమం స్ఫూర్తిగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ కూరగాయల ఉమారాణి, నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి.ప్రకాష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా నగర మేయర్ కూరగాయల ఉమారాణి మాట్లాడుతూ... తమ కోసం కాకుండా సమాజం కోసం జీవించే సేవామూర్తులను గుర్తించి గౌరవించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.సేవ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదని, అది సమాజం పట్ల మన బాధ్యతను చాటే విలువ అని పేర్కొన్నారు.ఆ విలువను యువతలో పెంపొందించే దిశగా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఏసీపి ప్రకాష్ మాట్లాడుతూ...యువత దేశానికి వెన్నెముక లాంటిదని, ఆ యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత మరింత బలపడితే సమాజంలో ఎన్నో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని అన్నారు. యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ,అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చోట అండగా నిలుస్తున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు.వివిధ కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందిసాంస్కృతిక ప్రదర్శనలతో పాటు సేవామూర్తుల సత్కారం యువతలో మానవత్వం, సేవాభావం, సామాజిక బాధ్యత పట్ల మరింత చైతన్యాన్ని కలిగించింది.ఇందూరు యువత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకురి సాయిబాబు మాట్లాడుతూ... ఆపదలో ఉన్నవారికి అండగా..ఆకలితో ఉన్నవారికి అన్నంగా ఆపన్నులకు ఆత్మీయతగా అవసరమైన చోట సేవా హస్తంగా నిలవడమే ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యమని తెలిపారు.అనంతరం గైనీ గంగారం మాట్లాడుతూ... సేవను ఒక బాధ్యతగా, మానవత్వాన్ని ఒక విలువగా భావిస్తూ సంస్థ నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఈ సేవాస్ఫూర్తి అవార్డ్స్ మరింత బలాన్ని,కొత్త స్ఫూర్తిని అందించాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇందూరు యువత ప్రధాన కార్యదర్శి వాల బాలకిషన్ మద్ది గంగాధర్, రచర్ల రాజేష్ శర్మ,కొండా నాగేందర్,సుజాత , దారం గంగాధర్, పుష్పవతి,సుధాకర్ సంస్థ కార్యవర్గ సభ్యులు,మరియు కాకతీయ కళాశాల , ఎస్.ఎస్.ఆర్ కళాశాల,సత్య వొకేషనల్ కళాశాల,ఇందూరు డిఫెన్స్ అకాడమీ, హోలీ మేరీ హైస్కూల్, విశ్వవికాస్ హైస్కూల్,విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సేవాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 18**
వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుంచి ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి వన మహోత్సవం, పంట మార్పిడి, పింఛన్ల దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు వన మహోత్సవం లక్ష్యంలో 60 శాతం మేర పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన ప్రాంతాల్లో ఫార్మ్ పాండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పంటల మార్పిడిపై పై రైతులకు అవగాహన కల్పించాలిఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు ఉండే అవకాశం ఉన్నందున రైతుల్లో పంటల మార్పిడిపై విస్తృత అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల వేరుశెనగ, మినుములు, ఆముదం తదితర ఆరుతడి పంటలను సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ రూపొందించిన కరపత్రాలను ప్రతి రైతుకు, ప్రతి ఇంటికి చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా పంటల ఎంపిక చేసుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు.అర్హులైన వారు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలిపింఛన్లకు అర్హులైన దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన వారు ఆగస్టు 31వ తేదీలోగా సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకునేలా



విస్తృతంగా అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పర్యవేక్షిస్తూ అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సర్వాయి పాపన్న స్ఫూర్తితో కష్టజీవుల రాజ్యం కోసం పోరాటం చేద్దాం

**ఎర్ర రవీందర్ భావండ్ల పల్లి బాలరాజు -యాదాద్రి భువనగిరి జిల్లా**



**మీడియా టుడే,ఆగస్టు 18: రామన్నపేట,ప్రతినిధి**
సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి సందర్భంగా స్థానిక సుభాష్ సెంటర్లో పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర రవీందర్ జిల్లా సహాయ కార్యదర్శి భావనల పెల్లి బాలరాజు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో కష్టజీవుల రాజ్యం కోసం పోరాటం చేయాలని మాట్లాడినారు పాపన్న విగ్రహం ట్యాంకుబండు పై ఏర్పాటు చేయాలని 10 సంవత్సరాల నుండి కేజీ కేఎస్ సుదీర్ఘంగా పోరాటం చేసిన ఫలితంగా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అదేవిధంగా కల్లుగీత కార్మికుల సమస్యలు పెండింగ్ ఎక్స్గ్రేషియా సహకార సంఘాలకు 6000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని అర్హులైన వారందరికీ మోటర్ బైక్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ మండల అధ్యక్షులు కునూరు మల్లేశం,మండల కోశాధికారి మునుకుంట్ల లెనిన్ కునూరు శ్రీనివాస్ కొండ మల్లేశ, కంభంపాటి శ్రీనివాస్,బాలగోని నరసింహ,గంగపురంయాదయ్య,బోయపల్లి మలింగయ్య,ఎ ర్ర మహాలింగం,చెరుకు శివరాజా, గోపగోని శంకరయ్య, కునూరు నరసింహ,గుండు లింగయ్య,ఆకిటి యాదయ్య, ఎర్ర మల్లేశం, వీరమల్ల ముత్తయ్య, గోపగోని నరసింహ, గోపగోని సహదేవు వీరమల్ల శివకుమార్, శంకర్,గోపగోని గోపాల్, ఆకిటి స్వామి,కొత్త మల్లేశం,బావుండపల్లి సత్యం,కల్లూరి మల్లేశం, వీరమల్ల లింగస్వామి, కునూరు సుధాకర్,కొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# హాప్సిగూడ భారత్ పెట్రోల్ బంక్‌లో కస్టమర్లకు అవమానాలు!

**డబ్బులు తీసుకునే దాకా ఓ మాట.. టాయిలెట్ అడిగితే మరో మాట!**

**టాయిలెట్ ఉన్నా తాళం ఎందుకు? అత్యవసరంలో కస్టమర్లకు దిక్కేది?**

**కస్టమర్లపై యాజమాన్యం ఆగ్రహం.. అధికారులు ఏం చేస్తున్నారని నిలదీత!**

**డబ్బులు తీసుకునే బంక్‌కు కనీస సౌకర్యాలు కల్పించే బాధ్యత లేదా?**





**ఉప్పల్, ఆగస్టు 18 (మీడియా టుడే ప్రతినిధి):** హాప్సిగూడ భారత్ పెట్రోల్ బంక్‌కు వచ్చిన ఓ కస్టమర్‌కు అత్యవసరంగా టాయిలెట్ అవసరం ఏర్పడింది. టాయిలెట్ ఉన్నప్పటికీ తాళం వేసి ఉండటంతో ఉపయోగించుకునేందుకు అనుమతి కోరగా.. సిబ్బంది తాళం తీయలేదని కస్టమర్ ఆరోపించారు. అత్యవసర పరిస్థితిని చెప్పినా అనుమతి ఇవ్వకపోవడంతో కస్టమర్ ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం ఆగ్రహంగా స్పందించిందని, దీంతో అక్కడి కస్టమర్లు కూడా అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. కస్టమర్ల నుంచి డబ్బులు తీసుకునే బంక్‌లో కనీస టాయిలెట్ సౌకర్యం ఎందుకు అందుబాటులో ఉండదని? అంటూ వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారుల పరిస్థితి ఏమిటని నిలదీస్తున్నారు. బంక్‌లో టాయిలెట్‌కు తాళం వేసి ఉంచినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని కస్టమర్లు ప్రశ్నిస్తున్నారు. అధికారులు తనిఖీలు చేస్తున్నారా? లేక ఫిర్యాదుల కోసం ఎదురుచూస్తున్నారా? అని నిలదీస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బంక్‌లోని సౌకర్యాలను పరిశీలించి, కస్టమర్లకు టాయిలెట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# ములుగు జిల్లా కలెక్టర్ బోర్కాడే హేమంత్, ఐ.ఏ.ఎస్. గారిని సన్మానం



**తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్**

ములుగు జిల్లా ఆగస్టు18(మీడియా టుడే)ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ బోర్కాడే హేమంత్, ఐ.ఏ.ఎస్. గారిని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ు+హూం) ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ నెల 16వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు మరియు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గార్ల చేతుల మీదుగా ములుగు జిల్లా ఉమ్మడి సమీకృత కార్యాలయాల భవనం (×ఱూజ) ప్రారంభోత్సవం, అలాగే రాష్ట్ర పంచాయతీరాజ్ రోడ్ల పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ శ్రీ బోర్కాడే హేమంత్, ఐ.ఏ.ఎస్. గారికి తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా శాఖ పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం. సంపత్ రావు గారు కలెక్టర్‌ను సన్మానించారు. అదేవిధంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ సి.హెచ్. మహేందర్ గారిని కూడా జిల్లా అధ్యక్షులు శ్రీ ఎం. సంపత్ రావు గారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ు+హూం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల జీవన్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ కొమరయ్య, ఉపాధ్యక్షులు శ్రీమతి కే. శిరీష, శ్రీ విజయ భాస్కర్, శ్రీ ఏ. రాజ్ కుమార్, శ్రీ బి. యశ్వంత్, జాయింట్ సెక్రెటరీలు శ్రీ రఫీక్, శ్రీమతి శైలజ, శ్రీ డి. రాజు, శ్రీ రహీముద్దీన్, అలాగే శ్రీమతి ప్రేమలత, శ్రీ ధర్మానాయక్, శ్రీ కృపాకర్, శ్రీ సంజీవ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో ప్రమాదం మిషన్‌లో పడి చిటికెన వేలు తెగిన వ్యక్తి

**ఎల్లాయిగూడెం గ్రామంలో ఘటన.. 108 సిబ్బంది పైలట్ నాగరాజు,**

**ఈ ఎం టి అనిత సకాలంలో స్పందించి ఆసుపత్రికి తరలింపు**



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 18 మీడియా టుడే న్యూస్** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన మద్దోజు వెంకన్న (52) వృత్తిరీత్యా పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు దూగడ పట్టే మిషన్‌లో వేలు పడింది. ఈ ప్రమాదంలో ఆయన చిటికెన వేలు తీవ్రంగా గాయపడి తెగిపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది పైలట్ వైనాల నాగరాజు, ఈఎంటీ అనిత సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వెంకన్నకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వెంకన్నను 108 అంబులెన్స్‌లో సమీప ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించి బాధితుడికి వైద్య సహాయం అందించిన 108 సిబ్బందిని స్థానికులు అభినందించారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి,నివాళులర్పించిన బీజేపీ



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 18.**

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోదులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ ప్రభుత్వ దాస్య శృంకలాల నుండి భారతావనికి స్వేచ్ఛ వాయువులు లభించాలంటే పోరాటమే శరణ్యమని సుభాష్ చంద్రబోస్ గారు భావించారని స్వతహాగా ఐపీఎస్ ఆఫీసర్ అయిన సుభాష్ చంద్రబోస్ గారు మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రం ఇస్తాననే నినాదంతో స్వాతంత్ర కాంక్షతో రగిలిపోతున్న భారతీయులను ఏకంచేసి ఆంగ్లేయ ప్రభుత్వానికి సమాంతరంగా ఆజాద్ హిందూ ఫౌజు ఏర్పాటు చేసి ఆంగ్లేయులతో పోరాటం చేయడం జరిగిందని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రపంచ దేశాల మద్దతు కూడగట్టుకొని ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా సుభాష్ చంద్రబోస్ గారు కొనసాగిస్తున్న పోరాటాలతోపాటు మహాత్మా గాంధీ నేతృత్వంలోని అహిం సాయుత ఆందోళనలకు ఆంగ్లేయులుదిగివచ్చి దేశానికి స్వాతంత్రం ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో అగ్రగణ్య నేతగా ఫాదర్ ఆఫ్ ద నేషన్ గా కీర్తించబడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి మరణానికి సంబంధించిన రహస్యాలను దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులోకి తీసుకురాలేకపోయిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు అధికారంలోకి వచ్చిన తర్వాత వారి రహస్య మరణం మరణం మిస్టరీ పై ప్రత్యేక కమిషన్ వేశారని వారి చరిత్రకు సంబంధించిన పత్రాలను పబ్లిక్ డొమైన్లోకి తీసుకువచ్చి ఆ మహనీయునికి తగిన గౌరవం కల్పించిందని పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు పి.శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు భాశెట్టి శ్రీనివాసులు జిల్లా కార్యదర్శి కృష్ణ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాసులు 26వ వార్డు కౌన్సిలర్ విజయ్ సాగర్ మైనార్టీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీల్ ద్వారపోగు నారాయణ మాజీ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ పట్టణ కార్యదర్శి చిన్న రాయుడు వెంకటేష్ నాయక్ కంటెస్టెంట్ కౌన్సిలర్లు గంధం బాల పేరు గోపీనాథ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కిరాయి సర్టిఫికెట్లతో ఫార్మసీలు నడిపితే చర్యలు తప్పవు

**సర్టిఫికెట్ ఎవరిది? ఫార్మసీలో ఉంటున్నది ఎవరు? మందులు ఇస్తున్నది ఎవరు?**

**కిరాయి సర్టిఫికెట్ల దందాకు అడ్డుకట్ట వేయాలి - డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు నిరంతరం తనిఖీలు నిర్వహించాలి**

**తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్**



**ములుగు జిల్లా ఆగస్టు18(మీడియా టుడే)**

ఫార్మసిస్టుల సర్టిఫికెట్లను కిరాయికి తీసుకుని ఫార్మసీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్న సందర్భాల్లో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్ కోరారు. ఫార్మసీ లైసెన్స్‌లో నమోదైన ఫార్మసిస్టు వాస్తవంగా ఆ ఫార్మసీలో విధులు నిర్వహిస్తున్నారా? సర్టిఫికెట్ ఇచ్చిన వ్యక్తి నిజంగానే షాపులో అందుబాటులో ఉంటున్నారా? రోగులకు మందులు అందిస్తున్నది నమోదిత ఫార్మసిస్టేనా? అనే అంశాలను అధికారులు తనిఖీల సమయంలో స్పష్టంగా పరిశీలించాలని ఆయన అన్నారు.

**"సర్టిఫికెట్ మాత్రమే సరిపోదు.. వృత్తిపరమైన బాధ్యత కూడా ఉండాలి"**

కేవలం ఫార్మసిస్టు సర్టిఫికెట్‌ను ఉపయోగించుకుని ఫార్మసీ నిర్వహించే విధానం నిబంధనలకు విరుద్ధంగా ఉంటే, అలాంటి వ్యవహారాలను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని నరేష్ కోరారు. తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారికంగా ఫార్మసీల తనిఖీలు, నిబంధనల అమలు పర్యవేక్షణను నిర్వహిస్తోంది. తనిఖీల్లో నమోదిత ఫార్మసిస్టు లేకుండా ప్రిస్క్రిప్షన్ మందులు అందించడం వంటి ఉల్లంఘనలను కూడా గుర్తించి చర్యలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి.

**"సర్టిఫికెట్ ఎవరిది? షాపులో ఫార్మసిస్టు ఉన్నాడా?**

మందులు ఇచ్చేది ఫార్మసిస్టేనా?" అనే మూడు ప్రశ్నలకు ప్రతి ఫార్మసీలో స్పష్టమైన సమాధానం ఉండేలా తనిఖీలు జరగాలని ఆయన అన్నారు.

**డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల తనిఖీలు మరింత పటిష్టం కావాలి**

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల ప్రధాన బాధ్యతల్లో భాగంగా ఫార్మసీల్లో నిబంధనల అమలును పరిశీలించడం, ఉల్లంఘనలను గుర్తించడం, అవసరమైనప్పుడు చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని నరేష్ పేర్కొన్నారు. అందువల్ల తనిఖీలు కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా, నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరారు. తెలంగాణ ఐజూూ అధికారిక తనిఖీ విధానాల్లో ఫార్మసీ లైసెన్స్, సంస్థ వివరాలు, నిబంధనల అనుసరణ తదితర అంశాలను పరిశీలించే చెక్‌లిస్టులు కూడా ఉన్నాయి. ఫార్మసిస్టులే ఫార్మసీలను నిర్వహించేలా ప్రోత్సహించాలిఫార్మసీ విద్యను అభ్యసించిన వారు కేవలం సర్టిఫికెట్‌ను కిరాయికి ఇవ్వకుండా, తమ అర్హతను ఉపయోగించుకుని స్వయంగా ఫార్మసీలు నిర్వహించేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రోత్సహిం చాలని నరేష్ అన్నారు. తోటి ఫార్మసిస్టుకు అన్యాయం జరుగుతున్నప్పుడు "నాకెందుకులే.. నా సర్టిఫికెట్ నేను చూసుకుంటా" అనే ధోరణి కాకుండా, ఫార్మసిస్టులందరూ ఐక్యంగా నిలబడి వృత్తి గౌరవాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. "సర్టిఫికెట్ కిరాయికి కాదు.. స్వావలంబనకు. ఫార్మసిస్టు పేరు లైసెన్స్‌లో మాత్రమే కాదు..ఫార్మసీలో వృత్తిపరమైన బాధ్యతలోనూ కనిపించాలి."అని తెలంగాణ రాష్ట్ర ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్ స్పష్టం చేశారు.

# నీటి లభ్యతకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాలి

**రైతు వేదికల ద్వారా ప్రత్యామ్నాయ పంటలపై విస్తృత అవగాహన కల్పించాలి**

**రైతుల సమస్యలు, సూచనలను స్వయంగా అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్**

**సమస్యల పరిష్కారంలో స్పష్టమైన పురోగతి ఉండాలి -జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**




**ములుగు జిల్లా ఆగస్టు18(మీడియా టుడే)**

నీటి లభ్యతకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణపై రైతులు దృష్టి సారించాలని, రైతు వేదికల ద్వారా ప్రత్యామ్నాయ పంటలపై అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని, సమస్యల పరిష్కారంలో స్పష్టమైన పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నీటిపారుదల, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో సంయుక్త సలహా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, సాగునీటి లభ్యత, పంటల సాగు పరిస్థితి, ప్రత్యామ్నాయ పంటలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా రైతులతో మాట్లాడి ఆయా మండలాలు, గ్రామాల్లో నెలకొన్న వ్యవసాయ పరిస్థితులు, సాగునీటి సమస్యలు, పంటల సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రత్యామ్నాయ పంటలపై వారి అభిప్రాయాలు, సలహాలు, సూచనలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తెలిపిన ప్రతి అంశాన్ని అధికారులు నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో అత్యధిక శాతం ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నందున రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు ఒకే వేదికపై చర్చించడం ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలకు సరైన పరిష్కార మార్గాలను గుర్తించవచ్చన్నారు. మే నెల నుంచే ఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు పరిస్థితులపై రైతులకు రైతు వేదికలు, ప్రచార మాధ్యమాల ద్వారా నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నీటి లభ్యతను అంచనా వేసుకోకుండా పంటలు సాగు చేసి రైతులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆగస్టు నెలలో జిల్లాలో వర్షపాతం తీవ్రంగా తగ్గిందని కలెక్టర్ తెలిపారు. జిల్లా మొత్తంగా సాధారణ వర్షపాతం 218 మిల్లీమీటర్లు నమోదు కావాల్సి ఉండగా 83 మిల్లీమీటర్లు మాత్రమే నమోదై, సుమారు 62 శాతం వర్షపాతం లోటు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రస్తుత పరిస్థితులను రైతులు గమనించి నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. రైతులు పూర్తిగా వరి పంటపైనే ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కొంత విస్తీర్ణంలో వరి సాగు చేస్తూనే మిగతా భూముల్లో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను చేపట్టడం ద్వారా వర్షాభావ పరిస్థితుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఆయా ప్రాంతాల నేల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను బట్టి ఏయే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవచ్చనే అంశంపై రైతులకు పూర్తి సమాచారం అందించాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అన్ని రైతు వేదికల్లో వ్యవసాయ విస్తరణ అధికారులతో సమావేశాలు నిర్వహించి, రైతులకు అనుకూలమైన పంటలు, సాగు విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఉద్యానవన పంటల సాగుకు అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి రైతులకు తగిన సాంకేతిక సలహాలు అందించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలు, ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత ఉన్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న సాగునీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. చెరువులు, కుంటల్లో పూడికతీత, వి బి జి రామ్ జి పథకం ద్వారా చేపట్టగల నీటి సంరక్షణ పనులను పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులు సమావేశంలో ప్రస్తావించిన సమస్యల్లో జిల్లా స్థాయిలో పరిష్కరించగల అంశాలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారం కావాల్సిన అంశాలను సంబంధిత ఉన్నతాధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి సమస్యకు సంబంధించి ఏ స్థాయిలో చర్యలు తీసుకోవాల్సి ఉందో స్పష్టంగా గుర్తించాలని అధికారులకు సూచించారు. రైతులు, ప్రజాప్రతి నిధులు, అధికారుల మధ్య నిరంతర సమన్వయం ఉండేందుకు తరచూ సమావేశాలను నిర్వహిస్తామని తెలిపారు. సమావేశాల్లో కేవలం సమస్యలను ప్రస్తావించడం కాకుండా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సాధించిన పురోగతిని కూడా సమీక్షించాలని పేర్కొన్నారు. ప్రతి సమావేశానికి అధికారులు స్పష్టమైన పురోగతి నివేదికతో హాజరు కావాలని, పరిష్కారమైన సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అంశాలు, తీసుకున్న చర్యల వివరాలను అందించాలని ఆదేశించారు. సమావేశాలు ఫలితాల ఆధారంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్పు కనిపించినప్పుడే వాటికి సార్థకత ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఉన్న వర్షపాతం లోటును రైతులు గుర్తించి పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై సానుకూలంగా ఆలోచించాలని కలెక్టర్ కోరారు. ప్రజాప్రతినిధులు కూడా తమ పరిధిలోని రైతులకు వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల అవసరం, నీటి పొదుపు అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు పండించిన వరితో పాటు ఇతర పంటలకు కూడా అవసరమైన సమయంలో ప్రభుత్వ పరంగా సహకారం అందేలా చర్యలు ఉంటాయని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, సమ్మయ్య, ఆత్మ కమిటీ జిల్లా చైర్మన్ రఘు, డివిజన్ చైర్మన్లు రవీందర్ రెడ్డి, అరుణ, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నో యువర్ రైట్స్ సొసైటీ హైదరాబాద్

### విధులకు హాజరు కాకపోవడం, స్వయంగా రిలీవింగ్ ఆర్డర్లు జారీ చేయడం, నోషనల్ ప్రమోషన్లపై అధికారిక రికార్డుల్లో కీలక అంశాలు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 18:**
వి. ఆనందరావు, డిప్యూటీ ఫుడ్ కంట్రోలర్ (ఖీూజ) సేవా వ్యవహారాలు, విధులకు హాజరు కాకపోవడం, స్వయంగా రిలీవింగ్ ఆర్డర్లు జారీ చేయడం, ఎక్స్‌ట్రార్డినరీ లీవ్ (జు.ా.ా.) మరియు నోషనల్ ప్రమోషన్లకు సంబంధించిన అంశాలపై స్వతంత్ర విజిలెన్స్ మరియు శాఖాపరమైన విచారణ జరపాలని 'నో యువర్ రైట్స్ సొసైటీ' Know Your Rights Society డిమాండ్ చేసింది.నో యువర్ రైట్స్ సొసైటీ తరఫున 25.07.2026న వి.ఆనందరావు నియామకం, విధుల్లో చేరిక, ప్రమోషన్లు, నోషనల్ ప్రమోషన్లు, సర్వీస్ క్లెయిమ్స్, విధులకు గైర్హాజరు, స్వయంగా రిలీవింగ్, జు.ా.ా. మరియు సంబంధిత న్యాయపరమైన వ్యవహారాలపై ఫిర్యాదు/ప్రతినిధిత్వం సమర్పించబడింది.దీనిపై Institute of Preventive Medicine (IPM), Rc.No.3371/Vig/IPM/2026, తేదీ 18.08.2026 ద్వారా ఇచ్చిన అధికారిక సమాధానంలో పలు కీలక అంశాలను శాఖ స్వయంగా నమోదు చేసింది.అధికారిక రికార్డు ప్రకారం, వి. ఆనందరావును 2022 సెప్టెంబర్‌లో గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌గా కరీంనగర్ జిల్లాకు పోస్టింగ్ ఇవ్వగా, ఆ ఉత్తర్వులను ఆయన నివాస చిరునామాకు పంపించారు. అయితే ఆయన విధుల్లో చేరలేదని శాఖ పేర్కొంది.అంతేకాకుండా, ఒక సందర్భంలో ఆయన ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా స్వయంగా రిలీవింగ్ ఆర్డర్లు జారీ చేసినట్లు శాఖ అధికారికంగా పేర్కొంది.అదేవిధంగా, 20.09.2022 నుండి 19.09.2024 వరకు Extraordinary Leave (E.O.L.) మంజూరు చేయబడినప్పటికీ, ఆ కాలంలో ఆయన విధులకు హాజరు కాలేదని అధికారిక ఉత్తర్వులో పేర్కొనబడింది.ఇంకా ముఖ్యంగా, శాఖ రికార్డులో గతంలో కమీషనర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో, నోషనల్ ప్రమోషన్ ఇచ్చిన సందర్భాల్లో కూడా సంబంధిత వ్యక్తి విధుల్లో చేరకపోవడంతో ఆయన "ఖఎంఎశీఅఇఅస్త్ర టతీశీఎ ఎఙఎ" చేస్తున్నారని పేర్కొన్న విషయం నమోదు చేయబడింది.అలాగే, సంబంధిత స్పీకింగ్ ఆర్డర్ అనంతరం ఆయన ఎటువంటి సెలవుకు దరఖాస్తు చేయలేదని కూడా తాజా అధికారిక లేఖలో పేర్కొన్నారు.అయితే, నోషనల్ ప్రమోషన్లు హైకోర్టు ఆదేశాలు మరియు అమల్లో ఉన్న నిబంధనలకు అనుగుణంగా అప్పటి మరియు ప్రస్తుత కమిషనర్లచే జారీ చేయబడినట్లు శాఖ స్పష్టం చేసింది.'నో యువర్ రైట్స్ సొసైటీ' హైకోర్టు నోషనల్ ప్రమోషన్‌ను చట్టవిరుద్ధమని ఆదేశించిందని ఎక్కడా పేర్కొనడం లేదు. కోర్టు ఆదేశాల అమలు ఒక అంశం కాగా, విధులకు హాజరు కాకపోవడం, స్వయంగా రిలీవింగ్ ఆర్డర్లు జారీ చేయడం, సంబంధిత వాస్తవాలను వెల్లడించకపోవడం వంటి సేవా ప్రవర్తనపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారా లేదా అనేది మరో ప్రత్యేక అంశం.అధికారిక రికార్డు ప్రకారం, వి. ఆనందరావుకు 08.05.2018 నుండి Assistant Food Controller>± నోషనల్ ప్రమోషన్ మంజూరు చేయబడింది. అనంతరం 14.11.2025 తేదీన జారీ చేసిన స్పీకింగ్ ఆర్డర్‌లో, 31.03.2017 నుండి Assistant Food Controllerగా పరిగణించాలన్న ఆయన అభ్యర్థన సాధ్యం కాదని పేర్కొనబడింది.లిస్వతంత్ర విచారణ అవసరమయ్యే ప్రశ్నలులినో యువర్ రైట్స్ సొసైటీ క్రింది అంశాలపై స్పష్టత కోరుతోంది:(1): విధులకు పలుమార్లు హాజరు కానందుకు ఎటువంటి శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు?(2): ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా స్వయంగా రిలీవింగ్ ఆర్డర్ జారీ చేసిన అంశంపై ఏ చర్య తీసుకున్నారు?(3): 20.09.2022 నుండి 19.09.2024 వరకు జు.ా.ా. మంజూరు చేసిన పరిస్థితులు ఏమిటి?(4): సంబంధిత వాస్తవాలను "ంబజూాజూతీవంంవఎ" చేసినట్లు అధికారిక రికార్డులో పేర్కొన్న అంశంపై శాఖాపరమైన విచారణ జరిగిందా?(5): తదుపరి నోషనల్ ప్రమోషన్లు మరియు ఇతర సర్వీస్ ప్రయోజనాలు మంజూరు చేసే ముందు హాజరు, సెలవు, రిలీవింగ్ మరియు సర్వీస్ రికార్డులను పూర్తిగా పరిశీలించారా?(6): అప్పటి కమిషనర్ "ఖఎంఎశీఅఇఅస్త్ర టతీశీఎ ఎఙఎ" అని ప్రభుత్వానికి నివేదించిన తర్వాత తీసుకున్న చర్యలు ఏమిటి?(7): ఈ వివాదాస్పద సేవా వ్యవహారాల కారణంగా ఏదైనా జీతం, సీనియారిటీ, పెన్షన్ లేదా ఇతర సర్వీస్ ప్రయోజనాలు లభించాయా అనే అంశంపై స్వతంత్రంగా పరిశీలన జరిగిందా?.'నో యువర్ రైట్స్ సొసైటీ' స్పష్టం చేస్తోంది: ఈ ప్రశ్నలు సంబంధిత అధికారిని ముందుగానే దోషిగా నిర్ధారించడానికి కావు. అధికారిక రికార్డుల్లో నమోదైన తీవ్రమైన అంశాలపై పారదర్శకమైన మరియు స్వతంత్ర విచారణ జరగాలని మాత్రమే ాశీఎఅఏఎ కోరుతోంది.ప్రభుత్వ సేవలో విధులకు హాజరు, సెలవు, రిలీవింగ్, ప్రమోషన్ మరియు సర్వీస్ ప్రయోజనాలకు సంబంధించి ఒకే విధమైన నిబంధనలు అందరికీ సమానంగా అమలు కావాలి.అందువల్ల, ఈ మొత్తం వ్యవహారంపై స్వతంత్ర విజిలెన్స్/శాఖాపరమైన విచారణ జరిపి, దాని ఫలితాలను ప్రజలకు వెల్లడించాలని 'నో యువర్ రైట్స్ సొసైటీ' డిమాండ్ చేస్తోంది.

# ఏటూరునాగారంలోతెలంగాణ ఉద్యమకారుల అత్యవసర సమావేశం

### కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరిపై తీవ్ర ఆగ్రహం



**ములుగు జిల్లా ఏటూరునాగారం ఆగష్టు18(మీడియా టుడే)**
ఏటూరునాగారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం మండల అధ్యక్షుడు శ్రీ సప్పిడి రాంనర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ములుగు జిల్లా ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ పోరిక గోవింద్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.బిఈ సందర్భంగా గోవింద్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల త్యాగాల పునాదులపైనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని గుర్తుచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గొప్ప ఉద్యమకారుడు, స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణం తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బిప్రజల గుండెల్లో నిలిచిన గొప్ప ఉద్యమ నాయకుడైన పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతించకపోవడం వారి నిరంకుశ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని, లేకపోతే ప్రజల తీవ్ర ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.బిఉద్యమకారులను అవమానించడమే ఈ ప్రభుత్వ విధానమా అని ప్రశ్నిస్తూ.. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిపై పోరాడేందుకు తెలంగాణ ఉద్యమకారులు మళ్లీ ఉద్యమిస్తారని స్పష్టం చేశారు.బిఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యమకారులు ములుగు జిల్లా ఉద్యమకారుల సంఘం గౌరవాధ్యక్షులు సర్దార్ పాషా, జిల్లా నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కునూరు అశోక్ గౌడ్, తాడూరి రఘు, మాదరి రామయ్య, మాదరి చంద్రమౌళి, గడదాసు సునీల్ కుమార్, కాళ్ల రామకృష్ణ, ఎం. సతీష్, శిల్ప సమ్మయ్య, గోస్కుల రాంబాబు, మందపల్లి చంద్రం, తాళ్లపల్లి మోహన్, రత్నం నర్సింగరావు, దడగల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులపై అధికారుల సంయుక్త సమీక్ష

### బిఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

### ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు.



**ములుగు జిల్లా ఏటూరునాగారం ఆగష్టు18(మీడియా టుడే)**
ములుగు జిల్లాలో ఎల్‌నినో ప్రభావం, రానున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులను అప్రమత్తం చేయడంతో పాటు వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై నీటిపారుదల, వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో సంయుక్త సమీక్ష సమావేశం నిర్వహించారు..తెలంగాణ రాష్ట్ర పంచాయ తీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బోర్కాడే సహదేవ్ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలు, చెరువులు, ప్రాజెక్టులు, నీటి కాలువలు, చెరువు తూములు, మత్తడులు తదితర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో, రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేసుకునేలా అవగాహన కల్పించాలని నిర్ణయించారు..ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టే విధంగా ఇంటి కుంటలు, పంట కుంటలు, గ్రామ కుంటలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణతో పాటు అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు..చిటమట రఘు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని అన్నారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలైన మొక్కజొన్న, జొన్న, వేరుశెనగ, మినుములు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పుదినుసులు వంటి పంటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా లాభపడేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు..వర్షాలు సమృద్ధిగా లేకపోతే వరి, మిర్చి, పత్తి వంటి అధిక నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయే అవకాశం ఉందని, బోర్లు, విద్యుత్ మోటార్ల ద్వారా కూడా సాగునీరు అందించలేని పరిస్థితి ఏర్పడితే రైతులు పెట్టిన పెట్టుబడులను కోల్పోయే ప్రమాదం ఉందని చిటమట రఘు తెలిపారు...అందుకే రైతులకు ముందస్తు అవగాహన కల్పించేందుకు ఇలాంటి సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు..ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతులకు ముందస్తు అవగాహన కల్పిస్తున్న మంత్రి సీతక్క గారికి, జిల్లా కలెక్టర్ సహదేవ్ జోర్కాడే గారికి చిటమట రఘు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, గుమ్మడి సోమయ్య, ములుగు ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఏటూరునాగారం ఆత్మ కమిటీ చైర్మన్ కర్ల అరుణ, వివిధ శాఖల అధికారులు, అన్ని మండలాల రైతులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మునిపంపుల దళిత కాలనీలో రాచకాల్వ సమస్యను పరిష్కరించాలి

### ఇండ్ల మధ్య నుంచి మురికి నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు విషసర్పాల సంచారం

### ఇరిగేషన్ అధికారులు చొరవ చూపాలి

### సిపిఎం మండల కార్యదర్శి, గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే , ఆగస్టు 18: రామన్నపేట,ప్రతినిధి**
మునిపంపుల గ్రామంలోని దళిత కాలనీలో ఇండ్ల మధ్య నుంచి ప్రవహిస్తున్న రాచకాల్వ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో కాలనీని పరిశీలించడం జరిగింది.కాల్వలో మురికి నీరు నిలిచి దుర్గంధం వెదజల్లడంతో పాటు, విషసర్పాలు,ఇతర విషపురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.మురికి నీటి కారణంగా కాలనీ ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని వారు తెలిపారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి,గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కాలనీ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ అధికారులు రాచకాల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు.కాల్వకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలని,మురికి నీరు సక్రమంగా ప్రవహించేలా స్లాబ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు.కాల్వ సమస్యను వెంటనే పరిష్కరించి దుర్గంధం,దోమలు, విషసర్పాల బెడద నుంచి కాలనీ ప్రజలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే ఇటువంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్,వార్డు సభ్యులు గంటెపాక శ్రీను, బూడిద నర్సింహా,నాయకులు తొలుపునూరి చంద్రశేఖర్,బూడిద బిక్షం, ఉంద్రాతి నర్సింహా,ఎండీ మైనొద్దీన్,జోగుల శ్రీనివాస్, గునుగుంట్ల సత్యనారాయణ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే ఆగస్టు18**
విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం మల్హర్ మండలంలోని కెజిబివి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థినుల వసతి గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, ఆరోగ్యం, భద్రత, క్రీడలు తదితర సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.10వ తరగతిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థినులతో ఆత్మీయంగా ముచ్చటించారు."హలో స్టూడెంట్స్... ఎలా ఉన్నారు? ఎలా చదువుతున్నారు? భోజనం ఎలా ఉంటోంది? రోజూ ఏమేమి ఆటలు ఆడుతున్నారు?" అంటూ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు తమ చదువు, పాఠశాలలో అందుతున్న భోజనం, క్రీడలు, ఇతర కార్యక్రమాల గురించి కలెక్టర్‌కు వివరించారు. అనంతరం భవిష్యత్తులో మీరు ఏమి కావాలనుకుంటున్నారు?" అని కలెక్టర్ అడగగా, కొందరు విద్యార్థినులు ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కావాలని తమ ఆకాంక్షించలను వెల్లడించారు.విద్యార్థినుల సమాధానాలపై కలెక్టర్ స్పందిస్తూ గుడ్... బాగా చదవండి.... మీరు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో చదవాలని అభినందించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు.పదో తరగతి విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసి, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యం, సబ్జెక్టుల వారీగా ప్రగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి విద్యార్థిపైఉపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ చూపుతూ, వారి సందేహాలను నివృత్తి చేసి, చదువుపై ఆసక్తిని పెంపొందించే విధంగా బోధన సాగించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలోఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి,వారిలోఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.వంటగది, స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థినులకు భోజనానికి ఉపయోగించే బియ్యం, కూరగాయలు, పప్పులు, ఇతర నిత్యావసర సరుకుల నిల్వలను తనిఖీ చేశారు. సరుకుల నాణ్యత, నిల్వ విధానం, వంటగది పరిశుభ్రత, భోజనం తయారీ విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు .విద్యార్థినులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆహార పదార్థాలను సక్రమంగా నిల్వ చేయడంతో పాటు, వంటగది మరియు భోజన ప్రదేశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. చదువుతోపాటు విద్యార్థినులలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందించేందుకు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.విద్యార్థినులు ప్రతిరోజూ క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. యూనిఫారాలు పంపిణీని అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి న ఆయన నెల రోజుల్లో పూర్తి చేసేలా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ బావుందని వంట సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాటారం ఆర్డీఓ రవీందర్, డీఈఓ రాజేందర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ రవి కుమార్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రోషన్ దౌలాలో హిందువులకు అండగా నిలిచిన అందెల శ్రీరాములు

### రోషన్ దౌలా పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు - దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 18 న్యూస్**
మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మీర్‌పేట్ డివిజన్ రోషన్ దౌలాలో ఆషాఢ మాస బోనాల సందర్భంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.అయితే పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఇతర మతానికి చెందిన ప్రార్థనా మందిరం నిర్మిస్తామని కొందరు పేర్కొనడంతో పాటు, అమ్మవారికి పూజలు చేయకూడదంటూ ఆలయ పూజారిపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన నాగరాజుపై కూడా దాడి జరగడంతో ఆయన గాయపడినట్లు స్థానికులు తెలిపారు.ఈ నేపథ్యంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు రోషన్ దౌలాలోని పోచమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాడిలో గాయపడిన నాగరాజును, ఆలయ పూజారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ, దాడికి పాల్పడిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోషన్ దౌలాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టడంతో పాటు పోచమ్మ తల్లి ఆలయ భూమిని కాపాడాలని పోలీసులను కోరారు.హిందూ సమాజానికి ఎలాంటి ఆపద వచ్చినా అండగా నిలబడతానని, హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతానని శ్రీరాములు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్, జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఎల్చల సుదర్శన్ రెడ్డి, ధ్యాసాని తిరుపతిరెడ్డి, రావుల మల్లేష్, సంపత్ రెడ్డి, పూజారి దశరథ్, యాదిగిరి, సునీల్, మైపాల్ రెడ్డి, నర్సింగ్, గిరి, చంద్రకాంత్, ప్రభాకర్, శ్రీరాములు, సురేష్, ఆకాష్, రవి, భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు శిరీష, రమాదేవి, బీజేపీ ఉపాధ్యక్షులు విజయేందర్ (బిట్టు), బీజేవైఎం నాయకులు సతీష్ నందా, పోరెడ్డి నితిన్ రెడ్డి, పవన్ కుమార్ పటేల్ తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సర్వాయి సర్దార్ పాపన్న376వ జయంతి వేడుకలు

### గౌడుల ఐక్యతను చాటిన జయంతి వేడుకలు



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 18**

చిన్నంబావి మండల కేంద్రంలో శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని చిన్నంబావి మండలంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. క్షత్రియుడే కత్తి పట్టాలన్న సూత్రాన్ని మార్చిన మహా యోధుడు బహుజన విప్లవ వీరుడు గోల్కొండ మహారాజు శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.గౌడుల హక్కులు, ఆత్మగౌరవం కోసం సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు, యువకులు, నాయకులు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గౌడ కులస్తుల అభివృద్ధి, సామాజికంగా, ఆర్థికంగా ఎదుగుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను నేటి తరానికి తెలియజేయడంతో పాటు గౌడ సమాజం ఐక్యతను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గౌడ సంఘ సభ్యులంతా కలిసికట్టుగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అభినందనీయమని తెలిపారు.జయంతి వేడుకలను విజయవంతం చేసేందుకు సహకరించిన జ్యోతి గౌడు, బలగౌడును ఈ సందర్భంగా పలువురు ప్రత్యేకంగా అభినందించారు. వారి సహకారం, ప్రోత్సాహంతో కార్యక్రమం ఘనంగా నిర్వహించగలిగామని గౌడ సంఘ సభ్యులు తెలిపారు. భవిష్యత్తులోనూ గౌడ సమాజం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ సంఘ ఐక్యతను చాటాలని ఆకాంక్షించారు.సర్వాయి పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో గౌడ సంఘం ముఖ్య నాయకులు సాక్షి భాను గౌడ్, నరేందర్ గౌడ్, లచ్చ గౌడ్, మహాదేవ గౌడ్, యుగంధర్ గౌడ్, వేముల మధు గౌడ్, సాయి ప్రణీత్ గౌడ్, శేఖర్ గౌడ్ వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌కు బ్లడ్ బ్యాంక్, డయాగ్నస్టిక్ సెంటర్ కావాలి

### - మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వినతి



ఉప్పల్, ఆగస్టు 18(మీడియా టుడే ప్రతినిధి):

ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్, డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. ఈ మేరకు మంత్రికి వినతిపత్రం అందజేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య పరీక్షలు, రక్తం సులభంగా అందేలా కాంపోనెంట్ సెపరేషన్ సదుపాయంతో బ్లడ్ బ్యాంక్, పాథాలజీ, రేడియాలజీ, యూఎస్‌జీ సేవలతో డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సదుపాయాలతో ఉప్పల్‌తో పాటు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, జేట్ట కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగాలుభర్తీ చేయకపోతే

## ప్రభుత్వాలకుపతనంతప్పదు

**ఈనెల21నజరిగేజిల్లా25వమహాసభను జయప్రదం చేయండి**

**ఏఐవైఎఫ్ జిల్లా సహాకార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్**



**నేలకొండపల్లి ఆగస్టు 18 మీడియా టుడే ప్రతినిధి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలనుఅమలుచేసి, తెలంగాణ రాష్ట్రంలోఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ డిమాండ్ చేశారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాలకు పతనం తప్పదనిహెచ్చరించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనిరుద్యోగ వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.ఓట్ల కోసం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతజీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాల తీరుతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్లుగా యువతను మోసం చేస్తోందని విమర్శించారు.దేశవ్యాప్తంగా లక్షలాది ఉద్యోగ ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.తెలంగాణలో అధికారంలోకి వస్తే ఏటా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం నిరుద్యోగులను విస్మరించి కాలయాపన చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యువత ఆగ్రహాన్ని ప్రభుత్వాలు ఎదుర్కోవాల్సి వస్తుందనిహెచ్చరించారు. విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.11వేల కోట్ల స్కాలర్‌షిప్,ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.యువత ఓపికను పరీక్షించవద్దని, సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో మరింత ఉధృతమైన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా 25వ జిల్లా మహాసభలు ఆగస్టు 21న శుక్రవారం చింతకాని మండలంలోని కోదుమూరు గ్రామంలో నిర్వహించనున్నట్లు మల్లెబోయిన ఉపేందర్ తెలిపారు. నిరుద్యోగులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, ఉపాధి తదితర సమస్యలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పాలపాటి అశోక్, ఏఐవైఎఫ్ కోశాధికారి బాలిన కృష్ణంరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మూడు శ్రీనివాస్,పాలపాటినవీన్,కోమ్ము అఖిల్ పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్స్ బహుకరణ

**యాదాద్రి భువనగిరి జిల్లామీడియా టుడే, ఆగస్టు 18: రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండలం,వెల్లంకి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లివేముల వీరేశం ఆదేశానుసారం వెల్లంకి గ్రామ మాజీ ఎంపీటీసీ,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి ప్రాథమిక పాఠశాలకు రెండు కంప్యూటర్లను మరియు ఒక ప్రింటరును బహుకరించారు.ఈ కార్యక్రమంలో వెల్లంకి గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇడెం రాధ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులందరూ



కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు శిథిలావస్థలో ఉన్న గదుల స్థానంలో కొత్త గదులను ఎమ్మెల్యే సహకారంతో మంజూరు చేయించాలని కోరారు. మాజీ ఎంపిటిసి శ్రీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుంటామని, అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న గదుల స్థానంలో రెండు అదనపు గదులను ఎమ్మెల్య సహకారంతో తీసుకువస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి చైర్ పర్సన్ పులగం సులోచన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి, ఉపాధ్యా యులు ఇట్టే సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య, మందుగుల వెంకటయ్య,ఇడెం స్వరూప సేవా ట్రస్ట్ చైర్మన్ ఇడెం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దులు,నాయకులు గంజి నర్సింహ,భాస్కర్, చక్రపాణి,గోషిక కొండల్ రెడ్డి,కనుత్తాల భాస్కర్ రెడ్డి,ఎడ్ల సంజీవ రెడ్డి, రుద్ర వెంకటేష్,మిరియాల నరేశ్,మిరియాల వెంకటేష్,గోధుమల సోమప్ప మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెను ప్రమాదం తప్పింది.. ఆయిల్ ట్యాంకర్‌లో మంటలు

**సూర్యాపేట, ఆగస్టు 18 (మీడియా టుడే) :** సూర్యాపేట పట్టణంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్డులో మంగళవారం ఉదయం ఆయిల్ ట్యాంకర్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ట్యాంకర్‌లో భారీగా మంటలు ఎగిసిపడటంతో చుట్టుపక్కల ప్రాంతం పొగతో కమ్ము కుంది. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, హెచ్‌పీసీఎల్ ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

**18 వేల లీటర్ల డీజిల్.. 4 వేల లీటర్ల పెట్రోల్.**

వివరాల ప్రకారం.. ఇమాంపేటలోని హెచ్‌పీసీఎల్ ఆయిల్ కంపెనీ నుంచి 18 వేల లీటర్ల డీజిల్, 4 వేల లీటర్ల పెట్రోల్ లోడ్ చేసుకున్న ట్యాంకర్ పాలేరు వైపు వెళ్తోంది. కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్డులోకి మళ్లిన కొద్దిసేపటికే లారీ క్యాబిన్‌లో స్పార్క్ రావడాన్ని డ్రైవర్ కేసగాని గణేష్ గమనించాడు. వెంటనే అప్రమత్తమైన ఆయన ట్యాంకర్‌ను రోడ్డుపక్కన నిలిపివేశారు. వెంటనే డ్రైవర్ ఫైర్ ఎక్స్టింగ్విషర్‌తో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించి నప్పటికీ అవి అదుపులోకి రాలేదు. ఈలోగా సమాచారం అందుకున్న హెచ్‌పీసీఎల్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

**తప్పిన భారీ ప్రమాదం..**

ట్యాంకర్‌లో భారీ మొత్తంలో పెట్రోల్, డీజిల్ ఉండటంతో మంటలు అదుపులోకి రాకపోతే తీవ్ర ప్రమాదం జరిగేది. ముఖ్యంగా పెట్రోల్ లోడుతో ఉన్న ట్యాంకర్‌కు మంటలు వ్యాపించి పేలుడు సంభవిస్తే భారీ విధ్వంసం అయ్యేది.



అయితే డ్రైవర్ అప్రమత్తతతో ట్యాంకర్‌ను వెంటనే పక్కకు నిలపడం, ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో స్థానిక ప్రజలు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

## శక్తి నుంచి పాలిటెక్నిక్ విద్యను తొలగించాలి

### - పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి




**సూర్యాపేట ఆగస్టు 18 (మీడియా టుడే)**

శక్తి (స్కిల్ హ్యూమన్ క్యాపిటల్ అండ్ నాలెడ్జ్ ట్రైనింగ్ ఇనిషియేటివ్) పరిధి నుంచి పాలిటెక్నిక్ విద్యను తొలగించి, ఎస్బీటెట్ పరిధిలోనే కొనసాగించాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి మంగళవారం ర్యాలీ, ధర్నా నిర్వహించారు.పాలిటెక్నిక్ ఉమెన్ కళాశాల నుంచి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా మీదుగా ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాల సమీపంలో ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యను శక్తి పరిధిలోకి ఏకపక్షంగా విలీనం చేయడాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. పాలిటెక్నిక్ విద్యను ఎస్బీటెట్ పరిధిలోనే కొనసాగించాలని, ఉన్నత విద్యా మండలి పరిధిలో విద్యను కొనసాగించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.పాలిటెక్నిక్ విద్యను శక్తిలో విలీనం చేస్తే విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదన్నారు. అలాగే పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీలో పాలిటెక్నిక్ విద్యను విలీనం చేయడం వల్ల విద్యార్థులపై అధిక ఫీజుల భారం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయాన్ని పునరాలోచించి, పాలిటెక్నిక్ విద్యను ప్రస్తుత పరిధిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థుల ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు రిషిత, నవీనా, శ్రీవాణి, హాసిని, గాయత్రి, హరి, అమృతవర్షిణి తదితరులు పాల్గొన్నారు.

### ఖర్గే వేదికను గంగాజలంతో కడిగిన కులాహంకార

## ఉన్మాదానికి బహుజన విప్లవాగ్నిలో సమాధి తప్పదు!

**మనువాద శక్తులారా ఖబర్దార్.. మీ సామ్రాజ్యాల పునాదులు బద్దలుకొడతాం!**

**జార్ఖండ్‌లో ఖర్గే సభ వేదిక 'శుద్ధి' ఘటనపై అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు రహీం భీకర రౌద్రగర్జన!**

**నారాయణఖేడ్, ఆగస్టు 18:**దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు, కోట్ల మంది దళిత, బహుజన, అణగారిన వర్గాల గుండెల చప్పుడు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు గౌరవనీయులు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారు ప్రసంగించిన వేదికను గంగాజలంతో "శుద్ధి" చేసిన అనాగరిక చర్యపై అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు రహీం తీవ్రమైన రుద్రరూపం దాల్చారు. ఉత్తరాఖండ్ లోని హల్ద్వానీలో ఆగస్టు 8, 2026న ఖర్గే ప్రసంగించిన బహిరంగ సభ వేదికను కొందరు వ్యక్తులు సభ తర్వాత 'శుద్ధీకరణ' ఉత్తరఖండ రాష్ట్రంలో ఖర్గే గారి పర్యటన అనంతరం కొందరు అగ్రవర్ణ ఉన్మాదులు చేసిన ఈ చర్యను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దేశంలో ఇంకా అంటరానితనాన్ని, మనువాదాన్ని బతికించాలని చూస్తున్న కుల ఉన్మాదులకు చరమగీతం పాడే బహుజన మహా విప్లవం మొదలైందని ఆయన భీకర అంతిమ హెచ్చరిక జారీ చేశారు.ఈ సందర్భంగా నారాయణఖేడ్‌లో రాష్ట్ర అధ్యక్షుడు రహీం ఆవేశంతో ఊగిపోతూ మాట్లాడారు... "భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా, దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న ఒక దళిత శ్రేష్ఠుడికే ఈ దేశంలో రక్షణ లేదా? ఆయన అడుగుపెడితే మైదానం అపవిత్రమైందా? మీ నరనరాన జీర్ణించుకుపోయిన కుల అహంకారం, కులగజ్జి కంటే అపవిత్రమైనది ఈ సృష్టిలో ఏమైనా ఉందా?" అని నిలదీశారు.బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ఈ దేశంలో అమల్లో ఉన్నంతవరకు బహుజనుల ఆత్మగౌరవాన్ని తాకితే ఊరుకునే ప్రసక్తే లేదని, కుల వివక్షా శక్తుల తాట తీసి నడిరోడ్డుపై నిలబెడతామని హెచ్చరించారు. ఉత్తరఖండ లో ఈ హీనమైన చర్యకు ఒడిగట్టిన అనాగరికులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తక్షణమే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలని




రహీం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సేవా సమితి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బహుజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు



## ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత కొడకండ్ల తహసీల్దార్ అనిల్ బాబు కు ఘన సన్మానం

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే**

**ఆగస్టు 18:**

ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న కొడకండ్ల తహసీల్దార్ అనిల్ బాబు కు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో దేశగాని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకోవడం కొడకండ్ల మండలానికి గర్వకారణమని దేశగాని సతీష్ గౌడ్ అన్నారుప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ విధుల్లో అంకితభావంతో పనిచేస్తున్న తహసీల్దార్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సేవలో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు, పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయిక్ తహసీల్దార్ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## అమ్మాయి పల్లి గ్రామంలో ఘనంగా 376వ జయంతి వేడుకలు





చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 18 తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని మంగళవారం అమ్మాయి పల్లి గ్రామంలో గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

1650 ఆగస్టు 18న ప్రస్తుత జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో జన్మించిన పాపన్న గౌడ్ స్ఫూర్తిదాయకమైన పోరాట చరిత్ర. ఈ ఏడాది ఆయన 376వ జయంతి సందర్భంగా ప్రజలు, వివిధ సంఘాల నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నారు. సాధారణ కుటుంబంలో జన్మించిన పాపన్న చిన్ననాటి నుంచే అన్యాయాన్ని, దోపిడీని ప్రశ్నించే ధైర్యాన్ని ప్రదర్శించారు. అప్పటి సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో అణగారిన వర్గాల ప్రజలకు అండగా నిలిచి, వారిని సంఘటితం చేసి పోరాటానికి నడిపించారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన తన సహచరులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని పలు కోటలను స్వాధీనం చేసుకున్నట్లు చారిత్రక కథనాలు పేర్కొంటున్నాయి. ఖిలాషాపూర్ కేంద్రంగా తన పరిపాలనను విస్తరించారు.పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికి చెందిన నాయకుడిగా కాకుండా బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు. ఆధిపత్య పాలనకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన చొరవ నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తోంది. అందుకే ఆయనను తెలంగాణ చరిత్రలో తొలి బహుజన రాజుల్లో ఒకరిగా పలువురు చరిత్రకారులు, సామాజిక ఉద్యమకారులు గుర్తిస్తున్నారు. పాపన్న జీవిత చరిత్రలోని మరో విశేషం ఆయనతో కలిసి వివిధ వృత్తులు, సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు పోరాడటం. సమాజంలోని అణగారిన వర్గాలను ఏకం చేసి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన ఆయన ధైర్యం నేటికీ ప్రజలను ఆకట్టుకుంటోంది. ప్రతి సంవత్సరం ఆగస్టు 18న పాపన్న జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2026లో 376వ జయంతి సందర్భంగా కూడా ఆయన చరిత్రను భావితరాలకు పరిచయం చేయాలని పలువురు పిలుపునిస్తున్నారు.పాపన్న చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, సమానత్వ భావనలను నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి. చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోవడానికి కారణం ఇదే. ఈ కార్యక్రమంలో అమ్మాయిపల్లి గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

## ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 18**

జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గానికి నిర్వహించిన ఎన్నికల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ అధికారుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అదేశాలతో ఎన్నికల నోడల్ అధికారి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు ఆర్.ఐ అడ్మిన్ పర్యవేక్షణలో ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఈఎన్నిక సందర్భంగా జిల్లా ఎస్పీ ఎన్నికలు జరుగుతున్న ప్రాంతానికి చేరుకోని ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందు తీసుకోవాల్సిన చర్యలపై నోడల్, ఎన్నికల నిర్వహణ అధికారులకు పలు సూచనలు చేసారు. మంగళవారం రోజు నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందిన వారు.అధ్యక్షునిగా వేములవాడ టౌన్ కానిస్టేబుల్ ఎస్.గోపాల్ ఎన్నిక ఉపాధ్యక్షులుగా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి. రవి .మరియు వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం ఎన్నిక.సెక్రటరీగా సిఐ సిరిసిల్ల రూరల్ కె. నాగేశ్వరరావు , జాయింట్ సెక్రటరీ గా గంబిరావుపేట కానిస్టేబుల్ డి.శ్రీనాథ్ రాజ్ , ఆర్గనైజింగ్ సెక్రటరీగా స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ ఎం.ప్రకాష్ ,ట్రెసరర్ గా జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏ.వేణు.ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్స్ గా ఎన్నికైన . ముస్తాబద్ కానిస్టేబుల్ కె.గోపాల్. ఎల్లారెడ్డిపేట్ కానిస్టేబుల్ ఏ. శ్రీనివాస్.బోయినపల్లి కానిస్టేబుల్ ఏ. సుధాకర్.తంగళ్లపల్లి హెడ్ కానిస్టేబుల్



పద్మ . ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ గడ్డం .మహేష్ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ బి.తిరుపతి లు ఎన్నికయ్యారుఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం సభ్యులకు అభినందనలు తెలియజేసారు

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ వారు సాగర్ కలర్ ల్యాబ్ సహకారంతో ఫోటోగ్రాఫర్లకు సన్మానం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 18 :**

లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ 320జి రీజియన్ 2 జోన్ 2 ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు . మంగళవారం గణేష్ నగర్ అదితి బంకెట్ హాల్లో సాగర్ కలర్ ల్యాబ్ సహకారంతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ , జగిత్యాల , రాజన్న సిరిసిల్ల మరియు పెద్దపల్లి జిల్లాలకు చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లకు మరియు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. సాగర్ కలర్ ల్యాబ్ అధినేత కీర్తిశేషులు లయన్ మ్యాడం సత్యనారాయణ 25 సంవత్సరాల క్రితం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభించిన ఫోటోగ్రాఫర్ల సత్కారం కార్యక్రమం 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మ్యాడం శివకాంత్ సహకారంతో లైన్స్ క్లబ్ వారు నిర్వహించిన ఇట్టి కార్యక్రమం లో 200 మంది ఫోటోగ్రాఫర్లకు సన్మానం చేసి ఘనంగా సత్కరించారు. రేకుర్తి కంటి ఆసుపత్రి ట్రస్ట్ సభ్యుడు లయన్ బొమ్మ పవన్ కుమార్ ఈ కార్యక్రమానికి చైర్మన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కీర్తిశేషులు లయన్ మ్యాడం సత్యనారాయణ సేవా దృక్పథాన్నీ , దూర దృష్టిని స్మరించుకొని కొనియాడారు . 2001లో ఆయన ప్రారంభించిన ఫోటోగ్రాఫర్ల సత్కార కార్యక్రమం నేటికీ కొనసాగుతూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ కు గర్వకారణమని , చిరస్మరణీయ మైన ఘట్టమని పేర్కొన్నారు . కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన సాగర్ ల్యాబ్ తెలంగాణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మహిమల కేదార్ రెడ్డి, సిరి రవి , సాన అశోక్ , పట్టణ ఫోటోగ్రాఫర్ ప్రతినిధులు , వివిధ జిల్లాల ఫోటోగ్రాఫర్ ప్రతినిధులు మరియు గ్రామ ప్రతినిధులు, అధిక సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు పాల్గొనగా వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన బహుజన కులాల జేఏసీ ,

**ఆగస్టు 18 మంగళవారం**

ఖమ్మం నగరం లో ట్యాంక్ బండ్ లో గల శ్రీ సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న...డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ పాల్గొ మాట్లాడుతూ మొగలాయిల పెత్తనంపై సమర శంఖారావం పూరించి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని , తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహానీయుడు వందల ఏళ్ల క్రితమే బహుజన వర్గాల కోసం పోరాటం చేసి మహానేత సర్దార్ పాపన్న గౌడ్ అని కొనియాడారు వారి ఆశయాలను వారి వారసులుగా బహుజన వర్గాల ప్రజలు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చా ఈ కార్యక్రమంలో బీసీ జే ఏ సి రాష్ట్ర కార్యదర్శి పోడకంటి రాంబాబు, ముస్లిం లీగల్ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ బాబా , మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ , మాల దాసరి సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్కాపురం శ్రీనివాస్, బుడగ జంగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు గంగు స్వామి కొలుపుల సంఘం జిల్లా అధ్యక్షులు ఏ రాఘవులు పిల్లి గుండ్ల ముత్తయ్య జంగం వెంకయ్య చిర్రా నరేష్ రామారావు



మధు తదితరులు పాల్గొన్నారు

# విగ్రహాలు తొలగించినా.. ప్రజల గుండెల్లోంచి పెద్ది అభిమానాన్ని తుడిచేయలేరు !

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: బీఆర్ఎస్ కన్వీనర్ జక్కా అశోక్

## రాత్రికి రాత్రే విగ్రహ తొలగింపు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట




**నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి**
**ఆగస్టు 18 మీడియా టుడే న్యూస్**

నర్సంపేట మెడికల్ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని అర్ధరాత్రి తొలగించినంత మాత్రాన ప్రజల గుండెల్లో ఆయనపై ఉన్న చెరగని అభిమానాన్ని ఎవరూ తుడిచివేయలేరని చెన్నారావుపేట మండల బీఆర్ఎస్ ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ అన్నారు.మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో విగ్రహం తొలగింపును ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, మహిళలపై పోలీసులు కేసులు నమోదు చేసి సంగెం పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు.నర్సంపేటకు మెడికల్ కాలేజీ తీసుకురావడంలో పెద్ది సుదర్శన్ రెడ్డి కీలక పాత్ర పోషించారని, ఆయన విగ్రహం అక్కడ ఉండటం సహించలేక రాజకీయ కక్షతోనే తొలగించారని జక్కా అశోక్ ఆరోపించారు. అభిమాని తన సొంత స్థలంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని కూడా తొలగించడం నీతిమాలిన రాజకీయాలకు పరాకాష్ట అని విమర్శించారు.ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమంలో లాఠీ దెబ్బలు తిని, చూపు కోల్పోయినా వెనుకడుగు వేయకుండా పోరాడిన ఉద్యమ నాయకుడి విగ్రహాన్ని తొలగించడం బాధాకరమన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించామని చెప్పుకున్న ప్రభుత్వం, గౌరవ వందనం పొందిన నాయకుడి విగ్రహాన్ని ఎందుకు తొలగించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.చట్టం అందరికీ సమానంగా ఉండాలని, పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ నాయకులు, మహిళలపై అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విగ్రహం తొలగింపు ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.పెద్ది సుదర్శన్ రెడ్డిని కేవలం మాజీ ఎమ్మెల్యేగా కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమ నాయకుడిగా గుర్తించాలని ఆయన అన్నారు. తొలగించిన విగ్రహాన్ని తక్షణమే యథావిధిగా పునఃప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తాము భయపడే ప్రసక్తే లేదని, పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జక్కా అశోక్ హెచ్చరించారు.

# అచ్చంపేట ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం

## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 18):**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో నూతన వైద్యులతో, మంగళవారం ప్రముఖ సీనియర్ వైద్యులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమీక్ష నిర్వహించారు.అచ్చంపేట ఆసుపత్రిలో వైద్యుల కొరత లేకుండా అవసరమైన మేరకు డాక్టర్లను కేటాయించేలా చర్యలు తీసుకున్నాశీ అని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి వైద్యుడు సమయపాలన పాటించాలని సూచించారు.కేటాయించిన డ్యూటీలలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని ఆదేశించారు.సమయపాలన విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపీకి వచ్చే రోగులతో పాటు అత్యవసర కేసులను వెంటనే గుర్తించి, ఆలస్యం లేకుండా మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో వైద్యుల కొరతను తీర్చాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా గారిని విజ్ఞప్తి చేసిన వెంటనే నూతన వైద్యులను కేటాయించడం జరిగిందని,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌పై ప్రజల్లో మరింత నమ్మకం గించేలా వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరుతున్నాం అని సూచించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు

## పాపన్న గౌడ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే బండారి, మాజీ కార్పొరేటర్ పన్నాల

**ఉప్పల్, ఆగస్టు 18(మీడియా టుడే ప్రతినిధి):**



మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎమ్మెల్యే కొనియాడారు. సామాజిక సమానత్వం, స్వాభిమానం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వుషూ పోటీలకు ఎంపికైన జాదవ్ నిషిత

**భైంసా ఆగస్టు18 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



భైంసా పట్టణానికి చెందిన జాదవ్ నిషిత వుషూ క్రీడలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఇటీవల భైంసా పట్టణంలోని నర్సింహా కల్యాణ మండపంలో జిల్లా వుషూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలతో కూడిన ఉమ్మడి జిల్లా స్థాయి వుషూ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ వుషూ లీగ్‌లో భాగంగా 12 సంవత్సరాల లోపు బాలికల 35 కేజీల విభాగంలో జాదవ్ నిషిత పోటీపడి అద్భుత ప్రతిభ కనబరిచింది. ప్రత్యర్థులను సమర్థవంతంగా ఎదుర్కొని స్వర్ణ పతకాన్ని సాధించడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.చిన్న వయస్సులోనే పట్టుదలతో వుషూ క్రీడలో సాధన చేస్తూ జిల్లా స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించడం పట్ల నిషితను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో ప్రతిభ కనబరిచి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.క్రీడారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి భైంసా పట్టణానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు

## - పాపన్న గౌడ్ ఆశయాలు స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, ఆగస్టు 18(మీడియా టుడే ప్రతినిధి);**



చిలుకానగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు .బహుజన రాజ్యాధికారం, సామాజిక సమానత్వం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్నిఆవిష్కరించి నందుకు హర్షం వ్యక్తంచేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్.కార్యదర్శిజెర్రిపోతుల అంజని

**నేలకొండపల్లి ఆగస్టు 18 మీడియో టుడే ప్రతినిధి**



హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై బహుజన విప్లవీరుడు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం పట్ల రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ హర్షం వ్యక్తం చేశారు.ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు..చారిత్రక నిర్ణయమని కోనీయాడారు..పాపన్న గౌడ్ కుల, మత, వర్గ భేదాలు లేకుండా సామాన్య ప్రజల కోసంపోరాడినమహనీయుడు.ఆయన త్యాగాలు,ధైర్యం ఈ తరం యువతకు స్ఫూర్తి.ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వం బహుజన చరిత్రకు, స్వయం పాలన ఆకాంక్షకు గౌరవం ఇచ్చింది.ఇది రాష్ట్ర యువతలో ఆత్మగౌరవాన్ని,స్వాభిమానాన్ని పెంచుతుంది.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడుతుంది. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి యువజన కాంగ్రెస్ కట్టుబడి ఉంది అని జెర్రిపోతుల అంజనీ తెలిపారు..

మీడియా టుడే

బుధవారం, ఆగస్టు 19, 2026

# నూతన కార్యవర్గం ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 18:**



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో మార్కండేయ యూత్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షునిగా కట్టెకోల రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా జక్కుల సతీష్, కోశాధికారిగా బొగ రాజు, కార్యదర్శిగా కట్కం లోకేష్, సంయుక్త కార్యదర్శిగా వాసాల రంజిత్, గౌరవ సలహాదారులుగా జక్కుల రాజేంద్ర ప్రసాద్, వాసాల నరహరి, కట్కం సతీష్, వాసాల మహేష్, జక్కుల సాగర్, బోగ రాజశేఖర్, బండి రాజేందర్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ అందజేత



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 18:**

రాయికల్ మండలం ఒడ్డెర కాలనీ అంగన్వాడీ కేంద్రానికి వార్డు సభ్యురాలు సూర మాధురి మురళి దంపతులు మంగళవారం ఫ్యాన్ అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కొరకు రోజా గణేష్ దంపతులు 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి సహాయాలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోదాస్ రాజేష్, పంచాయతీ కార్యదర్శి అమీర్, అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు నవ్యశ్రీ, స్కూల్ చైర్మన్ నర్సమ్మ, వార్డు సభ్యులు వెంకటి, లక్ష్మీనారాయణ, వెంకమ్మ, ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుతో వేగంగా నైపుణ్యాలు సాధిస్తారు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 18:**

కృత్రిమ మేధస్సుతో విద్యార్థులు వేగంగా నైపుణ్యాలు సాధిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. రాయికల్ మండలం ఆలూరు ప్రాథమిక పాఠశాలలో ఏఏక్స్ఎల్ ల్యాబ్ ను మంగళవారం డిఈఓ, ఏఎంఓ చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ నల్లాల స్వామి, ఉపసర్పంచ్ మహేష్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు ద్వారా విద్యాబోధన అధికారికంగా ప్రారంభమైందని...దీంతో విద్యార్థులు ఎంతో ఆనందంగా, సులువుగా తెలుగు, ఇంగ్లీష్, గణితాంశాలలో వేగంగా నైపుణ్యాలు సాధిస్తున్నారని అన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల అభ్యసన ప్రగతిని స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు సతీష్, ఏఏపిసి చైర్మన్ విజయ, విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ చిలుక సంజీవ్, కమిటీ సభ్యులు నల్లాల శేఖర్, మాజీ సర్పంచ్ గంగాధర్, ఉపాధ్యాయులు సునీత, సాయికృష్ణ, రమేష్ రెడ్డి, రాజేశం, మానస తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీకి నివాళులు



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 18:**

రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ చేసిన పోరాటాలను, ఆయన చూపిన వీరత్వాన్ని స్మరించుకున్నారు. "మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి...నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అంటూ ఆయన యువతలో నింపిన చైతన్యం ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సద్ది మహిపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రాజనాల మధు, శివనీతి కృష్ణయ్య, గంప ఆనందం, సద్ది జైపాల్, శ్రీను, రాకేష్, అనిల్, గంగమల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడు మృతి

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 18:**



రాయికల్ మండలం వడ్డెర కాలనీకి చెందిన అలకుంట మహేష్ అనే యువకుడు మంగళవారం ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం మహేష్ ట్రాక్టర్ ను తనే స్వయంగా నడుపుకుంటూ భూపతిపూర్ నుండి వడ్డెర కాలనీ వస్తున్న క్రమంలో భూపతిపూర్ శివారులో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడగా...మహేష్ టైరు కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఘటనపై ధర్యాప్తు చేస్తున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ







**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 18:**

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ అవిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ గీత కుటుంబంలో జన్మించినప్పటికీ భూస్వామ్య, పెట్టుబడిదారుల విధానాలకు వ్యతిరేకంగా బహుజన సమాజాన్ని స్థాపించాలనే లక్ష్యంతో పోరాటం చేసిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న అన్నారు. పాపన్న ఆలోచన విధానాల స్ఫూర్తి తెలంగాణ రాష్ట్ర సాధనకు తోడ్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు**

రాయికల్ మండల వ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి, ఇటిక్యాల గ్రామంలో పాపన్న విగ్రహానికి గౌడ సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు పాపన్న అని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 18:**

రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామానికి అదనంగా బస్సు నడపాలని జగిత్యాల డిపో మేనేజర్ కు మంగళవారం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో బోర్నపెల్లి వరకు గల బస్సును కడెం వరకు పొడగించారు. దీంతో బస్సు సమయ పాలన మారడంతో విద్యార్థులకు, ఆసుపత్రికి వెళ్లె వారికి, ఇతర అత్యవసర పనుల కోసం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్ళేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదనంగా బోర్నపల్లికి బస్సు నడపాలని డిఎంను కోరగా వారు సానుకూలముగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ తిరుపతి, నాయకులు కొడిపెల్లి ఆంజనేయులు, బనవత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# 2లక్షల బీమా చెక్కు అందజేత

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 18:**

ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా కేవలం రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల బీమా సౌకర్యం లభించింది. రాయికల్ పట్టణానికి చెందిన చొప్పదండి నర్సయ్య ఇటీవల ప్రమాదంలో మృతి చెందారు. ఆయన పట్టణంలోని యూనియన్ బ్యాంకులో ఈ బీమా పథకాన్ని తీసుకున్నారు. దీంతో పథకం కింద మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును యూనియన్ బ్యాంకు శాఖ మేనేజర్ ఎస్.నరేష్ మంగళవారం నర్సయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ తక్కువ మొత్తంతో బీమా సౌకర్యం పొందే ఇలాంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 18 :** ఆర్మూర్ పట్టణం తెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక ప్రముఖ వీరుడిగా గుర్తింపు పొందారు. 1650లో జన్మించిన పాపన్న, ఔరంగజేబు కాలంలో మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. సామాన్యులు, పేదలు, అణగారిన వర్గాల ప్రజల కోసం పోరాడిన నాయకుడిగా ఆయన చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించారు. పాపన్న తన సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని గెరిల్లా పోరాట పద్ధతులతో అనేక ప్రాంతాల్లో మొఘల్ అధికారాన్ని సవాలు చేశారు. భువనగిరి, కొలనుపాక, తాటికొండ, హుజూరాబాద్, హుస్నాబాద్ తదితర కోటలపై ఆయన ప్రభావం చూపారు. ఖిలాషాపూర్ కోటను నిర్మించి దానిని తన ప్రధాన కేంద్రంగా చేసుకున్నారు. ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన వీరుడిగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తరతరాలకు స్ఫూర్తిగా నిలిచారు. ఆయన జయంతి సందర్భంగా తెలంగాణలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. 2025 లో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేసింది. పాపన్న గౌడ్ చరిత్రను స్మరించుకోవడం అంటే ఆయన పోరాట స్ఫూర్తి, ఆత్మగౌరవం, సమానత్వ భావనలను నేటి తరానికి పరిచయం చేయడమే మన కర్తవ్యం అని గౌడ కుల సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో అంజా గౌడ్, కృష్ణ గౌడ్, సాయిబాబా గౌడ్, సత్యనారాయణ గౌడ్, ప్రకాష్ గౌడ్, రమేష్ గౌడ్, స్వామి గౌడ్, దత్తు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 22ఏ నిషేధిత జాబితా భూ బాధితుల సమావేశం

**- భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: ఎమ్మెల్యేలు**

**ఉప్పల్, ఆగస్టు 18(మీడియా టుడే ప్రతినిధి):**



మల్కాజ్‌గిరిలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలపై భూ బాధితుల సమావేశం నిర్వహించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ బాధితుల సమస్యలను నాయకులు తెలుసుకున్నారు. భూ హక్కుల పరిరక్షణ, నిషేధిత జాబితా నుంచి భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# , వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రావణ మాస పూజలు ప్రారంభం

జనగామ జిల్లా మీడియాటుడే ఆగష్టు 18:



పాలకుర్తి మండలశీ వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రావణ మాస పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు మరియు అర్చనలు నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. శ్రావణ మాసం సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# బుల్క్ ల్యాండ్ సర్వే పనులను వేగవంతం చేసి అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిది మీడియా టుడే ఆగస్టు18: బుల్క్ ల్యాండ్ సర్వే పనులను వేగవంతం చేసి, అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు .మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి బుల్క్ ల్యాండ్ సర్వే నంబర్లు సర్వే, భూముల రీ-సర్వే, సాదా బైనామా అంశాలపై భూపాలపల్లి రెవెన్యూ డివిజన్ రెవెన్యూ అధికారులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించి సర్వే, సర్వే పూర్తి అయిన భూముల నివేదికల ప్రగతిని మండలాల వారిగా తహశీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, భూసేకరణకు సంబంధించిన వివరాలపై సమగ్ర నివేదికలుఅందించాలని అధికారులను ఆదేశించారు. బుల్క్ ల్యాండ్ సర్వే ప్రక్రియను పూర్తి చేసి, భూముల స్థితిగతులు, హద్దులు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.సర్వే పనులను పూర్తి చేసి నివేదికలు అందించిన సర్వేయర్లకు వేతనాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేయాలని సూచించారు.ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అర్హులైన రైతులకు నిబంధనల మేరకు పట్టాలు అందించడం మన జీవితంలో అత్యంత పెద్ద సంతృప్తిని కలిగించే అంశమని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన రైతులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలు అందేలా అధికారులు పనిచేయాలని కోరారు.బుల్క్ ల్యాండ్ సర్వే పనుల పూర్తికి అదనపు కలెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. మండలాల వారీగా సర్వే పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే పూర్తి చేసిన భూములకు సంబంధించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు అర్హులైన రైతులకు పట్టాలు జారీ చేసేందుకు చేపట్టిన సర్వే ప్రక్రియను సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటి కలెక్టర్ నవీన్ రెడ్డి, భూపాలపల్లి డివిజన్ మండలాల తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

# సింథటిక్ రంగులతో బేకరీ పదార్థాలు

**ఏకే ఫుడ్ ఉస్మానియా బిస్కెట్స్ కేంద్రంలో పోలీసుల సోదాలు**

**ప్యాకింగ్ స్టిక్కర్లు, ఫుడ్ కలర్, బాక్సులు స్వాధీనం**

**ఉప్పల్, ఆగస్టు 18 (మీడియా టుడే ప్రతినిధి):**
రామంతాపూర్ సాయికృష్ణనగర్‌లోని ఏకే ఫుడ్ ఉస్మానియా బిస్కెట్స్ కేంద్రంలో సింథటిక్ ఫుడ్ కలర్, ముందస్తు తేదీల ప్యాకింగ్ స్టిక్కర్లు వినియోగిస్తున్న లిమొహమ్మద్ అక్బర్ (41)లిను ఉప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐపీ చి. సమతకు అందిన సమాచారంతో తనిఖీలు నిర్వహించారు. అతని వద్ద నుంచి సింథటిక్ ఫుడ్ కలర్ 2, ప్యాకింగ్ స్టిక్కర్లు 3, ప్రింటింగ్ స్టాంప్ 1, బిస్కెట్ ప్యాకెట్ బాక్సులు 6 స్వాధీనం చేసుకున్నారు. పరిశుభ్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు ఆహార భద్రత లైసెన్స్ లేకుండానే బేకరీ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. హెడ్‌కానిస్టేబుల్ భాస్కర్, డీఆర్ ఏఆర్‌పీసీ-8499తో కలిసి పంచుల సమక్షంలో స్వాధీనం ప్రక్రియ పూర్తి చేసి తదుపరి చర్యలు చేపట్టారు.

# 'సర్' పూర్తిలో కాంగ్రెస్ నాయకుల కృషి అభినందనీయం



**కాగజ్‌నగర్, ఆగస్టు 18:**
సర్ ప్రక్రియలో సిర్పూరు నియోజక వర్గం రాష్ట్రంలోనే భేష్ నిలిచిందని, దీని కోసం కాంగ్రెస్ నాయకుల కృషి అభినందనీయమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని రన్ గ్రౌండులో సర్‌పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్ ప్రక్రియ అత్యంత బాధ్యత యుతంగా, పారదర్శకంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటు జాబితాలో ఉండేలా చూడడడంతో పాటు ప్రతి బూత్ స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన జరుపాలని సూచించారు. సిర్పూరు నియోజకవర్గంలో సర్ ప్రక్రియ పగడ్బందీగా నిర్వహించి రాష్ట్రంలోనే బెస్ట్ నియోజకవర్గంగా నిలిపిన వారిని ప్రశంసించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటరు గల్లంతు కాకుండా బీఎల్ఓ, నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక కృషి చేసినట్టు వివరించారు. ప్రణాళిక బద్దంగా ఈ ప్రక్రియను చేపట్టడంతో వంద శాతం పూర్తి చేసినట్టు వివరించారు. గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఎలు క్షేత్ర స్థాయిలో చురుగా పని చేయాలన్నారు. ప్రతి ఓటరు తమ వివరాలను పరిశీలించుకోవాలని అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనపంతరం కాగజ్‌నగర్ మండలం అంకుసాపూర్, తట్టుగూడెం మధ్య రూ.8.50 కోట్ల అంచనా వ్యయంతో మంజూరైన హైలెవల్ వంతెన నిర్మాణానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి శంకుస్థాపన చేపట్టారు. సమావేశం ఆరంభం ముందు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రమేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నుంచి వచ్చిన నాయకులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, తమకు అన్యాయం చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలో మంత్రి సర్ది చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్ మున్సిపల్ చైర్మన్ షాషీన్‌సుల్తాన, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, మంగ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీకి అనుబంధ సంస్థగా మారిన ఎన్నికల సంఘం: టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్, ఆగస్టు 18:**
2014లో కొలువుదీరిన నాటి నుంచి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుబంధ సంస్థగా మారిందని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. తాము ప్రతి ఓటు హక్కు కాపాడాలని చూస్తున్నామని అన్నారు. ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్‌తో చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసీ ఉదాసీనంగా చూడటం కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ 3.38 కోట్ల ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. ఎఎస్‌బీడీల పేరుతో 22 శాతం ఓట్లు తొలగించారని చెప్పారు. ఓట్ల తొలగింపునకు ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని అన్నారు. పేద ప్రజల ఓట్లు తొలగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏలను 35 వేల మందిని నియమించిందని తెలిపారు. కానీ ఈసీ మాత్రం13,100 మందిని ఇచ్చినట్లు చూపిస్తుందని చెప్పారు. సామాన్యుడి ఓటు తొలగించే ప్రయత్నం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా ఈసీపై నిప్పులు చెరిగారు. 2002లో ఓటు వేసి ఉండాలని కండిషన్‌తో చాలా మంది ఎనుమరేషన్ పామ్స్ ఇవ్వలేక పోయారని చెప్పుకొచ్చారు. దీంతో వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని వివరించారు. అన్ మ్యాపుడ్ ఓట్లు 32,37000 ఉన్నాయని అన్నారు. అలాగే 60,50,000 ఓట్లు సందేహంగా ఉన్నాయని చూపిస్తున్నారని పేర్కొన్నారు. దాంతో 92 లక్షల ఓట్లు ప్రశ్నార్థకంగా మారాయని ఆవేదనతో అన్నారు. 1.60 కోట్ల ఓట్లు ఎందుకు క్వచ్చన్ మార్క్ పెట్టారో చెప్పాలంటూ ఈసీని తెలంగాణ పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. దేశంలో ఓటు హక్కును తొలగించే అధికారం మీకు ఎవరు ఇచ్చారంటూ ఈసీని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రతి పౌరుడి ఓటు కాపాడాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం

# హాప్సిగూడ భారత్ పెట్రోల్ బంక్‌లో కస్టమర్లకు అవమానాలు!

- డబ్బులు తీసుకునే దాకా ఓ మాట.. టాయిలెట్ అడిగితే మరో మాట!
- టాయిలెట్ ఉన్నా తాళం ఎందుకు? అత్యవసరంలో కస్టమర్లకు దిక్కేది?
- కస్టమర్లపై యాజమాన్యం ఆగ్రహం.. అధికారులు ఏం చేస్తున్నారని నిలదీత!
- డబ్బులు తీసుకునే బంక్‌కు కనీస సౌకర్యాలు కల్పించే బాధ్యత లేదా?

**ఉప్పల్, ఆగస్టు 18 (మీడియా టుడే ప్రతినిధి):**
హాప్సిగూడ భారత్ పెట్రోల్ బంక్‌కు వచ్చిన ఓ కస్టమర్‌కు అత్యవసరంగా టాయిలెట్ అవసరం ఏర్పడింది. టాయిలెట్ ఉన్నప్పటికీ తాళం వేసి ఉండటంతో ఉపయోగించుకునేందుకు అనుమతి కోరగా.. సిబ్బంది తాళం తీయలేదని కస్టమర్ ఆరోపించారు.అత్యవసర పరిస్థితిని చెప్పినా అనుమతి ఇవ్వకపోవడంతో కస్టమర్ ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం ఆగ్రహంగా







స్పందించిందని, దీంతో అక్కడి కస్టమర్లు కూడా అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. కస్టమర్ల నుంచి డబ్బులు తీసుకునే బంక్‌లో కనీస టాయిలెట్ సౌకర్యం ఎందుకు అందుబాటులో ఉండదని? అంటూ వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారుల పరిస్థితి ఏమిటని నిలదీస్తున్నారు. బంక్‌లో టాయిలెట్‌కు తాళం వేసి ఉంచినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని కస్టమర్లు ప్రశ్నిస్తున్నారు. అధికారులు తనిఖీలు చేస్తున్నారా? లేక ఫిర్యాదుల కోసం ఎదురుచూస్తున్నారా? అని నిలదీస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బంక్‌లోని సౌకర్యాలను పరిశీలించి, కస్టమర్లకు టాయిలెట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# సర్దార్ పాపన్నకు ఘన నివాళులు

**ఆదిలాబాద్‌లో 376వ జయంతి వేడుకలు**

**విగ్రహానికి పూలమాలలు వేసిన ప్రజాప్రతినిధులు**





**ఆదిలాబాద్, ఆగస్టు 18**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఆదిలాబాద్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పాపన్న విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాపన్న పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరాన్ని పలువురు పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న యోధుడని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న జీవిత చరిత్రను యువతకు మరింత విస్తృతంగా పరిచయం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాపన్న జయంతి వంటి కార్యక్రమాలు చారిత్రక వ్యక్తుల సేవలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలను సమాజంలోకి తీసుకెళ్లేందుకు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా బీసీ, గౌడ వర్గాల చరిత్ర, సంస్కృతి, సామాజిక ఉద్యమాలపై యువతలో అవగాహన పెంచే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పాపన్న స్ఫూర్తితో సామాజిక ఐక్యత, సమానత్వం, ఆత్మగౌరవాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఇన్‌చార్జి బీసీ సంక్షేమ శాఖ అధికారి సునీత కుమారి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, చరణ్ గౌడ్‌తో పాటు బీసీ, గౌడ సంఘాల నాయకులు దత్తు తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వివిధ సంఘాల ప్రతినిధులు పాపన్న చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. పాపన్న జయంతి సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చరిత్రలో మరుగునపడిన సామాజిక యోధుల సేవలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. పాపన్న పోరాటం కేవలం రాజ్యాధికారం కోసం జరిగినది కాదని, సామాజిక సమానత్వం, ప్రజల ఆత్మగౌరవం కోసం సాగిన ఉద్యమంగా భావించాల్సి ఉందని పేర్కొన్నారు. ఆయన చరిత్రను పాఠ్యాంశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజా అవగాహన కార్యక్రమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలకు స్థానిక ప్రజల నుంచి కూడా మంచి స్పందన లభించింది. వివిధ బీసీ సంఘాలు, గౌడ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు. పాపన్న ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం, ఐక్యత కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.

# టెక్ విద్యకు తగ్గిన క్రేజ్..

**వరంగల్, ఆగస్టు 18:**
ఒకప్పుడు ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో సీట్ల కోసం తీవ్ర పోటీ ఉండేది. ఈ కాలేజీల్లో ప్రవేశం దక్కించుకోవడం ఎంతో ప్రతిష్ఠగా భావించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలోనే తుది విడత కౌన్సిలింగ్ అనంతరం 2,173సీట్లకు పైగా ఖాళీగా మిగిలాయి. అత్యధిక ఖాళీలు సీఎస్ఈ, దాని అనుబంధ కోర్సుల్లోనే ఉండటం చర్చనీయాంశంగా మారింది. కేయూ కో-ఎడ్యుకేషన్ కాలేజీలో దాదాపుగా సీట్లు భర్తీ కాగా, ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఐటీ, ఈఈఈ కోర్సుల్లో భారీగా సీట్లు ఖాళీగా ఉన్నాయి. మహబూబాబాద్ జేఎన్‌టీయూలో సగానికి పైగా సీట్లకు విద్యార్థులు లేరు. మరోవైపు ఎస్ఆర్, కిట్స్ మినహా ఇతర ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో పెద్దఎత్తున సీట్లు మిగిలిపోయాయి. నాణ్యమైన ల్యాబ్‌లు, అనుభవజ్ఞు లైన అధ్యాపకులు, మెరుగైన ప్లేస్‌మెంట్ల కోసం విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రముఖ కళాశాలల వైపు మొగ్గుచూపటంతో ఓరుగల్లులో ఇంజనీరింగ్ విద్యకు క్రేజ్ తగ్గిందనే టాక్ వినబడుతోంది. సాంకేతిక విద్యకు ఓరుగల్లు కేంద్రంగా నిలుస్తోంది. దేశంలో ప్రతిష్టాత్మక ఇం జనీరింగ్ కాలేజీ ఎన్ఐటీ వరంగల్‌లోనే ఉంది. ఈ కళాశాలలో జేఈఈ పరీక్షలో వచ్చిన ర్యాంక్ అధారంగా సీట్లు భర్తీ చేస్తారు. నిట్ మినహా రాష్ట్ర ప్రభుత్వం ఎప్‌సెట్ ర్యాంకుల ద్వారా ఇంజనీరింగ్ సీట్లను భర్తీ చేసే కాలేజీలు కూడా వరంగల్‌లో 13 వరకు ఉన్నాయి. వీటిలో కాకతీయ యూనివర్సిటీలోని కేయూ కో-ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రముఖమైంది. అలాగే 2013లో కేయూలో మ హిళ ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేశారు.